RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ | 14 డిసెంబర్ 2025 ఆదివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:164

## రాహుల్ గాంధీకి రేవంత్ ఘన స్వాగతం




ఫుట్‌బాల్ దిగ్గజం, అర్జెంటీనా ప్లేయర్ లియోనెల్ మెస్సి హైదరాబాద్ పర్యటన ఉత్కంఠ రేపింది. ‘గోట్ టూర్ ఆఫ్ ఇండియా’లో భాగంగా భారత్‌లో పర్యటిస్తున్న మెస్సీ కోల్‌కతాలో కార్యక్రమంలో పాల్గొన్నారు. అయితే ఉద్రిక్తతలు తలెత్తడంతో సాల్ట్ లేక్ స్టేడియం నుంచి త్వరగా వెళ్లిపోయారు. ఉప్పల్ స్టేడియంలో జరగనున్న ఫ్రెండ్లీ మ్యాచులో లియోనెల్ మెస్సీ, లూయిస్ సువారెజ్, రోడ్రిగో డి పాల్ బరిలోకి దిగారు. వీరి ప్రత్యర్థి జట్టులో లోక్‌సభ ప్రతిపక్షనేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బరిలోకి దిగుతారు. మెస్సీ భారత పర్యటనలో భాగంగా లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ హైదరాబాద్ కు వచ్చారు. శంషాబాద్ విమానాశ్రయంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీకి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎయిర్ పోర్ట్ నుంచి రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి నగరానికి చేరుకున్నారు. వీరు కాసేపట్లో ఉప్పల్ స్టేడియానికి చేరుకోనున్నారు. ఫ్రెండ్లీ మ్యాచ్ జరగనున్న క్రమంలో కోల్‌కతాలో పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ పోలీసులు అప్రమత్తమయ్యారు.

# హైదరాబాద్ వచ్చి తెలుగువారిని కలవడం సంతోషంగా ఉంది: మెస్సీ

### తెలుగు ప్రజలు చూపిన అభిమానం తనకు శక్తినిచ్చిందన్న మెస్సీ
### ఉప్పల్ స్టేడియంలో రేవంత్ రెడ్డి, మెస్సీ ఫ్రెండ్లీ మ్యాచ్
### అపర్ణ మెస్సీ టీమ్‌పై సింగరేణి ఆర్ఆర్ జట్టు విజయం

హైదరాబాద్ నగరానికి వచ్చి తెలుగు ప్రజలను కలవడం చాలా సంతోషంగా ఉందని ప్రముఖ ఫుట్‌బాల్ క్రీడాకారుడు లియోనల్ మెస్సీ అన్నాడు. తెలుగు ప్రజలు చూపిన అభిమానం తనకు ఎంతో శక్తిని ఇచ్చిందని పేర్కొన్నాడు.

మెస్సీ హైదరాబాద్ పర్యటన సందతరేగా ఉప్పల్ స్టేడియంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఫ్రెండ్లీ మ్యాచ్ జరిగింది. మెస్సీ అపర? మెస్సీ జట్టు తరఫున, రేవంత్ రెడ్డి సింగరేణి ఆర్ఆర్ జట్టు తరఫున ఆడారు. ఈ మ్యాచ్‌లో సింగరేణి ఆర్ఆర్ జట్టు 3-0 గోల్స్ తేడాతో అపర్ణ మెస్సీ జట్టుపై విజయం సాధించింది. మ్యాచ్ అనంతరం సింగరేణి ఆర్ఆర్ జట్టుకు మెస్సీ ట్రోఫీని అందించగా, అపర? మెస్సీ జట్టుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహుమతి ప్రదానం చేశారు. కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలకు మెస్సీ పేరుతో ఉన్న జెర్సీని లియోనల్ మెస్సీ అందజేశారు.




# సాధారణ స్థితికి ఇండిగో

ముంబై, డిసెంబర్ 13ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో కార్యకలాపాలు తిరిగి సాధారణ స్థితికి చేరుకున్నాయి. వరుసగా రెండో రోజు కూడా 2000కి పైగా విమానాలను నడిపినట్లు శనివారం కంపెనీ ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ నెల ప్రారంభంలో ఇండిగో విమాన సర్వీసుల్లో తీవ్ర అంతరాయాలు ఏర్పడి, దేశవ్యాప్తంగా విమానాశ్రయాల్లో వేలాది మంది ప్రయాణికులు చిక్కుకుపోయిన విషయం తెలిసిందే. ఐదు రోజులుగా తమ కార్యకలాపాలు నిలకడగా కొనసాగుతున్నాయని, ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా సవరించిన షెడ్యూల్ ప్రకారం రోజుకు 2 వేలకు పైగా విమానాలను నడుపుతున్నట్లు ఇండిగో తెలిపింది. సంస్థ కార్యకలాపాలు నిర్వహిస్తున్న మొత్తం 138 గమ్యస్థానాలకు విమాన సర్వీసులు అందుబాటులో ఉన్నాయని, సమయపాలన కూడా సాధారణ స్థాయికి చేరిందని పేర్కొంది.డిసెంబర్ 8న 1,700కి పైగా విమానాలు నడిపిన ఇండిగో, ఆ సంఖ్యను క్రమంగా పెంచుకుంటూ వచ్చింది. డిసెంబర్ 12న 2,050కి పైగా విమానాలను ఆపరేట్ చేయగా, కేవలం రెండు సర్వీసులు మాత్రమే సాంకేతిక కారణాలతో రద్దయ్యాయని కంపెనీ వివరించింది. డిసెంబర్ 13న కూడా 2,050కి పైగా విమానాలు నడవనున్నట్లు అంచనా వేసింది. కార్యకలాపాలలో వైఫల్యానికి గల కారణాలను విశ్లేషించడానికి ‘చీఫ్ ఏవియేషన్ అడ్వైజర్స్ ఎల్ఎల్‌సీ’ అనే స్వతంత్ర కన్సల్టెన్సీని నియమించినట్లు తెలిపింది.

# విద్యారంగంలో సమూల మార్పులకు శ్రీకారం

### గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విప్లవాత్మక నిర్ణయాలు
### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



హైదరాబాద్ :- కాలానుగుణంగా మారుతున్న ప్రపంచ అవసరాలకు అనుగుణంగా విద్యావ్యవస్థలో సమూలమైన, విప్లవాత్మక మార్పులకు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

గడిచిన రెండు సంవత్సరాలుగా విద్యారంగాన్ని అత్యున్నత ప్రాధాన్యత అంశంగా గుర్తించి, “విద్యార్థులకు నాణ్యమైన విద్య” అనే లక్ష్యంతో ప్రభుత్వం పలు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని మంత్రి స్పష్టం చేశారు.

పాఠశాలల మౌలిక సదుపాయాల అభివ ృద్ధి నుంచి ఉపాధ్యాయుల భర్తీ, డిజిటల్ లెర్నింగ్, స్కిల్ ఎడ్యుకేషన్ వరకు విద్యారంగంలోని ప్రతి దశలో సమగ్ర మార్పులు తీసుకువస్తున్నామని మంత్రి తెలిపారు.

బ్రెయిన్ ఫీడ్ గ్రూప్ ఆధ్వర్యంలో హైటెక్స్‌లో నిర్వహించిన ఈటీ టెక్ ఎక్స్) 6వ ఎడిషన్ కార్యక్రమానికి శనివారం నాడు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

ఈ రోజుల్లో వేగంగా మారుతున్న విద్యా ప్రపంచంలో ఈటీ టెక్ ఎక్స్) వంటి వేదికలు అత్యంత అవసరమని,

టెక్నాలజీ విద్య కలిసి భవిష్యత్తును ఎలా నిర్మించాలి అనే అంశంపై ఆలోచించేందుకు, చర్చించేందుకు ఇవి దిశానిర్దేశం చేస్తున్నాయని అన్నారు.

కుల, మత భేదాలకు అతీతంగా ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులందరూ ఒకే క్యాంపస్‌లో అన్ని సౌకర్యాలతో కలిసి చదువుకునేలా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు.

రాష్ట్రంలోని 105 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 105 యంగ్ ఇండియా స్కూల్స్ నిర్మాణానికి ప్రభుత్వం రూ.21,000 కోట్ల పెట్టుబడి.

ప్రతి పాఠశాలను 25 ఎకరాల విశాల ప్రాంగణంలో, అత్యాధునిక మౌలిక సదుపాయాలతో ఏర్పాటు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టితో, 2024 డీఎస్సీ ద్వారా పది వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం జరిగిందని మంత్రి తెలిపారు.

2024 సెప్టెంబర్ నుంచి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ సౌకర్యం అమలు చేస్తున్నామని,

దీనికోసం ప్రభుత్వం సంవత్సరానికి సుమారు రూ.140 కోట్ల వ్యయాన్ని భరిస్తోందని మంత్రి వెల్లడించారు.

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా రూ.642 కోట్ల వ్యయంతో 59 వేల మౌలిక సదుపాయాల పనులు పూర్తి.

పాఠశాలల పరిశుభ్రత, తరగతి గదుల మరమ్మతులు, నిర్వహణ బాధ్యతలను ఎపీసీఎస్ కి అప్పగిస్తూ సుమారు రూ.146 కోట్ల నిధులు కేటాయింపు.

యువతకు నైపుణ్యాభివ ృద్ధి, శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని మంత్రి తెలిపారు.

ఈ యూనివర్సిటీ ఈ సంవత్సరంనుంచే స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులను ప్రారంభించనుందని, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ ఇచ్చి యువతకు తక్షణ ఉపాధి కల్పించడమే లక్ష్యమని అన్నారు. అదే విధంగా,

యువత పరిశ్రమలకు తగిన నైపుణ్యాలు నేర్చుకునేలా ఐటీఐలను అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లుగా అభివ ృద్ధి చేస్తున్నామని తెలిపారు.

విద్యతో పాటు క్రీడలకు కూడా తెలంగాణ ప్రభుత్వం విశేష ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు.

ఈ లక్ష్యంతో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం ద్వారా తెలంగాణను క్రీడల కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ఇది చారిత్రాత్మక ముందడుగు అని పేర్కొన్నారు.

అన్ని చర్యలతో విద్యార్థులకు విస్తృత అవకాశాలు లభిస్తాయని,

యువతకు ఉపాధి అవకాశాలు బలపడతాయని, రాష్ట్రంలో వ ృత్తి ఆధారిత విద్యకు బలమైన పునాది పడుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

# బాధిత విద్యార్థులను పరామర్శించిన మంత్రి అజారుద్దీన్



హైదరాబాద్ కింగ్ కోఠి ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విద్యార్థులను మైనార్టీ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ పరామర్శించారు. హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సంతోష్ కుమార్ ను అడిగి పిల్లల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. పిల్లలకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రి ఆదేశించారు.

మంత్రి అజారుద్దీన్ మాట్లాడుతూ బాగ్ లింగంపల్లి మైనార్టీ గురుకుల స్కూల్ ఫుడ్ పాయిజన్ ఘటనలో హాస్టల్ డిప్యూటీ వార్డెన్ , ప్రిన్సిపాల్ , ఇంచార్జ్ సస్పెండ్ చేశామని అన్నారు.ఫుడ్ మెటీరియల్ సప్లై చేసిన వారిపై కూడా చర్యలు తీసుకుంటున్నాం. ఇలాంటి ఘటన జరగడం బాధాకరం. పిల్లల ఆరోగ్య పరిస్థితి మెరుగవుతుంది. ఒకటి రెండు రోజుల్లో డిశ్చార్జ్ అవుతారు. దీనిపై కొంత మంది రాజకీయం చేయడం సరికాదు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు.

# భారత్ పై సుంకాలు తగ్గించాలి సెనెట్ లో సభ్యులు తీర్మానం

న్యూయార్క్, డిసెంబర్ 13 అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ దిగుమతులపై విధించిన 50 శాతం సుంకాలను రద్దు చేయాలని కోరుతూ ముగ్గురు అమెరికా చట్టసభ సభ్యులు నిన్న ప్రతినిధుల సభలో తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ టారిఫ్‌లు చట్టవిరుద్ధమని, అమెరికా కార్మికులకు, వినియోగదారులకు, ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని వారు ఆరోపించారు.కాంగ్రెస్ సభ్యులు డెబోరా రాస్, మార్క్ వీసే, రాజా కృష్ణమూర్తి ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఆగస్టు 27, 2025న అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం (ఎఇఇఖం) కింద భారత్‌పై అదనంగా విధించిన 25% సుంకాలను రద్దు చేయాలని ఈ తీర్మానం లక్ష్యంగా పెట్టుకుంది. అంతకుముందు విధించిన సుంకాలను కలుపుకొని భారత ఉత్పత్తులపై మొత్తం టారిఫ్‌లు 50 శాతానికి చేరిన విషయం తెలిసిందే.ఈ సందర్భంగా కాంగ్రెస్ సభ్యురాలు డెబోరా రాస్ మాట్లాడుతూ, “భారత కంపెనీలు మా రాష్ట్రమైన నార్త్ కరోలినాలో బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు పెట్టాయి. వేలాది ఉద్యోగాలు సృష్టించాయి. ఈ టారిఫ్‌లు మా ఆర్థిక వ్యవస్థకు నష్టం కలిగిస్తున్నాయి,” అని అన్నారు. మరో సభ్యుడు మార్క్ వీసే స్పందిస్తూ, “భారత్ మాకు ముఖ్యమైన భాగస్వామి. ఈ చట్టవిరుద్ధ సుంకాలు ఇప్పటికే అధిక ధరలతో ఇబ్బంది పడుతున్న సామాన్యులపై మరింత భారం మోపుతాయి” అని తెలిపారు.భారత సంతతికి చెందిన కాంగ్రెస్ సభ్యుడు రాజా కృష్ణమూర్తి మాట్లాడుతూ.. “ఈ సుంకాల వల్ల అమెరికా ప్రయోజనాలకు బదులు నష్టమే ఎక్కువ. ఇవి సరఫరా గొలుసులను దెబ్బతీసి, కార్మికులకు నష్టం కలిగించి, వినియోగదారులపై భారం పెంచుతాయి. వీటిని రద్దు చేయడం ద్వారా అమెరికా-భారత్ ఆర్థిక, భద్రతా సహకారాన్ని బలోపేతం చేసుకోవచ్చు” అని వివరించారు.రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలును కొనసాగిస్తోందన్న కారణంతో ట్రంప్ ఆగస్టులో భారత్‌పై దశలవారీగా 50% సుంకాలు విధించారు. ట్రంప్ ఏకపక్ష వాణిజ్య విధానాలను వ్యతిరేకించడంలో భాగంగా కాంగ్రెస్‌లోని డెమొక్రాట్లు ఈ ప్రయత్నాలు చేస్తున్నారు. గత అక్టోబర్‌లో కూడా ఈ ముగ్గురు సభ్యులతో పాటు మరో 19 మంది కాంగ్రెస్ సభ్యులు ట్రంప్‌కు లేఖ రాసి, టారిఫ్ విధానాలను మార్చుకోవాలని కోరారు.

ప్రజాబలం

14 డిసెంబర్ 2025 ఆదివారం

# భారత్ వద్దా.. విదేశాలే ముద్దా...

భారతీయులకు విదేశాలపై మోజు పెరుగుతున్నది. చదువు కోసం, ఉపాధి కోసం, సమాజంలో గుర్తింపు కోసం అనేకమంది ఇతర దేశాల వైపు చూస్తున్నారు. పాశ్చాత్య దేశాల్లో ఉండటాన్ని ఓ హోదాలాగా భావిస్తున్నారు. పై కారణాల వల్లనే ఏటా లక్షల మంది భారత్‌ను వీడుతున్నారు. అయితే ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా గొప్పలు చెప్పుకొనే పాలకులు దేశంలోని యువతకు ఉపాధి చూపకపోవడమే భవిష్య భారతం తరలిపోవడానికి ప్రధాన కారణం.కొన్నేళ్లుగా లక్షల మంది భారతీయులు.. మన దేశ పౌరసత్వాన్ని వదిలేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే గత 5 ఏళ్లలో ఏకంగా 9 లక్షల మంది భారతీయులు.. తమ పౌరసత్వాన్ని వదులుకున్నారని కేంద్రం.. పార్లమెంటులో వెల్లడించింది. ఇక గత 14 ఏళ్లలో ఈ సంఖ్య 20 లక్షలు దాటినట్లు వెల్లడించింది. భారత పౌరసత్వాన్ని వదిలేసి.. విదేశీ పౌరసత్వాన్ని స్వీకరిస్తున్న వారి సంఖ్య ఇటీవలి కాలంలో పెరుగుతుండటం గమనార్హం.విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ రాజ్యసభకు వెల్లడించారు. గత 14 సంవత్సరాలలో ఈ సంఖ్య 20 లక్షలు దాటింది. ఇటీవల సంవత్సరాలలో విదేశీ పౌరసత్వాన్ని ఎంచుకునే భారతీయుల సంఖ్య స్థిరంగా పెరుగుతోంది. మరోవైపు, విదేశాంగ శాఖ విదేశీ ఉద్యోగాల కోసం నకిలీ ఆఫర్లకు ఆకర్షితులవుతున్న భారతీయ యువత గురించి ఆందోళన వ్యక్తం చేసింది. సోషల్ మీడియా ద్వారా మోసాలు జరుగుతున్నాయని, వాటిని నివారించడానికి ప్రభుత్వం ఇ-మైగ్రేట్ పోర్టల్‌లో నమోదు కాని ఏజెంట్ల వివరాలను పొందుపరుస్తోందని మంత్రి తెలిపారు.భారతీయ పౌరసత్వాన్ని వదులుకునే వారి సంఖ్య క్రమంగా పెరుగుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈ మేరకు కేంద్ర విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్.. గురువారం రాజ్యసభలో లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. భారత పౌరసత్వాన్ని వదిలేసుకున్న వారి గణాంకాలను పార్లమెంట్‌కు సమర్పించారు. గత 5 ఏళ్ల కాలంలో దాదాపు 9 లక్షల మంది భారతీయులు.. తమ పౌరసత్వాన్ని వదిలేసుకుని.. ఇతర దేశాల పౌరసత్వాలను తీసుకున్నట్లు కేంద్రమంత్రి కీర్తి వర్ధన్ సింగ్ వెల్లడించారు.కేంద్రం వెల్లడించిన గణాంకాల ప్రకారం.. 2011 నుంచి 2024 వరకు.. గత 14 సంవత్సరాల్లో 20 లక్షలకు పైగా భారతీయులు తమ పౌరసత్వాన్ని వదులుకున్నారని తెలుస్తోంది. భారత పౌరసత్వాన్ని వదులుకునే వ్యక్తులకు సంబంధించి.. వార్షిక రికార్డులను కేంద్ర ప్రభుత్వం భద్రపరుస్తుందని కేంద్రమంత్రి కీర్తి వర్ధన్ సింగ్ తెలిపారు. 2011-2019 మధ్య కాలంలో 11,89,194 మంది భారత పౌరసత్వాన్ని వదులుకున్నారని పేర్కొన్నారు.ఇటీవలి సంవత్సరాల్లో వేరే దేశాలకు చెందిన పౌరసత్వాలను తీసుకుంటున్న భారతీయుల సంఖ్య నిలకడగా పెరుగుతూ వస్తోందని కేంద్రమంత్రి తెలిపారు. ఏటా ఈ పౌరసత్వాలు వదిలేసుకుంటున్న వారి సంఖ్య పెరుగుతున్నట్లు ఈ గణాంకాల్లో స్పష్టంగా తెలుస్తోంది. ఉదాహరణకు.. 2024లో 2,06,378 మంది.. 2022లో 2,25,620 మంది పౌరసత్వాన్ని వదులుకున్నారు.విదేశాల్లో ఉద్యోగాలు చేయాలనుకునే భారతీయ యువత నకిలీ గల్ఫ్ ఉద్యోగ ఆఫర్ల బారిన పడుతూ అక్రమ రవాణా నెట్‌వర్క్‌ల ద్వారా మోసపోతున్నారని విదేశాంగ శాఖ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ ఈ సందర్భంగా పార్లమెంటుకు తెలిపారు. సోషల్ మీడియాలో వైరల్ అయ్యే జాబ్ ఆఫర్లను నమ్మి చాలా మంది మోసాలకు గురి అవుతున్నారని కేంద్రమంత్రి పేర్కొన్నారు. ఇలాంటి మోసాలను నివారించడానికి.. కేంద్ర విదేశాంగ శాఖ సోషల్ మీడియా ద్వారా దేశ ప్రజలకు అవగాహన కార్యక్రమాలు కల్పిస్తోందని తెలిపారు.అదే సమయంలో రిజిస్టర్ కాని ఏజెంట్లపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ వెల్లడించారు. 2025 అక్టోబర్ నాటికి 3,505 నమోదు కాని ఏజెంట్ల వివరాలను.. ఈ-మైగ్రేట్ పోర్టల్‌లో పొందుపరిచినట్లు స్పష్టం చేశారు.భారతీయులు ఎక్కువగా విదేశాలకు ఎందుకు వెళ్తున్నారనే అంశంపై 'టైమ్స్ ఆఫ్ ఇండియా' 2023లో సర్వే చేసింది. ఆ సర్వే ప్రకారం.. విదేశాల్లో 8 గంటలే పని చేయాలన్న నిబంధనను కచ్చితంగా అమలుచేయడం, ఎక్కువ గంటలు పనిచేస్తే అందుకు నగదు చెల్లింపులు, తక్కువ ట్రాఫిక్, తక్కువ గాలి కాలుష్యం, అవినీతి తక్కువగా ఉండటం తదితర కారణాలను సర్వేలో పాల్గొన్నవారు చెప్పారు. అదే సమయంలో భారత్‌లో ప్రభుత్వాలు రాజకీయ నాయకుల నిర్ణయాలపై నడవటం.. కులం, మతం, ప్రాంతం ప్రాతిపదికన అభివృద్ధికి విరోధం కలిగించడం.. అవినీతి, లంచం తదితర కారణాల వల్ల విదేశాల బాట పడుతున్నట్టు మరి కొంతమంది చెప్పుకొచ్చారు.ఉపాధి అవకాశాలు లేకపోవడం కూడా మరో కారణం. 'సెంటర్ ఫర్ మానిటర్ ఇన్ ఇండియన్ ఎకానమీ- 2022' నివేదిక ప్రకారం.. ఆ ఏడాది మొదటి 9 నెలల నిరుద్యోగ రేటు 7 శాతంగా ఉంటే డిసెంబర్‌లో 8.3 శాతానికి పెరిగింది. అర్బన్ నిరుద్యోగ రేటు 10.9 శాతంగా ఉండటం గమనార్హం. పత్రికా స్వేచ్ఛ లేకపోవడం, పెద్దనోట్ల రద్దు, జీఎస్టీ అమలుతో ఆర్థికవ్యవస్థ మందగమనం కూడా వలసలకు కారణాలే. ఎంతో ప్రతిభ ఉన్నవారు వలసలు పోవడం వల్ల మన దేశం భారీగా నష్టపోతున్నది. నాణ్యమైన విద్య, ఉపాధి, ఉద్యోగాలను కల్పించి ప్రజల జీవన ప్రమాణాలను పెంచి వలసలను తగ్గించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దీనిపై దృష్టిసారించాలి.

# రాష్ట్ర, దేశ రాజకీయాల్లో ఎన్టీఆర్ ముద్ర శాశ్వతమైనది, విశిష్టమైనది.

## -దగ్గుబాటి పురందేశ్వరి



రాష్ట్ర, దేశ రాజకీయాల్లో ఎన్టీఆర్ ముద్ర శాశ్వతమైనది, విశిష్టమైనది అని, సూర్యచంద్రులు ఉన్నంత వరకు ఎన్టీఆర్ రామారావు గారు పేరు ఎప్పటికీ నిలిచిపోతుందని, పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి పురందేశ్వరి పేర్కొన్నారు. ఆడియో రూపంలో రూపొందించిన 1984 ఆగస్టు పరిరక్షణోద్యమం సజీవ చరిత్ర పుస్తకాన్ని డిసెంబర్ 13 హైదరాబాద్ ఈఔఅఅ లో నిర్వహించిన కార్యక్రమంలో పేర్కొన్న శ్రీమతి పురందేశ్వరి ముఖ్య అతిథులుగా పాల్గొని ఆడియోని ఆవిష్కరించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి మా తెలుగు తల్లికి గీతాలాపన జరిగింది.

జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ టీడీ జనార్ధన్ చైర్మన్ గా ఉన్న ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ రూపొందించిన సజీవ చరిత్ర పుస్తకం ఆడియో రూపం విడుదల కార్యక్రమం జరిగింది. ఇందులో సీనియర్ రాజకీయ నేత, మాజీ మంత్రి శ్రీ మోత్కుపల్లి నర్సింహులు, శ్రీ నందమూరి రామకృష్ణ, సినీ నిర్మాత కె ఎస్ రామారావు, బొల్లినేని క్రిష్ణయ్య, చైతన్య రాజు, పుస్తక రచయిత విక్రమ్ పూల, ఆడియో పుస్తకానికి గాత్రధారణ చేసిన శ్రీమతి గాయత్రి, ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ సభ్యులు రామ్మోహన్ రావు, గుమ్మడి గోపాలకృష్ణ, మండవ సతీష్, మధుసూదనరాజు, బిక్కి కృష్ణ, ప్రొఫెసర్ వెంకట్, పర్వతనేని రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ముందుగా రచయిత విక్రమ్ పూల పుస్తక పరిచయం చేశారు.

స్వాగతోపన్యాసం చేసిన కమిటీ చైర్మన్ శ్రీ టీడీ జనార్ధన్.. ఎన్టీఆర్ సినీ రాజకీయ రంగాల్లో చేసిన కృషిని, ఆయన నెలకొల్పిన ఉన్నత ప్రమాణాలను ప్రస్తావించారు. ఆంధ్రదేశానికి ఎంతోమంది ముఖ్యమంత్రులు పాలించిన అందరికి గుర్తుండిపోయేది ఒక్క ఎన్టీఆర్ మాత్రమేనని పేర్కొన్నారు. తెలుగునాట రాజకీయాల్లో ఎన్టీఆర్ ముందు ఎన్టీఆర్ తర్వాత అన్నట్టుగా పాలనా సాగిందని చెప్పారు. ఎన్టీఆర్ శత జయంతిని పురస్కరించుకుని తాము ఎన్టీఆర్ సిద్ధాంతాల భావజాలాన్ని ముందుతరానికి, తర్వాత తరానికి తెలియజెప్పాలని ఉద్దేశ్యంతో కమిటీ ఏర్పాటు చేసారని అందరి సహకార సమన్వయంతో ఎన్టీఆర్ పై పలు పుస్తకాలు వెలువరిస్తున్నామని ప్రత్యేకంగా అన్న ఎన్టీఆర్ యూట్యూబ్ ఛానల్ ఏర్పాటు చేశామని భవిష్యత్తులో ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేపడతామని, ఎన్టీఆర్ పేరుని అజరామరం చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీమతి పురందేశ్వరి కీలకోపన్యాసం చేశారు. 1984 ప్రస్వామ్య పరిరక్షణోద్యమం ఎన్టీఆర్ జీవితంలోనే ప్రధాన సంఘటన అని, అంతేకాకుండా దేశ రాజకీయాలను పూర్తిగా మార్చివేసిన రాజకీయ సంఘటన అని అన్నారు. ఈ సంఘటన జరగక ముందు దేశంలో పార్టీ ఫిరాయింపులు, ప్రభుత్వాలను పడగొట్టే అనైతిక చర్యలు యదాస్వేచ్ఛగా జరిగేవని, అయితే ఎన్టీఆర్ ఆయనకు మద్దతు ఇచ్చిన ప్రధాన ప్రతిపక్షాలు, మీడియా, ప్రజాస్వామ్య వాదులు చేసిన పోరాటం వల్ల 1985 52 వ రాజ్యాంగ సవరణ ద్వారా పార్టీ ఫిరాయింపుల వ్యతిరేక చట్టం అమలులోకి వచ్చిందని గుర్తు చేశారు. ఎన్టీఆర్ భావజాలాన్ని నలుదిక్కుల వ్యాపింపజేస్తున్న.. ఎన్టీఆర్ కమిటీ లిటరేచర్ సభ్యులకు చైర్మన్ టీడీ జనార్ధన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్టీఆర్ విగ్రహాన్ని పార్లమెంట్ లో ఏర్పాటు చేయించడంలో, ఎన్టీఆర్ పేరిట బంగారు నాణెం విడుదల చేయించడంలో తన వంతు కృషి చేశాను అని, కొంతమేర నాన్నగారి రుణాన్ని తీర్చుకో గలిగాను అని తెలిపారు.

సీనియర్ నేత మోత్కుపల్లి నర్సింహులు ఎన్టీఆర్ తో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. అతి సామాన్యుడైన తనను రాజకీయంగా ప్రోత్సహించడం వల్లే ఆరు పర్యాయాలు ఎమ్మెల్యే ను కాగలిగానని, మంత్రిని కాగలిగాను అని, పేదరికాన్ని ముద్దాడిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని, పేదోళ్ల ఆకలి గురించి, సంక్షేమం గురించి ఆలోచించిన ఎన్టీఆర్ తన గుండెల్లో ఎప్పటికీ నిలిచి ఉంటారని అన్నారు.

ఎన్టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ 1984 ఆగస్టు నాటి రాజకీయ పరిస్థితులు తమ కుటుంబాన్ని ఏ విధంగా ఆవేదనకు గురి చేశాయో గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో తమ మాతృమూర్తి క్యాన్సర్ తో బాధపడుతుందని తండ్రి అమెరికా లో గుండె ఆపరేషన్ చేయించుకుని తిరిగి వచ్చిన సమయంలో పదవీచ్యుతుడుని చేసారని, విశ్రాంతి తీసుకోమని వైద్యులు సూచించినా ప్రజల్లోకి వెళ్లి ప్రజాస్వామ్య పోరాటం చేసినట్లు తెలిపారు. కాగా సజీవ చరిత్ర గాత్రధారణ చేసిన శ్రీమతి గాయత్రిని శ్రీమతి పురందేశ్వరి, టీడీ జనార్ధన్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు ఇతర సినీ పెద్దలు వందలాదిగా పాల్గొని విజయవంతం చేశారు.

# మెస్సీ బెంగాల్ టూర్ లో ఉద్రిక్తత

## 20 నిమిషాల్లో పూర్తయిన టూర్

కోల్ కత్తా, డిసెంబర్ 13, (న్యూస్ పల్స్) ఫుట్‌బాల్ దిగ్గజం, అర్జెంటీనా ఆటగాడు లియోనెల్ మెస్సీ ప్రస్తుతం భారతదేశంలో పర్యటిస్తున్నారు. శనివారం ఉదయం లియోనెల్ మెస్సీ కోల్‌కతాలోని సాల్ట్ లేక్ స్టేడియానికి చేరుకోగా, కొద్దిసేపటికే అక్కడ సంబరాలు ఉద్రిక్తతలకు దారితీశాయి. వేల రూపాయలు పెట్టి టికెట్లు కొన్నా కూడా మెస్సీని చూడలేకపోతున్నామని ఫ్యాన్స్ ఫిర్యాదు చేశారు. చాలా మంది స్టేడియంలోకి వాటర్ బాటిల్స్ విసిరేశారు. కొందరు కుర్చీలను ఎత్తి పడేసి రచ్చ రచ్చ చేశారు. అర్జెంటీనాకు చెందిన ఫుట్‌బాల్ క్రీడాకారుడు మెస్సీ 14 సంవత్సరాల తర్వాత భారత్ పర్యటనకు వచ్చాడు. మెస్సీతో పాటు ఉరుగ్వేకు చెందిన లూయిస్ సువారెజ్, అర్జెంటీనా మిడ్‌ఫీల్డర్ రోడ్రిగో డి పాల్ కూడా భారత్ వచ్చారు. ఈ ముగ్గురు రాత్రి 2:30 గంటలకు కోల్‌కతా విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడ ఉదయం 11 గంటలకు 70 అడుగుల ఎత్తులో ఉన్న మెస్సీ విగ్రహాన్ని వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాలీవుడ్ నటుడు షారుఖ్ ఖాన్ కూడా పాల్గొన్నారు. ఉదయం సాల్ట్ లేక్ స్టేడియంలో లియోనెల్ మెస్సీ కోల్‌కతా పర్యటన అస్తవ్యస్తంగా మారింది. ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన ఫుట్‌బాల్ ప్లేయర్ లియోనెల్ మెస్సీని చూడలేకపోయిన అభిమానులు భద్రతా నిబంధనలను ఉల్లంఘించి మైదానంలోకి ప్రవేశించారు. ఈ గందరగోళం కారణంగా మెస్సీ కేవలం 22 నిమిషాల్లోనే సాల్ట్ లేక్ స్టేడియం నుండి బయటకు వెళ్లవలసి వచ్చింది. 'సిటీ ఆఫ్ జాయ్'లో ఫుట్‌బాల్ అభిమానులకు గుర్తుండిపోయే చెడు కలగా మారింది. సాల్ట్ లేక్ స్టేడియం లోపల గందరగోళం కారణంగా మెస్సీ ఉనికి కంటే ఎక్కువ గందరగోళం నెలకొంది. దాంతో మెస్సీ మైదానంలోకి రాగానే పరిస్థితి అదుపు తప్పింది.

గందరగోళం కారణంగా కార్యక్రమాన్ని మధ్యలోనే నిలిపివేశారు. ఈ పరిస్థితుల్లో స్టేడియంలో ఈ కార్యక్రమానికి హాజరైన బాలీవుడ్ సూపర్ స్టార్ షారుఖ్ ఖాన్, భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా లియోనెల్ మెస్సీని కలిసి ఫొటో దిగారు. పరిస్థితి ఎంతగా దిగజారిందంటే 'గోట్ టూర్' నిర్వాహకులు శతద్రు దత్తా, భద్రతా సిబ్బంది మెస్సీని స్టేడియం నుండి సురక్షితంగా బయటకు తీసుకురావాల్సి వచ్చింది. జెడ్ ప్లస్ కేటగిరీ భద్రతతో ఇండియాలో పర్యటిస్తున్న మెస్సీ సైతం జరుగుతున్నది చూసి షాకయ్యాడు. అర్జెంటీనా స్టార్ ప్లేయర్ మెస్సీని చూడటానికి 4,500 నుండి 10,000 రూపాయల వరకు చెల్లించి టిక్కెట్లు కొనుగోలు చేసిన అభిమానులు నిరాశతో బాటిల్స్ విసిరి సీట్లను ధ్వంసం చేశారు. ఆ తర్వాత పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి పోలీసులు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది.

చేదు అనుభవం

ఫుట్‌బాల్ ప్రపంచంలోని అత్యుత్తమ స్టార్‌కు కోల్‌కతాలో చేదు అనుభవం ఎదురైంది. సాల్ట్ లేక్ యువభారతి స్టేడియంలో జనాలను నియంత్రించడంలో పోలీసులు, నిర్వాహకులు విఫలమయ్యారు.దీంతో కేవలం 20 నిమిషాల్లోనే మెస్సీని మైదానం నుంచి బయటకు తీసుకెళ్లారు!కోపోద్రిక్తులైన ప్రజలు వాటర్ బాటిల్స్ విసిరారు. బ్యానర్లు, హోర్డింగ్‌లు చింపేశారు. సాల్ట్ లేక్ యువభారతి స్టేడియంలో తీవ్ర గందరగోళం నెలకొంది.

కోల్‌కతాలోని సాల్ట్ లేక్ స్టేడియంలో స్టార్ ఫుట్‌బాల్ క్రీడాకారుడు లియోనెల్ మెస్సీని చూసేందుకు గుమిగూడిన అభిమానులు, ఊహించిన విధంగా అతన్ని చూసే అవకాశం లభించకపోవడంతో ఆగ్రహానికి గురయ్యారు. కోపంతో ఉన్న అభిమానులు స్టాండ్ల నుంచి సీసాలు, కుర్చీలను విసిరేయడం ప్రారంభించారు. పరిస్థితి తీవ్రమవడంతో, లియోనెల్ మెస్సీని గట్టి భద్రత మధ్య సాల్ట్ లేక్ స్టేడియం నుంచి బయటకు తీసుకెళ్లారు."మేము 12,000 రూపాయలకు టిక్కెట్లు కొన్నాం, కానీ అతని ముఖం కూడా చూడలేకపోయాము" అని ఒక మెస్సీ అభిమాని కోపంగా అన్నాడు, "మెస్సీ చుట్టూ రాజకీయ నాయకులు, నటులు ఉన్నారు. మమ్మల్ని ఎందుకు ఆహ్వానించారు? మేము 12,000 రూపాయలకు టిక్కెట్లు కొన్నాము, కానీ అతని ముఖం కూడా చూడలేకపోయాము."

"ఇది దారుణం" అని మరొక అభిమాని అన్నాడు. "మెస్సీ కేవలం 10 నిమిషాలు వచ్చి వెళ్ళిపోయాడు. అతను ఒక్క కిక్ లేదా పెనాల్టీ కూడా తీసుకోలేదు.

మా డబ్బు, భావోద్వేగాలు, సమయం అన్నీ వృథా అయ్యాయి." సాధారణ ప్రజలను దూరంగా ఉంచగా, రాజకీయ నాయకులు, మంత్రులు మాత్రమే మెస్సీ చుట్టూ ఉన్నారని అభిమానులు ఆరోపిస్తున్నారు. తత్ఫలితంగా, స్టేడియంలో వేలాది మంది ప్రజలు అతన్ని సరిగ్గా చూడలేకపోయారు.షారుఖ్ ఖాన్ వస్తాడని నిర్వాహకులు హామీ ఇచ్చారని, కానీ అది కూడా నెరవేరలేదని కోపంగా ఉన్న అభిమానులు అన్నారు. "షారుఖ్ ఖాన్ కూడా వస్తాడని చెప్పారు, కానీ ఎవరినీ తీసుకురాలేదు" అని ఒక అభిమాని అన్నారు.

## ఎన్నికల ప్రక్రియను జాగ్రత్తగా నిర్వహించాలి

### లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్

జగిత్యాల,డిసెంబర్ 13:: రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను జాగ్రత్తగా నిర్వహించాలని లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ తెలిపారు. శనివారం రోజున కొడిమ్యాల మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పర్యటించి ఎన్నికల సామగ్రిని పంపిణీని పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని, రిసెప్షన్ సెంటర్ ను పరిశీలించారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సామాగ్రిని, బ్యాలెట్ పేపర్లను, పోలింగ్ బాక్సులను తరలించడానికి పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన బస్సులను ప్రారంభించారు.బ్యాలెట్ పత్రాలు జాగ్రత్తగా చెక్ చేసి ప్యాక్ చేయాలని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రం చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరోసారి క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. సిబ్బంది రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, ఏమైనా లోపాలు కనిపిస్తే వెంటనే తెలియజేయాలని సూచించారు. ఈ పర్యటనలో అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి, డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ కన్నం హరిణి, ఎమ్మార్వోలు, ఎంపీడీవో లు, ఎం.పి.ఓ.లు, పోలీస్ సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆకాంక్షిత జిల్లాల జాబితాలో దేశంలోనే అగ్రస్థానం కడప

బద్వేలు ఆకాంక్షిత జిల్లాల కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా అమలు చేసిన వినూత్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పనితీరులో కడప జిల్లా దేశంలోనే అగ్రస్థానాన్ని సాధించింది. వివిధ రంగాల్లో చూపిన విశేష ప్రగతికి గాను కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకున్నారు.న్యూఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో నీతి ఆయోగ్ అధికారులు కలెక్టర్ చెరుకూరి శ్రీధర్‌ను ప్రత్యేక అవార్డుతో సత్కరించారు. విద్య, ఆరోగ్యం, పోషణ, తాగునీరు?పారిశుద్ధ్యం, వ్యవసాయం, నైపుణ్యాభివృద్ధి వంటి కీలక రంగాల్లో కడప జిల్లా సాధించిన ఫలితాలను నీతి ఆయోగ్ ప్రత్యేకంగా ప్రశంసించింది. జిల్లా స్థాయిలో సమన్వయంతో రూపొందించిన కార్యాచరణ ప్రణాళికలు, క్షేత్రస్థాయిలో పథకాల సమర్థ అమలు వల్లే ఈ విజయమని నీతి ఆయోగ్ పేర్కొంది.అదేవిధంగా కడప జిల్లా అభివృద్ధిని మరింత వేగవంతం చేసేందుకు అదనంగా రూ.7.50 కోట్ల నిధులను మంజూరు చేయడానికి నీతి ఆయోగ్ ఆమోదం తెలిపింది. ఈ నిధులను ఆరోగ్యం, విద్య, మహిళా?శిశు సంక్షేమం, మౌలిక సదుపాయాల బలోపేతానికి వినియోగించనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ మాట్లాడుతూ, జిల్లాలోని అధికారుల బృందం, ప్రజాప్రతినిధులు, గ్రామస్థాయి సిబ్బంది సమిష్టి కృషి ఫలితంగానే ఈ గౌరవం లభించిందన్నారు. కడపను అన్ని రంగాల్లో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ పాలనలోనే సంక్షేమం అభివృద్ధి ఫలాలు

## - సర్పంచ్ అభ్యర్థి శివాల శ్రీనివాస్



పెద్దపల్లి :కాసులపల్లి గ్రామాన్ని అభివృ ద్ధి చేయడానికి తనవంతు కృషి చేస్తానని, సర్పంచ్‌గా అవకా శం ఇచ్చి గెలిపించాలని కాంగ్రె స్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి శివాల శ్రీనివాస్ ఓటర్ల ను అభ్యర్థించారు. శనివారం గ్రామంలోని పలు వీధుల్లో ఆయన ముమ్మరంగా ప్రచారం చేశారు. ప్రజల శ్రేయస్సును కాంక్షించే తనకు కేటాయించిన బ్యాట్ గుర్తుకు ఓటు వేసి సర్పంచ్ గా గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో అధికారం లోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన సంక్షేమ పథకాలు, స్థానిక అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరు స్తున్నాయని శ్రీనివాస్ వివరిం చారు. బీఆర్ఎస్ పాలనలో సంక్షేమ పథకాలు కొందరికి మాత్రమే అందేవని, వాటి అమలులో అనేక లోపాలు ఉండేవని ఆయన ఆరోపించారు. కానీ,నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో కి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా, ప్రజలందరికీ వివక్ష లేకుండా సంక్షేమ పథకాలను పారద ర్శకంగా అందిస్తుందని, అందు కే గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన గురించి మర్చిపోయి, తమకు ఓటు వేయాలని కోరారు. ప్రజలు ఆలోచించి, ప్రజాసంక్షేమం పట్ల చిత్తశుద్ధి ఉన్న కాంగ్రెస్ బలపరిచిన తనను సర్పంచ్‌గా గెలిపిస్తే, అన్ని విధాల కాసులపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేయడం తో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతీ ఒక్క అర్హుడికి అందేలా కృషి చేస్తానన్నారు. గ్రామంలోని చదువుకున్న యువతి, యువకులకు స్థానిక పరిశ్రమలలో అర్హతలను బట్టి ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈసారి తనను సర్పంచ్‌గా గెలిపించి అవకాశం ఇస్తే,ఐదేళ్లలో అన్ని రంగాలలో కాసులపల్లి గ్రామాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేస్తామని ప్రజలకు శివాల శ్రీనివాస్ హామీ ఇచ్చారు.ఈ ప్రచారంలో కాసులపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్దలు, మహిళ లు పెద్ద సంఖ్యలో పాల్గొని శివాల శ్రీనివాస్ మద్దతుగా ప్రచారం నిర్వహించారు.

# ఉద్యోగుల ఐక్యతకు క్రికెట్ పోటీలు

## ఫాదర్ ఫెర్రర్ ఉద్యోగస్తుల క్రికెట్ టోర్నీ




మచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు ఏపీ వెటరన్స్ క్రికెట్ అసోసియేషన్ ఉద్యోగుల ఐక్యత కోసం జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉద్యోగస్తులకు ప్రత్యేక క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం ఉద్యోగులకు స్ఫూర్తినిస్తుందని ఏపీ వెటర్నస్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి అన్నారు అనంతపురం జిల్లా వెటర్నన్స్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫాదర్ ఫెర్రర్ ఎంప్లాయిస్ క్రికెట్ టోర్నమెంట్ సెమీఫైనల్ పోటీలు ఆర్డిటి మైదానంలో ప్రారంభమయ్యాయి ఈ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మచ్చా రామలింగారెడ్డి గౌరవ అతిథిగా యుగంధర్ రెడ్డి జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి, ఆర్గనైజింగ్ సెక్రటరీ విజయరాజు జాయింట్ సెక్రటరీ శ్రీధర్ ఇతర అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా అనంతపురం జిల్లాలో ఉద్యోగుల కోసం ఒక ప్రత్యేక క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని నిత్యం పనిఒత్తిడిలో ఉన్నటువంటి ఉద్యోగులకు ఇటువంటి పోటీలు నిర్వహించడం ద్వారా వారిలో నూతన ఉత్సాహాన్ని నింపడానికి ఎంతగానో ఉపయోగపడతాయని మచ్చా అన్నారు జిల్లాలోని 20 టీములు ఉద్యోగస్తుల క్రికెట్ జట్లు ఈ పోటీల్లో పాల్గొనడం ఒక మంచి పరిణామం అని ఇది ఇతర జిల్లాలకు కూడా స్ఫూర్తినిస్తుందని ఇటువంటి పోటీలు నిత్యం నిర్వహించడం ద్వారా ఉద్యోగులకు ఎంతగానో ఉపయోగపడతాయని క్రికెట్ క్రీడ కూడా స్ఫూర్తినిస్తుందని మచ్చా అన్నారు జిల్లా కార్యదర్శి యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఉద్యోగులకు ప్రత్యేక టోర్నమెంట్ నిర్వహించడం గత 30 సంవత్సరాలుగా మచ్చా రామలింగారెడ్డి నాయకత్వంలో ఈ టోర్నమెంట్ జరుగుతున్నాయని ఇది ఉద్యోగులకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు మొదటి సెమి ఫైనల్ మ్యాచ్ గుంతకల్ రైల్వే జట్టు, కదిరి టీచర్స్ జట్లు మధ్య సెమిఫైనల్ పోటీని మచ్చా రామలింగారెడ్డి బ్యాటింగ్ చేసి లాంఛనంగా ప్రారంభించారు ఈ కార్యక్రమంలో అంపైర్లు వెంకటేష్ నవీన్ సీనియర్ క్రికెటర్లు వెటర్నన్స్ క్రికెట్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు రేపు ఉద్యోగుల క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ఉంటుందని అనంతరం విజేతలకు బహుమతులు అందజేయడం జరుగుతుందని ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.విజయరాజు తెలిపారు

# రెండవ విధిత ఎన్నికలకు ఏర్పాట్లు



జయశంకర్ భూపాలపల్లి.డిసెంబర్ 13 జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ మెటీరియల్ పంపిణీ కేంద్రాన్ని శనివారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ, సాధారణ పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి తనిఖీ చేశారు. జిల్లాలోని చిట్యాల, భూపాలపల్లి, టేకుమట్ల, పలిమేల మండలాల్లో ఎన్నికల సామాగ్రిని పోలింగ్ అధికారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలను సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన బ్యాలెట్ పేపర్లు, ఓటరు జాబితాలు, సీల్స్, పోలింగ్ సామగ్రి తదితర మెటీరియల్‌ను క్రమబద్ధంగా పంపిణీ చేస్తున్నామని చెప్పారు. మెటీరియల్ తో కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుని ఆదివారం జరుగనున్న పోలింగ్ ప్రక్రియకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఓటు హక్కు వినియోగం రహస్య పద్దతిలో జరిగేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. పోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన మెటీరియల్‌ను పూర్తిగా పరిశీలించుకొని, ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎన్నికల విధుల్లో అప్రమత్తతతో పాటు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పోలింగ్ పర్యవేక్షణ ప్రత్యేక అధికారి డా కుమారస్వామి, ఎంపిడిఓ తరుణి ప్రసాద్, పోలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఏఐ సహకారంతో బీజేపీని ఓడిస్తాం

**విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా పనిచేస్తాం**

**ఎస్ఐఆర్ తో యూపీలో 3 కోట్ల ఓట్ల తొలగింపునకు ప్రయత్నం**

**ఎన్నికల్లో బీజేపీ గెలవడానికే ఎస్ఐఆర్**

**ఏఐ సాంకేతికతతో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు**

**విజన్ ఇండియా సమ్మిట్ లో సమాజ్ వాది పార్టీ అధ్యక్షుడు, ఉత్తర ప్రదేశ్ మాజీ సీఎం అఖిలేష్ యాదవ్**

హైదరాబాద్, డిసెంబరు 13: ఉత్తర ప్రదేశ్ లో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఏఐ టెక్నాలజీని ఉపయోగించుకొని బీజేపీ పార్టీని ఓడిస్తామని అన్నారు. తాము విభజన రాజకీయాలకు వ్యతిరేకమని, దానికి అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా విజన్ ఇండియా ద్వారా పనిచేస్తున్నామని స్పష్టం చేశారు.

సానుకూల, అభివృద్ధి, ప్రగతిశీల రాజకీయాలే చేస్తామని తెలిపారు. సమాజ్ వాది పార్టీ అధ్యర్యంలో శనివారం నాడు హైదరాబాద్ లో జరిగిన విజన్ ఇండియా సమ్మిట్ లో ఆ పార్టీ అధ్యక్షుడు, ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ పాల్గొన్నారు. పరిపాలనలో సాంకేతికత వినియోగం, భవిష్యత్తులో సాంకేతికత రూపాంతరం వంటి అంశాలపై యువతలో అవగాహన కల్పించాలన్న లక్ష్యంతో ఆ పార్టీ అన్ని ప్రధాన పట్టణాల్లో విజన్ ఇండియా సమ్మిట్ లను నిర్వహిస్తోంది. మొదటి సమ్మిట్ బెంగళూరులో నిర్వహించగా.. రెండో సమ్మిట్ హైదరాబాద్ లో నిర్వహించింది. ఈ సందర్భంగా అఖిలేష్ యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ... రైతులకు, మౌలిక సదుపాయాల కల్పనకు, పట్టణీకరణ, పట్టణాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించడం, ట్రాఫిక్ సమస్య పరిష్కారం, ఆరోగ్య, తదితర రంగాల్లో ఏఐ టెక్నాలజీని సమర్థవంతంగా ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. వీటిపై సమ్మిట్ లో నిపుణులు అనేక సలహాలు, సూచనలు ఇచ్చారని వివరించారు. ముఖ్యంగా ఏఐ టెక్నాలజీని నేరాలను కట్టడి చేయడానికి ఉపయోగించాలని చెప్పారు. మానవులకు సరైన దృక్పథాన్ని, సానుకూల ఆరోచనలు కలిగించేలా భవిష్యత్తులో ఏఐ టెక్నాలజీ అభివృద్ధి జరుగుతుందని అభిప్రాయపడ్డారు.

ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో దేశంలోనే అత్యధిక సైబర్ నేరాలు జరుగుతున్నాయని, రోజురోజుకు సైబర్ స్కామ్స్ పెరుగుతూ పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సైబర్ ఫ్రాడ్ ద్వారా నేరస్తులు కేవడం సామాన్యుల డబ్బులే దోచుకోవడం లేదని, ఐఏఎస్ అధికారులు, జడ్జీల వంటి ఉన్నత స్థాయిల్లో ఉన్న వారిని కూడా మోసం చేస్తున్నారని వివరంచారు. ఏఐ సహకారంతో సృష్టించిన ఫేక్ వీడియోలు కూడా సామాజిక మాధ్యమాల్లో చెలామణి చేస్తున్నారని అన్నారు. వీటన్నింటినీ ఏఐ టెక్నాలజీని వినియోగించుకొని అరికట్టాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. సాంకేతికత వల్ల అందరికీ లాభం జరగాలని ఆకాంక్షించారు. ఎన్నికల సంఘం చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)పై విలేకరులు అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ... ఉత్తర ప్రదేశ్ లో దాదాపు 25 కోట్ల జనాభా ఉందని ప్రభుత్వం చెబుతోందని, ఎస్ఐఆర్ ద్వారా బీజేపీ ప్రభుత్వం సుమారు 3 కోట్ల ఓట్లను తొలగించే ప్రయత్నం చేస్తుందని తెలిపారు. సాంకేతికతను సరిగ్గా వినియోగించుకోకపోవడం వల్ల అనేక ఓట్లు పోతున్నాయని చెప్పారు. ఉత్తర ప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో గెలవడానికే బీజేపీ ఎస్ఐఆర్ చేపడుతోందని ఆరోపించారు. ఇది ఎస్ఐఆర్ కాదని, ఇది జాతీయ పౌరుల నమోదు (ఎన్ఆర్సీ) ప్రక్రియ అని విమర్శించారు. ఎన్ఆర్సీని నేరుగా చేపట్టలేక ప్రభుత్వం ఎస్ఐఆర్ ను వాడుకుంటున్నదని, ఎన్ఆర్సీకి ఎన్ని పత్రాలు అడుగుతారో ఎస్ఐఆర్ కి అన్ని పత్రాలు అడుగుతున్నారని అన్నారు. బూత్ స్థాయి అధికారులకు కూడా శిక్షణ ఇవ్వలేదని, దీంతో క్షేత్ర స్థాయిలో అనేక సవాళ్లు, సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ఓటు హక్కు కల్పించడం ఎన్నికల సంఘం బాధ్యత కానీ ఓట్లు తొలగించడం కాదని స్పష్టం చేశారు. కాగా, తాము ఇండియా కూటమిలోనే కొనసాగుతమని పునరుద్ఘాటించారు.

# శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ నూతన పాలక మండలి

## ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం



శ్రీకాళహస్తిలోని మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాళహస్తి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి , ఇతర మంత్రులు ఎమ్మెల్యేలతో పాటుగా ముఖ్య అతిథులుగా హాజరైన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని . కార్యక్రమానికి వచ్చిన మంత్రులను, తోటి ఎమ్మెల్యేలను ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే పులివర్తి నానిరు.మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గానికి, ఛైర్మెన్ రంగినేని చెంచయ్య నాయుడు కి హార్దిక శు భాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని . గత వైసీపీ ప్రభుత్వంలో రైతు వెన్ను విరిచి... వ్యవసాయరంగాన్ని సర్వనాశనం చేసింది : ఎమ్మెల్యే .రైతు పక్షపాతి ... రైతే రాజు అన్న చందంగా కూటమిప్రభుత్వం పాలన కొనసాగుతోంది : ఎమ్మెల్యే గారు.ప్రతి రైతు ఆర్థిక ఎదుగుదలకు మన కూటమి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుంది .నేను కూడా రైతు కుటుంబం నుంచి వచ్చి పార్టీ కార్యకర్తనుండి ఎమ్మెల్యే స్థాయికి ఎదిగిన వ్యక్తినే... తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే మూలం.పార్టీకి కష్టపడ్డ కార్యకర్తకు తగిన స్థానం కల్పిస్తారని చెప్పడానికి ఇదొక నిదర్శనం.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ మంత్రి సవితమ్మ గారు, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహ యాదవ్ గారు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి , పూతలపట్టు ఎమ్మెల్యే మురళి మోహన్ గారు,తుడా ఛైర్మెన్ డాలర్ దివాకర్ రెడ్డి గారు, శాప్ చైర్మన్ రవినాయుడు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ , మార్కెట్ కమిటీ సభ్యులు, స్థానిక కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు,రైతులు,ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# టీటీడీ స్థానికాలయాల్లో ధనుర్మాసం

## సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు

టీటీడీ స్థానికాలయాల్లో ధనుర్మాసం సందర్భంగా డిసెంబరు 16 నుండి 2026 జనవరి 14వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. డిసెంబరు 16వ తేదీ మధ్యాహ్నం 1.23 గంటలకు ధనుర్మాసం ప్రారంభమవుతుంది.

శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో....

శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో డిసెంబరు 17 నుండి జనవరి 14వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 4 నుండి 6 గంటల వరకు సుప్రభాతం స్థానంలో ఏకాంతంగా తిరుప్పావై పారాయణం, భక్తులకు ధనుర్మాస దర్శనం కల్పిస్తారు. ఈ కారణంగా సుప్రభాతం సేవా టికెట్లు జారీ చేయరు. భక్తులు ఈ విషయాన్ని గమనించాలని కోరడమైనది.తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో? తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో

ధనుర్మాసం సందర్భంగా డిసెంబరు 17 నుండి జనవరి 14వ తేదీ వరకు భక్తులకు ధనుర్మాస దర్శనం కల్పిస్తారు. మొదటిరోజైన డిసెంబరు 16న సాయంత్రం ధనుర్మాసం గంట కారణంగా సహస్రదీపాలంకార సేవ రద్దయింది. ఆలయంలో నెల రోజుల పాటు ఉదయం 5.15 నుండి 6.15 గంటల వరకు ధనుర్మాసం గంట, ధనుర్మాస దర్శనం కల్పిస్తారు.

శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో....

తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో ఉదయం 4 నుండి 5.30 గంటల వరకు సుప్రభాతం స్థానంలో తిరుప్పావై పారాయణం, ఉదయం 5.30 నుండి 6.30 భక్తులకు ధనుర్మాస దర్శనం కల్పిస్తారు. అదేవిధంగా, తిరుపతిలోని శ్రీ కోదండరామాలయంలో ఉదయం 4 నుండి 5.30 గంటల వరకు ధనుర్మాస కైంకర్యాలు, ఉదయం 5.30 నుండి 8 గంటల వరకు భక్తులకు ధనుర్మాస దర్శనం కల్పిస్తారు.

శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో....

అప్పలాయగుంటలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఉదయం 5 నుండి 6 గంటల వరకు సుప్రభాతం స్థానంలో తిరుప్పావై పారాయణం మరియు ప్రత్యేక పూజలు , ఉదయం 6 నుండి భక్తులకు ధనుర్మాస దర్శనం కల్పిస్తారు.

# షరియా దృక్పథంలో తలాక్-ఎ-హసన్: న్యాయం, జవాబుదారీతనం మరియు నైతిక సంస్కరణ

నవంబర్ 26, 2025న భారత సుప్రీంకోర్టు ముస్లిం వ్యక్తిగత చట్టం ప్రకారం విడాకులు తీసుకునే తలాక్-ఎ-హసన్ పద్ధతిని పరిశీలించడంలో నిర్ణయాత్మక అడుగు వేసింది. ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ పద్ధతి యొక్క రాజ్యాంగపరమైన బలహీనతలు మరియు సామాజిక చిక్కులను పరిశీలించింది. ఇస్లామిక్ న్యాయనిపుణుల ప్రకారం, తలాక్-ఎ-హసన్ అనేది విడాకుల ప్రక్రియ, ఇందులో సయోధ్య కాలం ఉంటుంది, ఇది భార్యాభర్తలు ఇద్దరూ తమ వైవాహిక సంబంధాన్ని పునఃపరిశీలించుకోవడానికి స్త్రీలు కల్పిస్తుంది. ఈ పద్ధతిని రద్దు ఈ పద్ధతిని చేయదగినదిగా భావిస్తారు. మరియు తింభై రోజుల నిరీక్షణ కాలంలో సామరస్యం కోసం అవకాశాన్ని అందిస్తుంది. సహణ్వనం తిరిగి ప్రారంభం కాకపోతే మూడవ ప్రకటన తర్వాత మాత్రమే విడాకులు తుది మరియు మార్చలేనివిగా మారుతాయి. ఇది తక్షణ తలాక్ కంటే మరింత ఆలోచనాత్మకమైన మరియు గౌరవప్రదమైన విడాకుల రూపంగా పరిగణించబడుతుంది, ఇది జంట ఆలోచించడానికి సమయం ఇస్తుంది. ఈ ప్రక్రియలో ప్రాథమిక నటులు భార్యాభర్తలు, ఇందులో పార్థానిక కమిటీ, షరియా బోర్డు లేదా స్థానిక కోర్టు ప్రతినిధులను కలిగి ఉండవచ్చు. స్థానిక

సుప్రీంకోర్టు జోక్యాన్ని తలాక్-ఎ-హసన్ యొక్క విధానపరమైన అవసరాల ఉల్లంఘనల సందర్భంలో చూడాలి. స్వార్థ ప్రయోజనాల కోసం ప్రక్రియను దుర్వినియోగం చేయడం మరియు తారుమారు చేయడం బాధితులను అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించమని బలవంతం చేస్తుంది. కోర్టు గది ఒక యంత్రాంగం మరియు సమానత్వానికి వారధిగా మారుతుంది, పురుషుల నిర్ణయాలు ఆధిపత్యం చెలాయిస్తాయి, అయితే మహిళల ఆందోళనలు వినబడవు. కోర్టు ఒక సూక్ష్మమైన వైఖరేన్ అవలంబించింది. సంబంధిత పార్టీల నుండి అన్ని సంబంధిత సమాచారాన్ని కోరింది. సంతకం చేయని నోటీసు, ద్వారా తలాక్ ప్రకటనను తన న్యాయవాదికి అప్పగించడానికి ప్రయత్నించిన ప్రధాన పీటిషన్లోని భర్త గులాం లి అక్తర్ను ప్రశ్నించింది. మహిళల దుర్బలత్వాన్ని పెంచే విధానపరమైన ఎగవేతలను నిరోధించడానికి కోర్టు. కఠినమైన ఆదేశాలు జారీ చేసింది.

CJI సూర్యకాంత్ m జస్టిస్ ఉజ్జల్ భుయాన్ మరియు జస్టిస్ ఎన్. కోటీశ్వర్ సింగ్లతో కూడిన ధర్మాసనం అక్తర్ను బాధ్యత నుండి తప్పించుకున్నందుకు ప్రశ్నించడాన్ని ఎదుర్కోవడమే కాకుండా ఒక ఉదాహరణను కూడా సెట్ చేయడానికి సమన్లు జారీ చేసింది. CJI కాంత్ ఇలా వ్యాఖ్యానించారు. "మీరు మీ న్యాయవాదికి సూచించవచ్చు కానీ మీ భార్యను ఎదుర్కొనే ధైర్యాన్ని కూడగట్టలేరు? ఈ వివాహ రద్దును అవుట్సోర్సింగ్ చేయడం ప్రక్రియ. యొక్క పవిత్రతను దెబ్బతీస్తుంది. షరియా హీనా కోరినట్లుగా, హీనా మరియు వారి ఐదేళ్ల బిడ్డకు పూర్తి మద్దతు అందించాలని, మూడవ పక్షాల వాడకాన్ని తిరస్కరించాలని మరియు తన ఉద్దేశాలను వ్యక్తిగతంగా తెలియజేయాలని పట్టుబట్టాలని కోర్టు అతన్ని ఆదేశించింది. ఆమె కుమారుడికి పాస్పోర్ట్ పునరుద్ధరణ మరియు పాఠశాల అడ్మిషన్ తిరస్కరణ, మరియు సంతకం చేయని నోటీసు కారణంగా బహుభర్తృత్వ ఆరోపణల ముప్పు వంటి ఇబ్బందులను వివరించింది. డాక్యుమెంటేషన్ మరియు కస్టడీకి సంబంధించిన మధ్యంతర ఆదేశాలతో సహా త్వరిత ఉపశమనం లభిస్తుందని కోర్టు హామీ ఇచ్చింది.

2017లో షయారా బానో తీర్పులో తలాక్-ఎ-బిద్దత్ను రద్దు చేస్తూ తలాక్-ఎ-హసన్ ను రద్దు చేయలేదని బెంచ్ అభిప్రాయాన్ని ఈ కేసు బలపరిచింది. ఇది ఆర్టికల్ 14 4 (సమానత్వం) మరియు 21 (జీవితం మరియు గౌరవం)లను ఉల్లంఘిస్తుందని కోర్టు పేర్కొంది. "తలాగ్ మతపరమైన ఆచారం ప్రకారం జరగాలంటే, మొత్తం విధానాన్ని నిర్దేశించిన విధంగా అనుసరించాలి" అని కోర్టు పేర్కొంది. తలాక్ ఇవ్వడానికి మూడవ పక్షానికి, అధికారం ఉండదని, అటువంటి ప్రతినిధి బృందాన్ని రాజ్యాంగ విరుద్ధం చేస్తుందని మరియు మహిళల గౌరవాన్ని మరియు సంస్థను దెబ్బతీస్తుందీని ఇది నొక్కి చెప్పింది.

ఈ ప్రక్రియ మహిళలను ఒంటరిగా చేస్తుంది, వారిని విడిచిపెట్టడానికి గురి చేస్తుంది మరియు రాజ్యాంగ రక్షణలు మరియు విడాకుల సమయంలో మహిళలకు న్యాయమైన చికిత్స మరియు ఆర్థిక భద్రతను నొక్కి చెప్పే ఇస్లామిక్ సూత్రాలను ఉల్లంఘిస్తుంది. ప్రవక్త స్వయంగా విడాకులను నిరుత్సాహపరిచారు మరియు సయోధ్యను ప్రాధాన్యత గల మార్గంగా ప్రోత్సహించారు.

ఇస్లామిక్ వివాహం మరియు విడాకుల చట్టాల వివరణలను అందించడానికి మరియు జోక్యం చేసుకోవడానికి ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు (AIMPLB) మరియు సమస్త కేరళ జమియ్యతుల్ ఉలమాలను కూడా కోర్టు అనుమతించింది.

సూరహ్ అత్-తలాక్ లోని ఖురాన్ మార్గదర్శకత్వం తలాక్-ఎ-బిద్దత్ యొక్క తొందరపాటు లక్షణం కాకుండా మధ్యవర్తిత్వం మరియు సమానత్వాన్ని కోరుతుంది, మతపరమైన ఆచారం రాజ్యాంగ పరిమితుల్లో పనిచేయాలని కోర్టు గమనించింది. ఖులా వంటి పరస్పర హక్కులను మహిళలకు కోల్పోయే ఏకపక్ష నిర్ణయాలను వ్యక్తిగత చట్టాలు అనుమతించినప్పుడు, మహర్ను కోల్పోకుండా - అది సంస్కరణకు తక్షణ కేసును సృష్టిస్తుంది. న్యాయం అత్యంత దుర్బలులను రక్షించాలనే దానికి ఈ విచారణ శక్తివంతమైన జ్ఞాపికగా నిలుస్తుంది.

మతపరమైన విధానాల దుర్వినియోగం కారణంగా చాలా మంది మహిళలు బాధపడుతున్నారని గుర్తించిన కోర్టు హీనా ధైర్యాన్ని ప్రశంసించింది. ఇస్లామిక్ బోధనలు న్యాయం కోరుతున్నాయి.

విడాకుల ప్రక్రియల సమయంలో మహిళలను బహిష్కరించవద్దని లేదా వేధించవద్దని సూరహ్ అత్-తలాక్ విశ్వాసులను హెచ్చరిస్తుంది. ఖురాన్ మహర్, విడాకుల తర్వాత నిర్వహణ మరియు స్వతంత్ర ఆస్తి యాజమాన్యం ద్వారా మహిళల హక్కులను సురక్షితం చేస్తుంది, తలాక్ ప్రక్రియ అంతటా గౌరవం మరియు రక్షణను నిర్ధారిస్తుంది.

బల్తాఫ్ మీర్:
జామియా మిలియా ఇస్లామియా పిహెచ్

## సంక్రాంతి పండుగకు భారీగా ట్రైన్స్

విజయవాడ, డిసెంబర్ 13, సంక్రాంతి పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే పలు ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. సాధారణంగా టికెట్లు దొరకని ఈ సమయంలో.. ఈ రైళ్లు ప్రయాణికులకు ఉపశమనం కలిగిస్తాయి. సికింద్రాబాద్-అనకాపల్లి (జనవరి 4, 11, 18 తేదీల్లో), హైదరాబాద్-గోరఖ్‌పూర్ (జనవరి 9, 16, 23 తేదీల్లో) రూట్లలో ఈ రైళ్లు నడుస్తాయి. ఈ ప్రత్యేక రైళ్లకు విజయవాడ, ఖమ్మం, వరంగల్, నిజామాబాద్ వంటి స్టేషన్లలో స్టాప్‌లు ఉంటాయి. ప్రయాణికులు ముందుగానే రిజర్వేషన్ చేసుకుని ప్రయాణ సౌకర్యాన్ని పొందవచ్చు.సంక్రాంతి పండుగ సమయంలో రైలు ప్రయాణం అనేది తెలుగు రాష్ట్రాల ప్రజలకు, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ వాసులకు పెద్ద సవాలు. హైదరాబాద్, బెంగళూరు వంటి మెట్రో నగరాల్లో ఉద్యోగాలు చేసేవారు అధిక సంఖ్యలో తమ స్వగ్రామాలకు వెళ్లేందుకు ప్రయత్నించడంతో.. ఆ సమయంలో రైలు రిజర్వేషన్ టికెట్స్ దరొకడం చాలా కష్టంగా ఉంటుంది. ఒక వేళ బుక్ చేసుకున్నా.. వెయిటింగ్ లిస్ట్‌లో ఉండటం సాధారణంగా కనిపిస్తుంది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, దక్షిణ మధ్య రైల్వే ప్రయాణీకుల రద్దీని తగ్గించేందుకు ముందస్తుగా కొన్ని ప్రత్యేక రైళ్లను ప్రకటించింది.సంక్రాంతి పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని వివిధ ముఖ్య ప్రాంతాలకు (విశాఖపట్నం, కాకినాడ, తిరుపతి, విజయవాడ వంటివి) అనుసంధానం చేస్తూ ఈ ప్రత్యేక రైళ్లను నడుపుతున్నారు. ఈ రైళ్ల షెడ్యూల్ వివరాలను రైల్వే ప్రకటించింది. అందులో ఒకటి.. సికింద్రాబాద్- అనకాపల్లి మధ్య స్పెషల్ (07041/07042) ట్రైన్. రైలు నంబర్ 07041 సికింద్రాబాద్-అనకాపల్లి వరకు.. 2026 జనవరి నెలలో ఆదివారాల్లో అంటే జనవరి 4, 11, 18 తేదీల్లో ఈ రైలు నడుస్తుంది. రైలు నంబర్ 07042 అనకాపల్లి-సికింద్రాబాద్ వరకు.. 2026 జనవరి నెలలో సోమవారాలు అంటే జనవరి 5, 12, 19 తేదీల్లో నడుస్తుంది.ఇక హైదరాబాద్- గోరఖ్‌పూర్ స్పెషల్ (07075/07076) ట్రైన్ విషయానికి వస్తే.. రైలు నంబర్ 07075 హైదరాబాద్- గోరఖ్‌పూర్ వరకు.. జనవరి నెలలో శుక్రవారాల్లో అంటే జనవరి 9, 16, 23 తేదీల్లో నడుస్తుంది. రైలు నంబర్ 07076 గోరఖ్‌పూర్ ? హైదరాబాద్ మధ్య.. జనవరి నెలలో ఆదివారాల్లో అంటే జనవరి 11, 18, 25 తేదీల్లో నడుస్తుంది.మచిలిపట్నం- అజ్మీర్ మధ్య స్పెషల్ (07274/07275) ట్రైన్.. రైలు నంబర్ 07274 మచిలీపట్నం- అజ్మీర్ వరకు.. ఈ రైలు 2025 డిసెంబర్ 21వ తేదీన (ఆదివారం) ప్రయాణిస్తుంది. రైలు నంబర్ 07275 అజ్మీర్-మచిలీపట్నం వరు.. ఈ రైలు 2025 డిసెంబర్ 28వ తేదీన నడుస్తుంది.ఈ ప్రత్యేక రైళ్లు పలు ముఖ్యమైన స్టేషన్లలో ఆగుతాయి. ఉదాహరణకు.. సికింద్రాబాద్-అనకాపల్లి రూట్‌లో ఇవి గుడివాడ, విజయవాడ, ఖమ్మం, డోర్నకల్ వంటి స్టేషన్లలో ఆగుతాయి. అదేవిధంగా.. దూర ప్రాంతాలకు వెళ్లే ప్రత్యేక రైళ్లు మహబూబాబాద్, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, బాసర్, ధర్మాబాద్, నాందేడ్, పర్భాని, జాల్నా, సంభాజీనగర్, మన్మాడ్, భుసావల్, భోపాల్, ఉజ్జయిని వంటి అనేక కీలక స్టేషన్‌లలో స్టాప్‌లు కలిగి ఉంటాయని దక్షిణ మధ్య రైల్వే స్పష్టం చేసింది.రైల్వే అధికారులు ప్రయాణికుల సౌకర్యార్థమే ఈ ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు తెలిపారు. రద్దీని బట్టి భవిష్యత్తులో మరిన్ని రైళ్లను నడిపేందుకు చర్యలు చేపడతామని కూడా హామీ ఇచ్చారు. పండుగకు ముందుగానే ఈ ప్రత్యేక రైళ్లలో టికెట్లను రిజర్వేషన్ చేసుకోవడం ద్వారా ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా తమ గమ్యస్థానాలకు చేరుకోవచ్చు

## అమరావతికి అడ్డంకులు క్లియరైనట్టేనా

విజయవాడ, డిసెంబర్ 13, ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని నోటిఫై చేయడానికి కేంద్రం అభ్యంతరం వ్యక్తం చేస్తుందనే ప్రచారం జోరుగా సాగుతోంది. దీనికి సంబంధించిన బిల్లును తిరిగి పంపించిందని కూడా వార్తలు వస్తున్నాయి. న్యాయపరమైన చిక్కులు, నిధులు సమస్యల కారణంగానే కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని అంటున్నారు. అయితే దీనిపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి మాత్రం ఎలాంటి స్పందన లేదు. ఇంకా పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నాయని ఎప్పుడైనా బిల్లు ఆమోదం పొందవచ్చని అంటున్నారు. మొత్తానికి ఈ వార్త ఇప్పుడు రాజకీయంగా చర్చనీయాంశమైంది. అమరావతిని ఆంధ్రప్రదేశ్‌గా నోటిఫై చేయించుకుంటే భవిష్యత్‌లో మార్పులు చేర్పులకు అవకాశం ఉండని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్ర విడిపోయిన తర్వాత కమిషన్ వేసి అమరావతిని రాజధానిగా ఎంపిక చేసింది నాటి టీడీపీ ప్రభుత్వం. అయితే జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతిని రాజధానిగా పెట్టేందుకు అంగీకరించలేదు. దీంతో మూడు రాజధానులు అంటూ సరికొత్త పల్లవి అందుకున్నారు. వివిధ కారణాలతో మూడు రాజధానుల వ్యవహారం కూడా ముందుకు సాగలేదు. తర్వాత జరిగిన ఎన్నికల్లో మూడు రాజధానుల వాదనను ప్రజలు తిరస్కరించారు. 2024లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అమరావతి మాత్రమే ఆంధ్రప్రదేశ్ రాజధాని అని స్పష్టం చేసింది. అక్కడ అభివృద్ధి పనుల కోసం వివిధ ఆర్థిక సంస్థలతో ఒప్పందాలు చేసుకుంది. కేంద్రం కూడా దీనికి ఓకే చెప్పింది. అయితే కూటమి ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేసినా తర్వాత వచ్చిన ప్రభుత్వాలు మళ్లీ మార్చకుండా ఉంటాయా అనే అనుమానం ఉంది. దీంతో భవిష్యత్‌లో ఇలాంటి గందరగోళానికి ఆస్కారం లేకుండా ఉండేందుకు కేంద్రమే ఏపీ రాజధానిగా అమరావతిని నోటిఫై చేసేలా ప్రయత్నాలు చేస్తోంది.అమరావతిని ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా నోటిఫై చేయాలని కేంద్రానికి కూటమి ప్రభుత్వం బిల్ పంపించింది. 2014 నుంచి గుర్తించాలని పేర్కొంది. ఇలా చేస్తే చట్టపరమైన సమస్యలు వస్తాయని కేంద్రం భావిస్తుందని అంటున్నారు. 2024 నుంచి గుర్తిస్తే అప్పటి వరకు చేసిన ఖర్చులపై కూడా న్యాయపరమైన చిక్కులు ఎదురయ్యే అవకాశం ఉందని అంటున్నారు. అందుకే ఇప్పటికే పంపిన బిల్లును తిరిగి వెనక్కి పంపించారని అంటున్నారు. ప్రత్యామ్నాయాలతో బిల్లు పంపించాలని సూచించినట్టు చెబుతున్నారు. తిరిగి వచ్చిన బిల్లుపై చంద్రబాబు సర్కారు న్యాయనిపుణులతో చర్చిస్తోందని అంటున్నారు. దీనికి పరిష్కార మార్గాలను కనుక్కునే పనిలో ఉన్నారని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు పూర్తి అయ్యే లోపుపంపిస్తే కేంద్రం అంగీకరించి సభలో ప్రవేశ పెట్టే ఛాన్స్ ఉందని అంటున్నారు. లేకుంటే మళ్లీ బడ్జెట్ సమావేశాల వరకు ఎదురు చూడాల్సి వస్తుందని చెబుతున్నారు. ఈ వ్యవహారంపై అటు కేంద్రం నుంచి కానీ, రాష్ట్ర ప్రభుత్వం నుంచి కానీ ఎలాంటి ప్రకటనలు చేయలేదు. టీడీపీ వర్గాలు కూడా సైలెంట్‌గా ఉన్నాయి. కేంద్రానికి బిల్లు పంపిన సంగతిని మాత్రం ఇప్పటికే ప్రకటించారు. పీ క్యాబినెట్ మే 19, 2025న అమరావతిని రాజధానిగా గుర్తించే రెజల్యూషన్ ఆమోదించి, కేంద్రానికి పంపింది. ఈ రెజల్యూషన్‌లో 2014-2024 వరకు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉన్న విషయాన్ని పేర్కొంటూ, 2024 తర్వాత అమరావతిని ఏకైక క్యాపిటల్‌గా చట్ట చేయానలని కోరుతున్నారు. కేంద్ర న్యాయమంత్రిత్వ శాఖ ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపినట్లుగా తెలుస్తోంది. కేంద్రం 2014 చట్టం సెక్షన్ 5(2)ను సవరించే బిల్లును ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. ఈ బిల్లు అమరావతిని రాజధానిగా చట్టబద్ధంగా గుర్తిస్తూ, భవిష్యత్ ప్రభుత్వాలు రాజధాని మార్చకుండా రక్షణ ఇస్తుంది. అయితే, రెట్రోస్పెక్టివ్‌గా 2014 నుంచే అమరావతిని గుర్తించాలా లేక 2024 నుంచా అనే టెక్నికల్ ఇష్యూస్ వల్ల ఆలస్యమవుతోంది. యూనియన్ లా మినిస్ట్రీ డ్రాఫ్ట్ బిల్లుపై కొన్ని ప్రశ్నలు లేవ ని, సరైన లీగల్ జస్టిఫికేషన్‌తో మళ్లీ సమర్పించమని చెప్పింది.నవంబర్ 22, 2025న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హోం మంత్రి అమిత్ షాతో చర్చించారు. డ్రాఫ్ట్ బిల్లు యూనియన్ లా డిపార్ట్‌మెంట్ పరిశీలనలో ఉంది. ఈ బిల్లు యూనియన్ క్యాబినెట్ ముందుకు రానుందని, తదుపరి పార్లమెంట్ సెషన్‌లో ప్రవేశపెట్టే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. కేంద్ర మంత్రి వర్గంలో బిల్లు చర్చించిన తర్వాత పూర్తి స్పష్టత వస్తుందని అధికారుల అంచనా.

## అప్పుడు వద్దు... ఇప్పుడు ముద్దా...

కడప, డిసెంబర్ 13, షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ అనే కంపెనీ పేరు వింటే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు జగన్ గుర్తుకు వస్తారు. వైఎస్ఆర్‌సీపీ హయాంలో ఈ కంపెనీకి ఏపీలో అగ్ర తాంబూలం దక్కింది. పవర్ రంగానికి చెందిన కాంట్రాక్టులు, ట్రాన్స్ ఫార్మర్ల సరఫరా చేసే కాంట్రాక్టులు అన్నీ ఈ కంపెనీకే దక్కేవి. టీడీపీ నేతలు కూడా తీవ్రంగా ఆరోపణలు చేసేవారు. టీడీపీ రాగానే ఆ కంపెనీ అక్రమాలన్నీ బయటకు తీస్తారని అనుకున్నారు. కానీ ఆ కంపెనీకి టీడీపీ ప్రభుత్వంలోనూ ప్రాధాన్యత లభిస్తోంది. తాజాగా వంద కోట్లకుపైగా స్టాంప్ డ్యూటీని మినహాయిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం షిరిడీసాయి ఎలక్ట్రికల్స్ అనుబంధ సంస్థ అయిన సూర్యచక్ర డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కు భారీ స్టాంప్ డ్యూటీ మినహాయింపు ఇచ్చింది. ఈ మినహాయింపు మొత్తం రూ. 104.51 కోట్లు. ఈ మేరకు జీవోలు జారీ అయింది. షిరిడీసాయి ఎలక్ట్రికల్స్ ఇప్పటికే శ్రీసిటీ లో రూ. 3,000 కోట్లకు పైగా పెట్టుబడి పెట్టి సోలార్ ప్యానల్స్ ఫ్యాక్టరీ పెట్టాలనుకుంటోంది. ఇప్పుడు కంపెనీ తన అనుబంధ సంస్థ సూర్యచక్ర డెవలపర్స్ ద్వారా కొత్తగా మరో రూ. 2,000 కోట్ల పెట్టుబడి పెడతామని మినహాయింపులు కోరింది. ప్రభుత్వం డిసెంబర్ 2025లో జారీ చేసిన ఊ ఓ.బ. జొనీ. 9 ప్రకారం.. 5,000 ఎకరాలకు పైగా కాకుండా కొనుగోలు చేసే భూమికి 100 శాతం స్టాంప్ డ్యూటీ మినహాయింపు ఇస్తున్నారు. సూర్యచక్ర డెవలపర్స్ కొనుగోలు చేసిన భూమి విలువ రూ. 1,045 కోట్లు కాగా, దానిపై వచ్చే స్టాంప్ డ్యూటీ పూర్తిగా మాఫీ చేశారు. దీని వల్ల ఆ కంపెనీకి రూ. 105 కోట్ల లాభం ఉంటుంది. షిరిడీసాయికి ఇది మొదటిసారి కాదు. గతంలోనూ 2021?23 మధ్య అంటే జగన్ హయాంలోనూ ఈ కంపెనీకి సుమారు రూ. 200 కోట్లకు పైగా స్టాంప్ డ్యూటీ, ల్యాండ్ కన్వర్షన్ ఛార్జీలు మాఫీ చేశారు. మొత్తం మీద ఈ కంపెనీకి ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ. 300 కోట్లకు పైగా ప్రోత్సాహకాలు వచ్చాయి.టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ కు 8,365 ఎకరాల భూమి కేటాయించారు. పదేళ్ల కిందట షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ ట్రాన్స్ ఫార్మర్లు తయారు చేసే కంపెనీ. తర్వాత భారీ విద్యుత్ కంపెనీగా మారింది. విద్యుత్ ప్రాజెక్టులు, పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టులు కడతామని ఒప్పందాలు చేసుకుంది. ఈ కంపెనీ నర్రెడ్డి విశ్వేశ్వర్ రెడ్డి అనే వ్యక్తికి చెందినది. రామయపట్నం వద్ద సోలార్ ప్లేట్లు తయారు చేస్తామంటూ ఓ కంపెనీ షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ ఇండో సోల్ పేరుతో ప్రారంభించింది. పది లక్షల అథరైజ్డ్ క్యాపిటల్‌తో ప్రారంభమైన ఈ కంపెనీ పెద్ద ఎత్తున భూముల్ని తీసుకుంది. వైసీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు షిరిడిసాయి ఎలక్ట్రికల్స్‌కు కడప నగరానికి ఆనుకుని ఉన్న ఐటీ సెజ్ భూములు.కానీ డీ నోటిఫై చేసి 49.8 ఎకరాలను కేటాయించారు. సోమశిల వద్ద కూడా షిర్డీసాయి ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ సోమశిల వద్ద 900 మెగావాట్ల ప్రాజెక్టులకు అనుమతి ఇచ్చింది. అల్లూరి సీతారామరాజుజిల్లా ఎర్రవరం వద్ద 1200 మెగావాట్ల విద్యుత్ ప్రాజెక్టును షిరిడి సాయి సంస్థకు ప్రభుత్వం నామినేషన్ పద్దతిలో జగన్ ప్రభుత్వం కేటాయించింది. ఇది చట్ట విరుద్ధమని టీడీపీ ఆరోపించింది.ఈ కంపెనీ తీరుపై పవన్ కల్యాణ్ విచారణకు కూడా ఆదేశించారు. శేషాచలం వైల్డ్ లైఫ్ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోని భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడుతోందని ఫిర్యాదులు ఉన్నాయి. తమ హయాంలో తమ బినామీ అని ప్రచారం చేసినా.. ఇప్పుడు ఆ సంస్థకు పెద్ద ఎత్తున భూములు, రాయితీలు కల్పించడాన్ని వైసీపీ కూడా ప్రశ్నించడం లేదు. ఆ సంస్థకు మద్దతుగానే వైసీపీ ఉంది. అంటే.. రెండు పార్టీలకూ షిరిడిసాయి దగ్గర సంస్థ అని అర్థమవుతోంది. కానీ ఆరోపణలు చేసిన టీడీపీ ప్రజలకు సమాధానం చెప్పాల్సి ఉంటుందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

## ఆ రెండు జైళ్లు వీఐపీలు

నెల్లూరు, డిసెంబర్ 13, ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్న నేపథ్యంలో, రాష్ట్రం లోని రెండు ప్రధాన కారాగారాలు?విజయవాడ జిల్లా జైలు ,నెల్లూరు సెంట్రల్ జైలు?అనూహ్యంగా ఎక్కువ దృష్టిని ఆకర్షిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వివిధ చట్టవిరుద్ధ చర్యలకు సంబంధించిన కేసులు పెరగడం, వాటిలో రాజకీయ నాయకులు, ప్రభావశీల వ్యక్తులు రిమాండ్‌కు వెళ్లడం వల్ల ఈ జైళ్లు వార్తల్లో నిలుస్తున్నాయి. ఒకప్పటి వరకు సాధారణ నేరస్తులే ఎక్కువగా ఉండే ఈ జైళ్లలో ఇప్పుడు వీఐపీలు, రాజకీయ నాయకుల రాకపోకలు పెరగడంతో వాతావరణం పూర్తిగా మారిపోయింది.ఇటీవలి కాలంలో నెల్లూరు జైలులో మళ్లీ హల్‌చల్ మొదలైంది. మాచర్లకు చెందిన మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరుడు సహా పలువురు రిమాండ్ ఖైదీలుగా అక్కడికి చేరుకోవడం చర్చనీయాంశమైంది. అంతకు ముందు నెల్లూరు సెంట్రల్ జైలు పెద్ద కేసుల కోసం ఎక్కువగా వినియోగించబడేది కాదు. విశాఖపట్నం రాజమండ్రి , కడప జైళ్లలోనే ముఖ్య నిందితులను ఉంచేవారు. కానీ తాజాగా నెల్లూరు, విజయవాడ జైళ్లపైనే అధిక భారం పడుతోంది.ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా దుమారం రేపిన కేసులు?తిరుమల లడ్డూ కల్తీ, ములకలచెరువు నకిలీ మద్యం, లిక్కర్ స్కాం, నెల్లూరులో మహిళా డాన్‌లపై నమోదు చేసిన కేసులు?అన్నీ ఏదో ఒక విధంగా ఈ రెండు జైళ్లకే చేరుతున్నాయి. ప్రధాన మీడియాతోపాటు సోషల్ మీడియాలో కూడా ఈ కేసులు రోజూ హాట్ టాపిక్ కావడంతో జైళ్ల చుట్టూ రద్దీ పెరుగుతోంది. ప్రతిరోజూ నిందితుల రాకపోకలు, విచారణలకు పంపడాలు, కొత్త ఆరోపణలతో రిమాండ్‌కు వచ్చే వారు? ఇలా జైల్లో జరిగిన ప్రతి చిన్న కదలిక కూడా వార్తగా మారుతోంది.నెల్లూరు సెంట్రల్ జైలులో ఇప్పుడు ప్రధాన కేసులకు సంబంధించిన వ్యక్తులే ఎక్కువ. తిరుమల లడ్డూ కేసులో అరెస్టయిన పది మంది అక్కడే రిమాండ్‌లో ఉన్నారు. మహిళా డాన్‌గా గుర్తింపు పొందిన అరుణ, సీపీఎం హత్య కేసులో నిందితురాలు కామాక్షి కూడా అక్కడే ఉన్నారు. వైఎస్సార్‌సీపీకి చెందిన మాజీ మంత్రి జోగి రమేష్ , పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, కాకాణి గోవర్ధన్ రెడ్డి వంటి వ్యక్తుల రిమాండ్ కూడా ఇదే జైల్లో కొనసాగింది.ఇక విజయవాడ జిల్లా జైలూ వీఐపీలతో నిండిపోయిన పరిస్థితిలో ఉంది. మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి), లిక్కర్ స్కాం ప్రధాన నిందితుడు కేసిరెడ్డి రాజశేఖరరెడ్డి , ఎస్పీవై డిస్టిలరీస్‌కు చెందిన సజ్జల శ్రీధర్ రెడ్డి , సీనియర్ ఐపీఎస్ అధికారి సంజయ్ వంటి వారు అక్కడే ఉన్నారు. గతంలో చిన్న నేరస్తులు ఎక్కువగా ఉండే ఈ జైలు, ఇప్పుడు భారీ సెక్యూరిటీ అవసరమయ్యే వీఐపీలతో నిండి సిబ్బందికి సవాలుగా మారింది. ఈ పరిస్థితులు చూస్తుంటే, ఏపీలో రాజకీయాలు, పోలీసు కేసులు, జైలు వాతావరణం అన్నీ ఒకదానితో ఒకటి ముడిపడి పోయినట్లు స్పష్టంగా కనిపిస్తోంది.

## ఇంటి అద్దె చెల్లించని జనసేన నేత

పెనమలూరు మండలం కానూరులో జనసేన నేత నిర్వాకం బయటపడింది. తాడిగడప మున్సిపాలిటీ అధ్యక్షుడు తాతపూడి గణేష్ తన ఇంటి అద్దె ఇవ్వలేదని ఇంటి యజమాని కైలా వెంకటరత్నరావు ఆరోపించారు. వెంకటరత్నరావు మాట్లాడుతూ 2024 జనవరిలో రెంటల్ అగ్రిమెంట్ చేసుకున్నారు. సంవత్సరం వరకు అగ్రిమెంట్ చేసుకున్నారు. రెండు సంవత్సరాలుగా సరిగా అద్దె ఇవ్వడం లేదు. మానసికంగా నన్ను చాలా ఇబ్బంది పెట్టాడని అన్నారు.

ఎన్నిసార్లు ఫోన్ చేసినా సమాధానం ఇవ్వడం లేదు. ఈ ఏడాది నవంబర్లో అద్దె చెల్లిస్తాని చెప్పాడు. అది కూడా మాట తప్పాడు. ఎవరు లేని సమయంలో ఆఫీసులో సామాన్లు, ఫర్నిచర్ తీసుకెళ్ళిపోయాడు. లక్షన్నర పైగా అద్దె నాకు ఇవ్వాలి. పవన్ కళ్యాణ్ అభిమాని కాబట్టే అద్దెకు ఇచ్చాను. నా బాధ పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్లాను. పోలీస్ స్టేషన్ కి వెళ్తే నా కంప్లైంట్ స్వీకరించలేదని అన్నారు.

# వేమిరెడ్డే ఎందుకు టార్గెట్

నెల్లూరు, డిసెంబర్ 13,వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నాన్ కాంట్రవర్సీ లీడర్. మంచి బిజినెస్ మెన్ కూడా. 2018 వరకు పాలిటిక్స్‌తో సంబంధం లేని వ్యాపారవేత్తగా ఉన్న ఆయన..అందరి వాడిగా ఉంటూ వచ్చారు. 2019లో పొలిటికల్ అరంగేట్రం చేసి వైసీపీ నుంచి ఎంపీ అయ్యారు. ఆ తర్వాత జగన్‌తో విబేధించి టీడీపీ గూటికి చేరి 2024లోనూ ఎంపీగా గెలిచారు. ఎప్పుడైతే ఫ్యాన్ స్విచ్చాఫ్ చేసి..సైకిల్ ఎక్కారో అప్పటినుంచి వేమిరెడ్డి..వైసీపీకి తెగ టార్గెట్ అయిపోయారట. ఒకప్పుడు వైసీపీలో ఆయనకు సన్నిహితులుగా ఉన్న నేతలంతా ఇప్పుడు ప్రత్యర్థులు అయ్యారన్న టాక్ వినిపిస్తోంది. ఆర్థికంగా బలవంతుడగా..మంచి పేరున్న లీడర్‌గా ఉన్న వేమిరెడ్డి..సైకిల్ ఎక్కడం తమకు పెద్ద మైనస్ అయిందని వైసీపీ రగిలిపోతోందట. అందుకే నెల్లూరు జిల్లా ఫ్యాన్ పార్టీ లీడర్లే కాదు..వైసీపీ అధినేత జగన్ కూడా ఆయన్నే టార్గెట్ చేస్తున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. నెల్లూరు జిల్లాలో అంగబలం, అర్ధబలం రెండూ జతకలసి టీడీపీకి అంది వచ్చిన అస్త్రంగా మారడం వల్లే..వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వైసీపీకి టార్గెట్ అయ్యారన్న చర్చ జరుగుతోంది.ఆ మధ్య వేమిరెడ్డి రూ.400 కోట్లతో క్వార్జ్ ఫ్యాక్టరీ పెట్టి..వెయ్యి మందికి ఉపాధి కల్పించాలని అనుకున్నారు. వైసీపీ నేతలు ఆ క్వార్ట్జ్ ఫ్యాక్టరీ అనుమతులు, వ్యాపారంపై ఓ రేంజ్‌లో విమర్శలు, ఆరోపణలు చేశారు. దీంతో మంచి చేద్దామని..సొంత డబ్బుతో సేవ చేద్దామని ముందుకొస్తే తనపైనే అసత్య ప్రచారాలు చేస్తున్నారని హర్ట్ అయిపోయారాయన. తనకు అవినీతి చేయాల్సిన అవసరం లేదంటూ..క్వార్జ్ ఫ్యాక్టరీ ప్రతిపాదనను వెనక్కి తీసుకున్నారు. మాటలు పడలేకే క్వార్జ్ బిజినెస్‌ను ఆపేస్తున్నట్లు అప్పట్లోనే ప్రకటించేశారు. ఆ ఇష్యూ తర్వాత సమయం, సందర్భం దొరికిన ప్రతీసారి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో పాటు ఆయన సతీమణి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని టార్గెట్ చేస్తూనే ఉన్నారు వైసీపీ నేతలు. ఆ మధ్య వైసీపీ మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్‌రెడ్డి..వేమిరెడ్డి సతీమణి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం లేపాయి. ఏకంగా ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటి మీద దాడి జరిగింది. ఆయనపై ప్రశాంతిరెడ్డి కేసు కూడా పెట్టారు. ప్రసన్నకుమార్ రెడ్డి..ప్రశాంతిరెడ్డిపై ఫిర్యాదు చేశారు. వారం రోజుల పాటు అప్పట్లో ఆ ఇష్యూ వేమిరెడ్డి దంపతుల చుట్టే తిరిగింది. తర్వాత వైసీపీ నేతల తీరుపై విమర్శలు వెల్లువెత్తాయి.ఇక ఇప్పుడు లేటెస్ట్‌గా తిరుమల కల్తీ నెయ్యి కేసులో..వైవీ సుబ్బారెడ్డి పీఏ అప్పన్న అరెస్ట్ వ్యవహారం..నెమ్మదిగా వేమిరెడ్డి వైపు మళ్లించే కుట్ర జరుగుతుందని ఆరోపిస్తోంది టీడీపీ. తిరుమల లడ్డూ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటూ పోలీసుల అదుపులో ఉన్న చిన్న అప్పన్న..ఎంపీ వేమిరెడ్డి పీఏ అంటూ జగన్ చేసిన విమర్శలు చర్చకు దారి తీశాయి. దీంతో వేమిరెడ్డే డైరెక్టుగా మీడియా ముందుకు వచ్చి..వైసీపీ అధినేతకు బిగ్ సవాల్ చేశారు. ఫస్ట్ టైమ్ జగన్ మీద డైరెక్ట్ అటాక్ చేసిన వేమిరెడ్డి..తన మనసు రగిలిపోతోందని..అందుకే..జగన్‌పై కామెంట్లు చేయాల్సి వస్తోందని చెప్పుకొచ్చారు. చిన్న అప్పన్నకు తాను డబ్బులు ఇచ్చిన మాట వాస్తవమేనని వేమిరెడ్డి.. అప్పన్న కుటుంబం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉంటే సాయం చేశానన్నారు. సేవాభావంతోనే అప్పన్న కుటుంబానికి రూ.50 వేలు ఇచ్చినట్లు చెప్పారు. తానేదో తప్పు చేసినట్టు జగన్ మాట్లాడారని మండిపడ్డ వేమిరెడ్డి..తనపై చేసిన ఆరోపణలపై దేవుడి ముందు ప్రమాణం చేయాలంటూ సవాల్ చేశారు.వైసీపీని వీడినప్పటి నుంచి వేమిరెడ్డి దంపతులు ఇద్దరూ రాజకీయంగా ఒడిదుడుకులు ఎదుర్కొన్నా..నిలదొక్కుకుంటున్నారన్న చర్చ జరుగుతోంది. ఇటు తమ నియోజకవర్గాల్లోనూ..అటు ప్రజల్లోనూ వారి గ్రాఫ్ పెరుగుతోందే తప్ప..ఎక్కడా మైనస్ కావడం లేదంటూ ప్రత్యర్థులు అసూయ పడుతున్నారట. స్వయంగా చేస్తున్న సాయాలు కొన్నయితే..రాజకీయ నాయకులుగా పనులు కూడా వారి ఇమేజ్‌ను అంతకంతకు పెంచుతున్నాయట. అంతేకాదు..ప్రత్యర్థులు చేస్తున్న పాలిటిక్స్ కూడా వారికే రివర్స్ అవుతున్నాయని అంటున్నారు. అప్పుడు ప్రసన్న కుమార్ రెడ్డి కామెంట్స్ అయినా..ఇప్పుడు జగన్ ఆరోపణలు అయినా..క్వార్జ్ ఫ్యాక్టరీ విషయంలో అయినా.. వేమిరెడ్డికే ప్లస్ పాయింట్ అయింది తప్ప..ఆయన ఇమేజ్‌కు వచ్చిన ఇబ్బందేమి లేదని తెలుగు తమ్ముళ్లు చర్చించుకుంటున్నారు. ఇలా ఇష్యూ ఏదైనా ఏడాదిన్నర కాలంలో వేమిరెడ్డి వైసీపీకి టార్గెట్ అవడం అయితే పొలిటికల్ హాట్ టాపిక్‌గా నడుస్తోంది.

# హైవే, టోల్ ప్లాజాల వద్ద నెల్లూరు పోలీసుల నాకా బంది



నెల్లూరు శుక్రవారం రాత్రి హైవే పాయింట్స్, టోల్ ప్లాజాలు, కూడళ్ళలో నాకా బంది నిర్వహించి, విస్తృతంగా నెల్లూరు పోలీసులు తనిఖీ చేపట్టారు.

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా, వాహనాల తనిఖీని తీవ్రతరం చేసి, గాంజా సేవించడం, నిల్వ, అమ్మకాలు, రౌడీయిజం, దౌర్జన్యాలు, దోపిడీ, దొంగతనాల నిర్మూలించాలని, అసాంఘీక కార్యకలాపాలు అడ్డుకట్ట వేయుటకు నాకా బంది నిర్వహించారు.ఈ తనిఖీల్లో పదిహేను ఒపెన్ డ్రింకింగ్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ 34 కేసులు, ఓవర్ స్పీట్/రాష్ డ్రైవింగ్-5 కేసులు, మూడు వాహనాలు సీజ్ చేసారు.

# 12 ప్యాకేజీలుగా అమరావతి రింగ్ రోడ్డు

గుంటూరు, డిసెంబర్ 13, ఏపీ రాజధాని అమరావతికి మణిహారంగా భావిస్తున్న అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణంపై మరో అప్ డేట్ వచ్చింది. అమరావతి ఓఆర్ఆర్ ఐదు జిల్లాల పరిధిలో నిర్మిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయా జిల్లాల 3ఏ వివరాలకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ఆమోదం తెలిపింది. ఎన్టీఆర్ జిల్లా మినహా మిగతా నాలుగు జిల్లాల 3ఏ వివరాలకు ఔఊంఎ, మంత్రిత్వ శాఖలు ఆమోదం తెలిపాయి. ఎన్టీఆర్ జిల్లా వివరాలు కూడా ఆమోదం పొందితే అభ్యంతరాలు తెలుసుకునేందుకు పత్రికా ప్రకటన జారీ చేస్తారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజధాని అమరావతి చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు కు సంబంధించి కీలక అప్ డేట్ వచ్చింది. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం ఐదు జిల్లాల పరిధిలో చేపడుతున్న సంగతి తెలిసిందే. అయితే అన్ని జిల్లాల నుంచి 3ఏ ప్రతిపాదనలు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ వద్దకు చేరాయి. దీంతో అన్ని జిల్లాలకు సంబంధించిన 3ఏ నోటిఫికేషన్ వివరాలను జాతీయ రహదారుల సంస్థ అధికారులు పోర్టల్‌లో నమోదు చేశారు. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డును గుంటూరు. కృష్ణా, ఏలూరు, పల్నాడు, ఎన్టీఆర్ జిల్లాల పరిధిలో నిర్మించనున్నారు. ఆయా జిల్లాలకు సంబంధించిన 3ఏ వివరాలు ఇప్పటికే ఢిల్లీకి చేరాయి. ఎన్టీఆర్ జిల్లా వివరాలు మినహా మిగతా నాలుగు జిల్లాల 3ఏ వివరాలకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ, రోడ్లు,ఉపరితల రవాణా మంత్రిత్వ శాఖ ఆమోదించాయి. ఈ జిల్లాల వరకూ గెజిట్ నోటిఫికేషన్ కూడా ప్రచురించారు. ఎన్టీఆర్ జిల్లా వివరాలకు కూడా ఆమోదం లభిస్తే.. అభ్యంతరాలు తెలుసుకునేందుకు పత్రికా ప్రకటన జారీ చేస్తారు. సాధారణ ప్రజలు, ఆయా సర్వే నంబర్లలో ఉన్నవారి నుంచి ఏవైనా అభ్యంతరాలు వ్యక్తమయితే.. జేసీ విచారణ జరుపుతారు. అభ్యంతరాలు లేకపోతే అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు భూసేకరణ ప్రక్రియ చేపట్టే అవకాశాలు ఉన్నాయి.మరోవైపు అమరావతి ఔటర్ రింగ్ రోడ్డును 190 కిలోమీటర్ల మేర ఆరు వరుసలుగా నిర్మించనున్నారు, ప్రాజెక్ట్ వ్యయం రూ.24,791 కోట్లుగా అధికారులు అంచనా వేశారు. ఐదు జిల్లాల పరిధిలోని 23 మండలాలలో ఉన్న 121 గ్రామాల మీదుగా అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు వెళుతోంది. అలాగే కోల్‌కతా- చెన్నై నేషనల్ హైవే నుంచి ఓఆర్ఆర్‌కి దక్షిణం, తూర్పు దిశల మధ్యలో రెండు లింక్ రోడ్లు నిర్మిస్తారు.చెన్నై- కోల్‌కతా నేషనల్ హైవేలో.. విజయవాడ బైపాస్ మొదలయ్యే కాజ వద్ద నుంచి తెనాలి వద్ద ఉన్న.. నందివెలుగు వరకు 17 కిలోమీటర్ల మేర అనుసంధాన రహదారిని నిర్మించనున్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు కోసం నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు ఇప్పటికే సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక సిద్ధం చేశారు. మొత్తం 12 ప్యాకేజీలుగా అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు.

# మళ్లీ మొదటికొచ్చిన రాజీనామాలు

ఏలూరు, డిసెంబర్ 13, ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో రాజీనామాల వ్యవహారం ఒక అంతులేని న్యాయ పోరాటంగా మారుతోంది. తమ రాజీనామాలను ఆమోదించాలంటూ పలువురు ఎమ్మెల్సీలు కోరుతుండగా, మండలి ఛైర్మన్ మోషేన్ రాజు తీసుకుంటున్న నిర్ణయాలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమవుతున్నాయి. హైకోర్టు సింగిల్ బెంచ్ గడువు విధించడంతో ఈ వివాదానికి తెరపడుతుందని భావించిన తరుణంలో, ఛైర్మన్ అనూహ్యంగా అప్పీల్ దాఖలు చేయడం ద్వారా ఈ ఎపిసోడ్‌కు కొత్త ట్విస్ట్ ఇచ్చారు. దీంతో ఇప్పట్లో రాజీనామాల ఆమోదం ఉండకపోవచ్చనే సంకేతాలు వెలువడుతున్నాయి.దాదాపు ఏడాది క్రితం ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేసిన జయమంగళ వెంకట రమణ తదితరులు, తమ లేఖలను ఛైర్మన్ ఆమోదించడం లేదని హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు సింగిల్ బెంచ్, నాలుగు వారాల్లోగా తగిన నిర్ణయం తీసుకోవాలని మండలి ఛైర్మన్‌ను ఆదేశించింది. ఈ ఆదేశాల మేరకు మోషేన్ రాజు రాజీనామా చేసిన సభ్యులను పిలిపించి, వారి వివరణ తీసుకున్నారు. దీంతో రాజీనామాల ఆమోదం లాంఛనమే అని అంతా భావించారుకానీ, ఇక్కడే అసలు కథ మొదలైంది. స్పీకర్ లేదా ఛైర్మన్ నిర్ణయాధికారాల్లో న్యాయస్థానాలు కాలపరిమితిని విధించలేవన్న వాదనతో మోషేన్ రాజు డివిజన్ బెంచ్‌లో అప్పీల్ దాఖలు చేశారు. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ ఆయన వేసిన ఈ పిటిషన్, రాజీనామాల ప్రక్రియను మళ్లీ నిలిపివేసింది. ఫిరాయింపుల చట్టం లేదా రాజీనామాల ఆమోదం విషయంలో అసెంబ్లీ స్పీకర్ లేదా మండలి ఛైర్మన్‌కు ఉండే విశేష అధికారాలుంటాయి. అయితే వాళ్లు నిర్ణయం తీసుకోకుండా నిరవధికంగా జాప్యం చేస్తుంటే న్యాయస్థానాల జోక్యం చేసుకోవడం మరో అంశం. గతంలో సుప్రీంకోర్టు నిర్ణీత గడువులోగా శాసనసభాధిపతులు నిర్ణయం తీసుకోవాలని సూచించింది. అయితే, తన పరిధిలోని అంశాల్లో కోర్టు గడువు విధించడం సరికాదన్నది ఛైర్మన్ వాదనగా కనిపిస్తోంది. ఈ సాంకేతిక అంశాన్ని అడ్డం పెట్టుకుని రాజీనామాల ఆమోదాన్ని మరింత ఆలస్యం చేయడమే వ్యూహంగా విశ్లేషకులు భావిస్తున్నారు.రాజీనామా చేసిన ఎమ్మెల్సీల పరిస్థితి ప్రస్తుతం ముందు నుయ్యి.. వెనుక గొయ్యి అన్న చందంగా మారింది. వాళ్లు రాజకీయంగా వేరే పార్టీలో చేరాలన్నా, సాంకేతికంగా ఇంకా మండలి సభ్యులుగానే కొనసాగుతుండటం వారికి ఇబ్బందికరంగా మారింది. రాజీనామా ఆమోదం పొందితే, ఖాళీ అయిన స్థానాలకు ఉప ఎన్నికలు వచ్చే అవకాశం ఉంటుంది. కానీ, ఈ జాప్యం వల్ల ఆ అవకాశాలు సన్నగిల్లుతున్నాయి. కోర్టు తదుపరి విచారణను 18వ తేదీకి వాయిదా వేసింది. అక్కడ కూడా వెంటనే తీర్పు రాకపోతే, ఈ వ్యవహారం నెలల తరబడి సాగే అవకాశం ఉంది.మండలిలో ప్రస్తుతం ఉన్న బలాబలాలు, భవిష్యత్తులో జరగబోయే మార్పులను దృష్టిలో ఉంచుకునే ఈ జాప్యం జరుగుతోందనే వాదన బలంగా వినిపిస్తోంది. రాజీనామాలను వెంటనే ఆమోదిస్తే, అధికార కూటమికి రాజకీయంగా మైలేజ్ దక్కే అవకాశం ఉంది. అందుకే, న్యాయపరమైన చిక్కులను చూపిస్తూ, ఈ ప్రక్రియను సాధ్యమైనంత వరకు సాగదీయడమే వైసీపీ వ్యూహంగా కనిపిస్తోంది.మొత్తానికి, హైకోర్టు సింగిల్ బెంచ్ తీర్పు తర్వాత సానుకూల నిర్ణయం వస్తుందని ఆశించిన ఎమ్మెల్సీలకు, ఛైర్మన్ అప్పీల్ నిర్ణయం శరాఘాతంలా తగిలింది. ఈ వ్యవహారం న్యాయస్థానాల పరిధిలోకి వెళ్లినందున, ఇక ఇప్పట్లో తెగేలా లేదు. డివిజన్ బెంచ్ ఎలాంటి తీర్పు ఇస్తుంది? రాజీనామాలపై ఛైర్మన్ అంతిమ నిర్ణయం ఎప్పుడు తీసుకుంటారు? అన్నది తేలాలంటే మరికొంత కాలం వేచి చూడక తప్పదు. అప్పటి వరకు రాజీనామా చేసిన ఎమ్మెల్సీలకు నిరీక్షణ తప్పదు.

# పంచాయితీల్లో పట్టు నిరూపించుకున్న గులాబీ

## మూడో స్థానానికి పరిమితమైన కమలం

## ఇండిపెండెంట్ల కంటే తక్కువ స్థానాలు

హైదరాబాద్, డిసెంబర్ 13, అంత అన్నారు. ఇంత అన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ దాకా అంతా తమదే అన్నారు. ఢిల్లీలో అధికారంలో ఉండి..రాష్ట్రస్థాయిలో 8 మంది ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలు, పైగా ఇద్దరు ముగ్గురు ఎమ్మెల్సీలు ఉన్నా..పంచాయతీ పోరులో మాత్రం సత్తా చాటడంలో కమలం లెక్కలు తారుమారయ్యాయట. ఫస్ట్ ఫేజ్ సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ ఒకటి అనుకుంటే రిజల్ట్ మరోలా వచ్చిందన్న టాక్ వినిపిస్తోంది. మెజారిటీ గ్రామ పంచాయతీల్లో బీజేపీ మద్దతు ఇచ్చిన సర్పంచ్ అభ్యర్థులు అసలు బరిలోనే లేకపోవడం ఆశ్చర్యానికి గురి చేసిందట.కొన్ని చోట్ల పార్టీ మద్దతు ఇచ్చిన అభ్యర్థులు పోటీలో ఉన్నా..పదుల సంఖ్యలోనే ఓట్లు రావడం కూడా చర్చకు దారితీస్తోంది. మరి కొన్నిచోట్ల బీజేపీ సానుభూతిపరులు, కార్యకర్తలు, హిందుత్వవాదుల ఓటు బ్యాంకు ఉన్నప్పటికీ నాయకత్వ లోపంతోనే సర్పంచ్ పదవులను గెలుచుకోలేకపోయామని క్యాడర్ మదనపడుతోందట. పల్లెల్లో పార్టీ బలపడేందుకు ఉపయోగపడే వార్డు మెంబర్, సర్పంచ్ ఎన్నికలను బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు అంత సీరియస్ తీసుకోలేదని అసంతృప్తితో రగిలిపోతున్నారట.మామూలుగా అయితే లోకల్ బాడీ ఎన్నికల్లో అధికార పార్టీదే అప్పర్ హ్యాండ్ ఉంటుంది. అందుకు తగ్గట్లే ఫస్ట్ ఫేజ్ సర్పంచ్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో కాంగ్రెస్ మద్దతుదారులు గెలిచినట్లు స్పష్టం అవుతోంది. అయితే సర్పంచ్ ఎన్నికలను బీఆర్ఎస్ లైట్ తీసుకున్నప్పటికీ సెకండ్ ప్లేస్ నిలవడంతో గులాబీ లీడర్లు హ్యాపీగా ఫీల్ అవుతున్నారట.లోకల్ లీడర్లు, బీఆర్ఎస్ క్యాడర్ ఫైట్ చేసి గెలిస్తేనే రెండోస్థానంలో నిలిచామని..పార్టీ పరంగా తాము సీరియస్‌గా తీసుకుని..ప్రచారం, అభ్యర్థుల ఎంపిక మిగతా విషయాలన్నింటిపై ఫోకస్ పెడితే..తమకు కూడా అధికార పార్టీతో సమానంగా ఫలితాలు వచ్చేవని లెక్కలు వేసుకుంటోందట కారు పార్టీ. కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం తామేనని ప్రజలు తీర్పు ఇచ్చారని కూడా బీఆర్ఎస్ లీడర్లు చెప్పుకోవడం ఆసక్తికరంగా మారింది. ఇక ఎటొచ్చి బీజేపీ పరిస్థితే గమ్మత్తుగా తయారైందట. కనీసం థర్డ్ ప్లేస్‌లో కూడా నిలవకపోవడం ఆ పార్టీకి మింగుడు పడటం లేదట.ఇండిపెండెంట్ల కంటే బీజేపీ గెలిచిన స్థానాలు చాలా తక్కువగా ఉండటం చర్చనీయాంశంగా మారింది. 8 మంది ఎంపీలు, 8 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో కూడా..మొదటి విడత సర్పంచ్ ఎన్నికల్లో..కమలం పార్టీ చెప్పుకోదగ్గ ఫలితాలు రాబట్ట లేకపోయిందట. తమ నియోజకవర్గాల్లో పట్టు కోసమైనా..ఎంపీలు, ఎమ్మెల్యేలు గట్టి ప్రయత్నం చేయలేదన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఏదో పోటీలో పెట్టామంటే పెట్టాం అన్నట్లుగా పెద్దగా ఫోకస్ చేయలేదట. పార్టీ సానుభూతిపరులే కొన్ని చోట్ల పట్టుబట్టి గెలిచారని..పార్టీ పరంగా, లీడర్ల పరంగా పంచాయతీ ఎన్నికలపై ప్రత్యేక వ్యూహరచన అమలు చేసిందే లేదని క్యాడర్ తీవ్ర అసంతృప్తితో ఉందట.ఇలా అయితే వచ్చే ఎన్నికల్లో ఇప్పుడు ఎంపీలు, ఎమ్మెల్యేలు కూడా మళ్లీ గెలవడం కష్టమన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారట. సర్పంచ్ ఎన్నికలనే లైట్ తీసుకుంటే.. రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలతోపాటు ఉఊఓఅ, మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ సింబల్ ఉంటుంది. అప్పుడు అధికార కాంగ్రెస్ ఎలాగూ సీరియస్‌గా తీసుకుంటుంది. ఆ పార్టీకి ఎమ్మెల్యేలు, మంత్రులు, అధికార యంత్రాంగం అంతా అడ్వాంటేజ్‌గా ఉంటుంది. ఇక బీఆర్ఎస్‌కు ఇప్పటికీ క్యాడర్ బలంగా ఉంది.ప్రతిపక్ష పాత్ర పోషించడంలో ఆ పార్టీ నేతలు కీలకంగా వ్యవహరిస్తుండటంతో..కారు పార్టీ ఎంపీటీస, జడ్పీటీసీ ఎన్నికలపై ధీమాగా ఉందట. ఇక బీజేపీ స్టేట్ చీఫ్ రామ్‌చందర్‌రావుకే రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు అతిపెద్ద సవాల్‌గా మారాయన్న టాక్ నడుస్తోంది. కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం అని ప్రూవ్ చేయాలంటే..సెకండ్ ప్లేస్‌లో అయినా నిలవకపోతే..రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అనుకున్న ఫలితాలు సాధించడం కష్టమన్న భావనలో ఉన్నారట కమలం పార్టీ కార్యకర్తలు.

## తెలంగాణకు నాలుగు కొత్త కేంద్రీయ విద్యాలయాలు

హైదరాబాద్, డిసెంబర్ 13, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్.. దేశవ్యాప్తంగా కొత్తగా 57 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ఇందులో తెలంగాణకు నాలుగు (4) కొత్త కేంద్రీయ విద్యాలయాలు మంజూరయ్యాయి. ఈ కొత్త పాఠశాలలు భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జగిత్యాల (చెల్గల్), వనపర్తి (నాగవరం) జిల్లాల్లో ఏర్పాటు కానున్నాయి. ముఖ్యంగా మారుమూల గిరిజన ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన కేంద్ర విద్యా ప్రమాణాలు అందుబాటులోకి రానున్నాయి.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశం దేశవ్యాప్తంగా పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాలలో అత్యంత ముఖ్యమైనది.. దేశవ్యాప్తంగా కొత్తగా 57 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు ఆమోదం తెలపడం. ఈ ప్రతిపాదనలో భాగంగా.. తెలంగాణ రాష్ట్రానికి నాలుగు (4) కొత్త కేంద్రీయ విద్యాలయాలను మంజూరు చేస్తూ కేంద్రం అదనపు చేయూతను అందించింది.ఈ వివరాలను కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. తెలంగాణలో ఇప్పటికే ఉన్న 35 కేంద్రీయ విద్యాలయాలకు ఈ నాలుగు కొత్త పాఠశాలలు తోడవడంతో, రాష్ట్రంలో మొత్తం కేంద్రీయ విద్యాలయాల సంఖ్య 39కి చేరుకుంది. ఈ కొత్త విద్యాలయాలు ముఖ్యంగా వెనుకబడిన, మారుమూల ప్రాంతాల విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి.

కొత్త కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు కానున్న ప్రాంతాలు, వాటి ప్రయోజనాలు ఇలా ఉన్నాయి. అందులో ఒకటి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం పరిధిలో ఉంది. ఇక్కడ కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక విద్యార్థులకు, ముఖ్యంగా వెనుకబడిన వర్గాల వారికి మెరుగైన ప్రాథమిక, సెకండరీ స్థాయి విద్య అందుబాటులోకి వస్తుంది.మరొక కేంద్రం ములుగు జిల్లా పరిధలో ఏర్పాటు. ఇది గిరిజన ప్రాంతం కావడంతో.. ఇక్కడి విద్యార్థులకు కేంద్ర విద్యా ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యమైన విద్య లభిస్తుంది. జగిత్యాల జిల్లా - చెల్గల్, వనపర్తి జిల్లా - నాగవరం శివార్ లో కూడా వీటిని ఏర్పాటు చేయనున్నారు. కేంద్రీయ విద్యాలయాల మంజూరుతో పాటు.. గత రెండు సంవత్సరాలుగా తెలంగాణలో విద్యా రంగం బలోపేతం కోసం కేంద్ర ప్రభుత్వం ఇటీవల భారీగా నిధులను కేటాయించింది.నూతన విద్యా విధానానికి అనుగుణంగా తెలంగాణలో పీఎం-శ్రీ పాఠశాలల అభివృద్ధికి కూడా కేంద్రం నిధులు మంజూరు చేయగా.. దీని ద్వారా కేంద్ర విద్యా సంస్థల విస్తరణ ద్వారా, విద్యార్థులు తమ సొంత ప్రాంతాల్లోనే మెరుగైన ఉపాధి అవకాశాలకు మార్గం సుగమం అవుతుంది. ఇవి కాకుండా.. కేంద్ర కేబినెట్ సమావేశంలో 2027 జనగణన, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పు వంటి కీలక నిర్ణయాలపై కూడా చర్చించారు.

## వైకాపా కార్పొరేటర్లను భయపెడుతున్నారు

నెల్లూరు: మాజీమంత్రి అనిల్ కుమార్ యాదవ్ మీడియాతో మాట్లాడారు. మేయర్ స్రవంతి మా పార్టీలో లేరని మా జిల్లా అధ్యక్షులు కాకాని ముందే చెప్పారు.గత కార్పొరేషన్ ఎన్నికల్లో టీడీపీ గెలిచింది సున్నా. 54 స్థానాల్లో గెలిచింది వైసీపీ. వాళ్ళని ప్రలోబ పెట్టి టిడిపి చేర్చుకుంది. అధికారంలో ఉన్న టిడిపి ఎందుకు ఆందోళన పడుతోందని అన్నారు.మా పార్టీని వీడి టిడిపి లో ఉన్న ఐదుగురు కార్పొరేటర్లు మళ్లీ వెనక్కు వచ్చారు. వారిని కూడా భయపెట్టి వెనక్కి రప్పించే ప్రయత్నాల్లో ఉన్నారు. అధికారంలో ఉండి కూడా ఎందుకు టిడిపి క్యాంప్ లకు తరలిస్తున్నారు. ఇద్దరు కార్పొరేటర్ల ను అరెస్టు చేస్ కేసు నమోదు చేశామని పోలీసులు చెప్పారు. కేసు కడితే ఎందుకు కోర్టులో హాజరు పరచలేదని ప్రశ్నించారు. పోలీసుల అదుపులో ఉన్న కార్పొరేటర్ వీడియో విడుదల చేశారు. పోలీసులు గంజాయి గ్యాంగ్ ను పెట్టుకోకుండా కార్పొరేటర్ల ను డెలివరీ చేసే ఉద్యోగం చేస్తున్నారు. మేము పోటీ చేస్తామని ఎక్కడా చెప్పలేదు.. మాకు సంఖ్యా బలం కూడా లేదు. అయినా టిడిపి బయపడి కోట్లు ఎందుకు ఖర్చు చేస్తోందని అన్నారు.

## అభివృద్ధి వైపు మావోయిస్టు ప్రాంతాలు

రాయ్ పూర్, డిసెంబర్ 13 రాజ్యాంగపై, ప్రభుత్వాలపై విశ్వాసం లేక.. దశాబ్దాలుగా నక్సలైట్లు, మావోయిస్టుల పేరుతో ప్రత్యామ్నాయ ఉద్యమాలు నడిపారు. అయితే మొదట్లో ఉద్యమ సిద్ధాంతాలు బాగానే ఉన్నాయి. ప్రజలు మద్దతు ఇచ్చారు. కానీ క్రమంగా ఉద్యమ సిద్ధాంతం దారితప్పింది. దీంతో ప్రజలు దూరమవుతూ వచ్చారు. ప్రస్తుతం సంఘ విద్రోహ శక్తులుగా మారారు. దీంతో కేంద్రం ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టుల ఏరివేత చేపట్టింది. చాలా మంది ఎన్‌కౌంటర్‌లో హతమవ్వగా, వందల మంది లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిశారు. దీంతో మావోయిస్టుల కారణంగా అభివృద్ధికి దూరంగా ఉన్న గ్రామాల్లో అభివృద్ధికి అడుగులు పడుతున్నాయి.తెలంగాణ?ఛత్తీస్‌గఢ్ సరిహద్దు గ్రామం కొండపల్లి మావోయిస్టు ప్రభావిత గ్రామం. సవంత్సరాలుగా అక్కడ అభివృద్ధి జాడలేదు. ప్రాథమిక వసతులు కూడా లేకుండా ప్రజలు జీవనం సాగిస్తున్నారు. సమస్యలతో సహవాసం చేస్తున్నారు. మావోయిస్టుల అంతంతో ఇప్పుడు ఆ గ్రామంలో అభివృద్ధి ఆశలు చిగురించాయి. చెక్కించిన మావోయిస్టుల కారణంగా అనేక సంవత్సర్లుగా పెడుతూ ఉన్న ఆటంకాలు తొలగిపోయాయి. ప్రాథమిక వసతులు లేకుండా వింత పరిస్థితుల్లో జీవిస్తున్న ప్రజలకు కొత్త ఆశ కలిగింది.కొండపల్లి గ్రామానికి మొబైల్ టవర్ ఏర్పాటు కావడంతో గ్రామస్తులు సంబరాలు మొదలయ్యాయి. పలువురు దూర ప్రాంత బంధువులతో సంభాషణ జరపడం ప్రారంభించారు,

# గ్రేటర్ లోపునర్విభజన లొల్లి...




హైదరాబాద్, డిసెంబర్ 13, సినిమాలో ఏదో మ్యాప్ ముందు పెట్టుకుని ముక్కలుముక్కలు చేసి పంచుకున్న సీన్ గుర్తుస్తోంది గ్రేటర్‌లోని వార్డుల విభజన చూస్తే. ఓ ప్రాతిపదిక అంటూ లేకుండా గ్రేటర్ మ్యాప్ ముందు పెట్టుకుని గీతలు గీస్తూ వార్డుల విభజన చేశారంటూ ఆరోపణలు వస్తున్నాయి.గ్రేటర్ ని ఔటర్ రింగ్ రోడ్డు వరకు విస్తరిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో పాలన మొత్తం బల్దియా ఆధ్వర్యంలోకి వచ్చింది.వార్డుల పునర్విభజన చేసిన అధికారులు 150 నుంచి 300 వార్డులకు పెంచారు. ఈనెల 9వ తేదీ నుంచి అధికారికంగా ఏడు రోజులపాటు ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తున్నారు. అయితే వార్డుల విభజన మ్యాపులు..జనాభా లెక్కలు ఏవీ పరిగణనలోకి తీసుకోకుండా తోచినట్లు విభజన చేశారంటూ విమర్శలు వస్తున్నాయి. ఓల్డ్ సిటీలో ఎంఐఎంకు అనుకూలంగా వార్డులను విభజించారంటూ బీజేపీ ఆరోపిస్తోంది.గ్రేటర్‌లో 20 మున్సిపాలిటీలు..ఏడు కార్పొరేషన్ల విలీనం తర్వాత.గ్రేటర్ ని మూడు విభాగాలు డివైడ్ చేస్తారని టాక్ నడిచింది. కానీ అందరి అంచనాలకు విరుద్దంగా.. హైదరాబాద్ లో 150 వార్డులను 3వందలకు పెంచింది సర్కార్. అయితే వార్డుల విభజనపై రాజకీయ పార్టీలు గుర్రుగా ఉన్నాయి. వార్డుల విభజనపై ఎంఐఎం శాసనసభ్యులు, కార్పొరేటర్లు అక్బరుద్దీన్ ఓవైసీ ఆధ్వర్యంలో కమిషనర్‌తో భేటీ అయ్యారు. తమ ప్రాంతాల్లోని పలు వార్డుల విభజనపై వారు కమిషనర్‌కు లిఖితపూర్వక ఫిర్యాదులు చేశారు.వార్డ్ హద్దులు క్లియర్‌గా లేవనేది రాజకీయ పక్షాల వాదన. ప్రధానంగా సెంట్రల్ సిటీలో వార్డుల సంఖ్య కొంత పెరిగింది. ఇక విలీన కార్పొరేషన్లు, మున్సిపాలిటీలను ఒకటి రెండు వార్డులుగా మాత్రమే విభజించారు. అయితే ఇందులో జనాభాను ప్రాతిపదికగా తీసుకొని వార్డుల విభజన చేశామని అధికారులు చెబుతున్నప్పటికీ ఆ అంశంలో క్లారిటీ లేదట. మరోవైపు నాచురల్ బౌండరీస్ అనుసరించి వార్డును విభజించామని అధికారులు చెబుతున్నారు. వాటి విషయంలోనూ లోకల్ లీడర్లకు క్లారిటీ రావడం లేదు. తమ డివిజన్‌లో తమకే తెలియని నేచురల్ బౌండరీస్‌ను అధికారులు గుర్తించి పేర్కొనడంతో నోరువెళ్లబెట్టడం కార్పొరేటర్ల వంతు అవుతోందివార్డుల విభజన వైశాల్యాన్ని బట్టి చేశారా జనాభాను బట్టి చేశారా అన్నదానిపై క్లారిటీ లేదు. ఈ విషయంలో డిప్యూటీ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులకు కూడా క్లారిటీ లేకపోవడంతో..వారు కార్పొరేటర్లు, పొలిటికల్ లీడర్లు అడిగే ప్రశ్నలకు సరైన సమాధానం ఇవ్వలేకపోతున్నారట. అటు కొత్తగా వచ్చిన కమిషనర్ కూడా క్లారిటీ ఇవ్వలేక ఎవరికీ అందుబాటులోకి రావడం లేదంటున్నారు పలువురు కార్పొరేటర్లు.ఏ వార్డులో ఎంత జనాభా ఉన్నారు..? ఏ వార్డు వైశాల్యం ఎంత.? అనేది చెప్పేవారే లేరట. పైగా వార్డ్ బౌండరీలను ఈజీగా గుర్తించేలా మ్యాపులను కూడా విడుదల చేయలేదు. దాంతో డీలిమిటేషన్‌పై గందరగోళ పరిస్థితి కొనసాగుతోంది. వార్డుల బౌండరీల విషయంలో రెండు మూడుసార్లు మార్పులు చేర్పులు జరిగినట్లు టాక్. కొందరు రాజకీయ నేతల ఒత్తిడితోనే వార్డుల హద్దులను మార్చినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.ఇక పాత గ్రేటర్ పరిధిని..విలీన మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలోకి రాకుండా..బల్దియా అధికారులు జాగ్రత్త పడ్డట్లు కనిపిస్తుంది. ఉప్పల్ సర్కిల్ పరిధిలోని డివిజన్లను అదే ప్రాంతంలో పునర్విభజన చేశారు. పక్కనే ఉన్న బోడుప్పల్, ఫీర్జాదిగూడ కార్పొరేషన్ల పరిధిలో గతంలో 58 వార్డులు ఉన్నాయి. కానీ ఇప్పుడు ఫిర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలో రెండు వార్డులు..బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో రెండు వార్డులను మాత్రమే ఏర్పాటు చేశారు. అంటే అప్పటికే ఉన్న లోకల్ బాడీల పరిధిలో మాత్రమే ఈ విభజన జరిగింది తప్ప అన్నింటిని ఒక్క దగ్గరకి చేర్చి విభజించలేదన్న వాదన వినిపిస్తోంది.మరోవైపు ఇప్పటికే ఉన్న ఆరు జోన్ల పరిధిలో ఉన్న వార్డుల సంఖ్య ఎంత పెరిగింది..ఏయే వార్డు రెండు వార్డులుగా విభజన అయిందన్న అంశాలపై క్లారిటీ లేదు. ఏ వార్డులో ఎంత జనాభా ఉంది అన్న అంశంలో స్పష్టత లేకపోవడంతో బీజేపీ డీలిమిటేషన్‌ను తప్పుబడుతుంది. వార్డుల విభజన మ్యాపులు లేకపోవడంతో తమ అభ్యంతరాలను సూచనలను చెప్పేందుకు ఆస్కారం లేకుండా పోతుందనేది రాజకీయ పార్టీల వాదన. అయితే పొలిటికల్ ప్రెజర్ వల్లే అధికారులు వార్డుల మ్యాప్‌లు, బార్డర్లలో విషయంలో ఇష్టారీతిన నిర్ణయాలు తీసుకున్నారనే ప్రచారం జరుగుతోంది. డీలిమిటేషన్ గందరగోళానికి ప్రభుత్వం ఎలా ఫుల్ స్టాప్ పెడుతుందో చూడాలి మరి.

# మంత్రిపదవిపై దానం కన్ను...



హైదరాబాద్, డిసెంబర్ 13, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ రాజకీయమే వేరు. ఎక్కడ అధికారం ఉంటే ఆయన అక్కడుంటారనేది పొలిటికల్ సర్కిల్స్లో పాటు..పబ్లిక్ టాక్. ఆ చర్చకు తగ్గట్లే2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేసి గెలిచిన దానం నాగేందర్..కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టగానే కారు పార్టీకి గుడ్ బై చెప్పి హస్తం పార్టీలో చేరిపోయారు. ఆ తర్వాత లోక్సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ కూడా చేశారు దానం. కానీ పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమిపాలవ్వడంతో దానం నాగేందర్కు కాంగ్రెస్ పార్టీ పెద్దగా ప్రాధాన్యత ఇవ్వడం లేదన్న చర్చ జరుగుతూ వస్తోంది. ఇదే సమయంలో పార్టీ ఫిరాయింపులపై సుప్రీంకోర్టు సీరియస్గా రియాక్ట్ కావడంతో ఇప్పుడు స్పీకర్ కఠిన నిర్ణయం తీసుకోబోతున్నారని అంటున్నారు. మిగతవారి సంగతి ఎలా ఉన్నా దానం నాదేంగర్పై మాత్రం కచ్చితంగా అనర్హత వేటు పడుతుందన్న టాక్ వినిపిస్తోంది.పార్టీ ఫిరాయింపు ఎపిసోడ్లో దానం నాగేందర్పై అనర్హత వేటు పడితే నిబంధనల ప్రకారం..ఇమిడీయేట్గా ఆయన మళ్లీ పోటీ చేసే అవకాశం ఉండదని న్యాయ నిపుణులు చెబుతున్న మాట. అందుకే పార్టీ ఫిరాయింపులపై స్పీకర్ నిర్ణయం తీసుకునేలోపే దానంతో రాజీనామా చేయిస్తారన్న చర్చ జరిగింది. కానీ కాంగ్రెస్ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకోకపోవడంతో దానంలో టెన్షన్ మొదలైందట. అనర్హత వేటు నుంచి తప్పించుకోవడానికి ఎమ్మెల్యే పదవికి రిజైన్ చేయడానికి రెడీ అంటూ ఆయనే స్వయంగా లీకులు ఇచ్చారు. ఆ తర్వాత ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలని పార్టీ పెద్దల దగ్గర ప్రతిపాదన పెడుతున్నట్టు ప్రచారం చేశారు.ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పోటీ చేయడానికి రెడీ అంటూ స్టేట్మెంట్లు ఇచ్చేశారు. అందుకు అనుగుణంగా తనదైన స్టైల్లో ఢిల్లీ లెవల్లో ప్రయత్నాలు చేశారు దానం. తనకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడంతో పాటు మంత్రివర్గంలో చోటు కల్పించాలని అధిష్టానం పెద్దల దగ్గర పైరవీ చేసినా అక్కడ పెద్దగా సానుకూల స్పందన రాలేదట. దీంతో తన చేత రాజీనామా చేయిస్తారా, లేదంటే అనర్హత వేటు పడుతుందా అర్థం కాక తీవ్ర ఆందోళన చెందుతున్నారట దానం నాగేందర్.కాంగ్రెస్ పార్టీలోకి వస్తే తాను ఏదనుకుంటే అది చేయవచ్చని ఎంతో ఆశపడ్డ దానం నాగేందర్కు..హస్తం గూటికి చేరాక ఆగమాగం జగన్నాథం అన్నట్లు ఉందట పరిస్థితి. అధికార కాంగ్రెస్లో చేరి అధికారం చెలాయిద్దాం, అనుకున్నవన్నీ చేసేసుకుందాం, మంత్రి అయిపోదాం అనుకుంటే..ఆఖరికి ఉన్న ఎమ్మెల్యే పదవి కూడా ఊడిపోయేలా ఉందే అని తెగ ఫీలైపోతున్నారట దానం. ప్రస్తుత పరిణామాలన్నింటినీ పరిశీలించాక ఆయన బాగా ఢీలా పడిపోయారన్న టాక్ వినిపిస్తోంది. చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేసిన దానం..ఏదీ వర్కౌట్ కాలేదని.. ఇప్పుడు సైలెంట్గా పార్టీ ఏం చెప్తే అది చేస్తానని..అధిష్టానం నిర్ణయమే ఫైనల్ అంటూ చెప్పుకొస్తున్నారట.అంతే కాదు రాజీనామా విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ఎలాంటి నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటానని చెప్పేశారు. ఫైనల్గా కాంగ్రెస్ పార్టీలో అప్పుడున్నట్లు కాదని..తానేదో అనుకుని బీఆర్ఎస్ను వదిలి హస్తం పార్టీలో చేరితే ఇక్కడ అంతా రివర్స్లో ఉందని వాపోతున్నారట దానం. పైగా అనర్హత విషయంలో స్పీకర్ ఏం నిర్ణయం తీసుకుంటారు, తర్వాత తన పరిస్థితి ఏంటని ఆవేదన చెందుతున్నారని రాజకీయవర్గాల్లో చర్చ జరుగుతోంది. మొత్తం మీద తాను ఒకటి తలిస్తే మరొకటి జరుగుతుండటంతో..పొలిటికల్ చౌరస్తాలో నిలబడ్డ పరిస్థితి అయిపోయిందని మధన పడుతున్నారట. ఫిరాయింపు ఎపిసోడ్లో దానంపై వేటు పడుతుందా లేక రిజైన్ చేస్తారా అనేది చూడాలి మరి.

## వివేకానంద నగర్ అయ్యప్ప గుడిలో నిత్య అన్నప్రసాదం

హైదరాబాద్ అయ్యప్ప భక్తుల కోసం నిత్య అన్నదానం తమ ఆలయంలో ఎప్పుడూ కొనసాగుతుందని అయ్యప్ప స్వామి దేవస్థానం ట్రస్ట్ చైర్మన్ వద్దేపల్లి రాజేశ్వరరావు వెల్లడించారు. కూకట్ పల్లి వివేకానంద నగర్ డివిజన్ లోని అయ్యప్ప స్వామి ఆలయం 30 ఏళ్ల క్రితం నుండే ప్రజలకు అందుబాటులో ఉందని అప్పట్లోనే వద్దేపల్లి నర్సింగరావు నేతృత్వంలో ఆలయ అభివృద్ధి జరిగిందని అన్నారు. దానిని ముందుకు తీసుకొని వెళ్లే బాధ్యత తాము తీసుకొని ఇప్పుడు అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. అయ్యప్ప మాల ధారణ చేసిన భక్తుల కోసం మధ్యాహ్నం ప్రత్యేకమైన అన్నదాన కార్యక్రమం తో పాటు సాయంత్రం అల్పాహారాన్ని కూడా అయ్యప్ప దీక్షలో ఉన్న భక్తులకు అందిస్తున్నామని అన్నారు. సుమారు రోజుకు 500 కు పైగా భక్తులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుంటున్నారని వెల్లడించారు. దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల కోసం ప్రత్యేకంగా విడిది కూడా అందుబాటులో ఉంచామని అదేవిధంగా ఆలయ అభివృద్ధిలో భాగంగా షిరిడి సాయిబాబా ఆలయం, గణనాథుడి ఆలయం, అభయాంజనేయ స్వామి ఆలయంతో పాటు నూతనంగా శివాలయాన్ని కూడా నిర్మిస్తున్నామని అన్నారు.

# గేమ్ ఛేంజర్ కానున్న 13 ప్రాజెక్టులు

హైదరాబాద్, డిసెంబర్ 13, తెలంగాణ రైజింగ్ విజన్ -2047 డాక్యుమెంట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్లోబల్ సమ్మిట్ వేదికగా ఆవిష్కరించారు. సమ్మిళత, సుస్థిర అభివృద్ధితో పాటు ప్రజల ఆశలు, ఆకాంక్షలు, అవసరాలు, సామర్థ్యాలకు అనుగుణంగా రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం 10 వ్యూహాలను ఈ విజన్ డాక్యుమెంట్‌లో పొందుపర్చారు.మూడు మూల స్తంభాలైన ఆర్థిక వృద్ధి, సమ్మిళిత అభివృద్ధి, సుస్థిర అభివృద్ధి సాయంతో తెలంగాణలో 13 గేమ్ చేంజర్ ప్రాజెక్టులను తీర్చిదిద్దడం ద్వారా 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోటీ పడడం కాకుండా ప్రపంచంలోనే ఉత్తమ నగరాలతో పోటీపడే విధంగా హైదరాబాద్ నగరాన్ని, తెలంగాణ రాష్ట్రంను తీర్చిదిద్దేందుకు గేమ్ చేంజర్ ప్రాజెక్టులను ఎంచుకున్నామని చెప్పారు.

మూడు మూలస్తంభాలివే..

? ఆర్థిక వృద్ధి : ఆవిష్కరణలు, ఉత్పాదకతల పునాదులపై జరిగే అభివృద్ధి ఆధారంగా క్యూర్-ప్యూర్-రేర్ విధానంతో మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు రూపకల్పన.

? సమ్మిళిత అభివృద్ధి : ఈ వృద్ధి ఫలాలను యువత, మహిళలు, రైతులు, అట్టడుగున ఉన్న వర్గాలు, సమాజంలో అన్ని వర్గాలకు అందించడం.

? సుస్థిర అభివృద్ధి : హరిత మార్గంలో 2047 నాటికి అన్ని రంగాల్లో సుస్థిరత.

13 గేమ్ చేంజర్ ప్రాజెక్టులివే..

? భారత్ ఫ్యూచర్ సిటీ

? మూసీ పునరుజ్జీవనం

? డ్రైపోర్టు

? డ్రైపోర్టు నుంచి కృష్ణపట్నం పోర్టు వరకు 12 లేన్ల ఎక్స్‌ప్రెస్‌వే

? బెంగళూరు, అమరావతి మీదుగా చెన్నైకు హైదరాబాద్ నుంచి బుల్లెట్ ట్రైన్ కారిడార్లు

? ఓఆర్ఆర్, ట్రిపుల్ ఆర్ మధ్యలో తయారీ రంగం అభివృద్ధి

? రీజనల్ రింగు రోడ్డు

? ఓఆర్ఆర్, ట్రిపుల్ ఆర్‌లను కలుపుతూ రేడియల్ రోడ్లు

? రీజనల్ రింగ్ రైల్వే

? వ్యవసాయ భూములకు గ్రీన్ ఎనర్జీ

? ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్స్

? గ్రీన్ ఎనర్జీ హబ్స్

? ఎలక్ట్రానిక్ వాహనాలను పెద్ద సంఖ్యలో వినియోగించడం

# సిరిసిల్లకు రామంటున్న కలెక్టర్ లు

కరీంనగర్, డిసెంబర్ 13,సిరిసిల్ల కలెక్టర్. ఈ పదం వినగానే టక్కున గుర్తుకొచ్చేది కాంట్రవర్సీ ఐఏఎస్ సందీప్ కుమార్ ఝా. ఆయన ఉన్నన్ని రోజుల్లో ఏదో ఒక రచ్చతో నిత్యం వార్తల్లో నిలిచారు. కట్ చేస్తే ఆయన ట్రాన్స్‌ఫర్ అయిపోయారు. ఆ తర్వాత సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌గా వెళ్లాలంటేనే ఐఏఎస్ అధికారులు వెనకడుగువేస్తున్నారట. ఇక్కడ విపరీతమైన రాజకీయ ఒత్తిళ్లు, కోర్టు నోటీసులు అంటూ చిక్కులు ఫేస్ చేయాల్సి వస్తుందని జంకుతున్నారట.ప్రాధాన్యం లేని పోస్ట్ అయినా ఫర్వాలేదు కానీ.. సిరిసిల్ల కలెక్టర్‌గా మాత్రం పనిచేయలేమని గుసగుసలు పెట్టుకుంటున్నారట ఐఏఎస్ అధికారులు. జిల్లా కేంద్రంగా ఉన్న సిరిసిల్ల నియోజకవర్గానికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎమ్మెల్యేగా ఉన్నారు. సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్‌గా కేకే మహేందర్‌రెడ్డి ఉండగా..పక్కనే ఉన్న వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రభుత్వ విప్‌గా కొనసాగుతున్నారు. దీంతో రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో అటు కేకే మహేందర్‌రెడ్డి, ఇటు ఆది శ్రీనివాస్ తమ మాట నెగ్గించుకునే ప్రయత్నం చేస్తున్నారట. ఈ క్రమంలో గత కలెక్టర్ ఆ ఇద్దరి నేతల మధ్య నలిగిపోయారన్న టాక్ ఉంది.సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన సందీప్ కుమార్ ఝా..కాంట్రవర్సీ ఆఫీసర్‌గా వార్తల్లో ఎక్కడానికి లోకల్ పాలిటిక్సే కారణమట. ముందుగా కేకే మహేందర్‌రెడ్డి చెప్పినట్లుగా పనిచేసి సందీప్‌కుమార్ ఝా బీఆర్ఎస్‌కు టార్గెట్ అయ్యారట. లాస్ట్‌కు కేటీఆర్ ఫోటోతో పెట్టుకున్న టీ స్టాల్‌ను తీయించి విమర్శల పాలయ్యారు సందీప్‌కుమార్ ఝా. దీంతో ఓ దశలో కేటీఆర్..ఆయన కలెక్టర్ కాదు, కాంగ్రెస్ కార్యకర్త అని..కాంగ్రెస్ కండువా వేసుకుని కుర్చీలో కూర్చోండని విమర్శించారు.ఆ తర్వాత అధికార పార్టీ విప్ ఆది శ్రీనివాస్‌కు ప్రోటోకాల్ పాటించకుండా..చివరకు కేకే మహేందర్, ఆది శ్రీనివాస్ ఎవరి మాట లెక్క చేయకుండా పనిచేసుకుంటూ వెళ్లిపోయారట. దీంతో ఆయనను సిరిసిల్ల నుంచి ట్రాన్స్‌ఫర్ చేశారన్న ప్రచారం ఉంది. అందుకే ఇప్పుడు సిరిసిల్ల కలెక్టర్‌గా ఎవరు వెళ్లాలన్నా..ఇద్దరు అధికార పార్టీ నేతలు..ప్రధాన ప్రతిపక్ష పార్టీ కీలక నేత మధ్య నలిగిపోవాల్సి వస్తుందని టెన్షన్ పడుతున్నారట. పైగా కోర్టు నోటీసులు..భూ పరిహారాలు అంటూ తలనొప్పులు ఉంటాయని సిరిసిల్ల కలెక్టర్‌గా పోస్టింగ్ అంటేనే వెనకడుగు వేస్తున్నారట.సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌గా విధుల్లో చేరిన హరిత నెల రోజుల్లోపే దీర్ఘకాలిక సెలవుల్లో వెళ్లారు. జిల్లా తొలి మహిళా కలెక్టర్‌గా హరిత సెప్టెంబర్ 29న బాధ్యతలు స్వీకరించగా..అక్టోబరు 22న లాంగ్‌లీవ్‌పై వెళ్లారు. జిల్లా అదనపు కలెక్టర్‌గా విధుల్లో చేరిన గరీమా అగర్వాల్ ఇంచార్జ్ కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అయితే కలెక్టర్‌గా వచ్చి చార్జ్ తీసుకున్న నెల రోజుల వ్యవధిలోనే హరిత లీవ్‌లో వెళ్లడంపై రకరకాల చర్చ జరుగుతోంది. పేరుకు చైల్డ్‌కేర్ లీవ్‌పై వెళ్లినా..అసలు విషయం మాత్రం వేరే ఉందని అధికారికవర్గాలు అంటున్నాయి.ఛార్జ్ తీసుకున్న రోజుల వ్యవధిలోనే హైకోర్టు నుంచి పిలుపు రావడంతో బాగా ఆమె ఇబ్బందికరంగా ఫీల్ అయ్యారట. అటు అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు, ఇటు ప్రతిపక్ష బీఆర్ఎస్ నుంచి ప్రెజర్‌తో ఏంచేయాలో తెలియక లీవ్‌లో వెళ్లిపోయారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. అంతే కాకుండా స్పెషల్ సెక్రటరీ క్యాడర్‌లో ఉన్న తనను తిరిగి జిల్లా కలెక్టర్‌గా పంపించడంపై కూడా ఐఏఎస్ హరిత అసంతృప్తిగా ఉండటం కూడా ఓ కారణమంటున్నారు.వాస్తవానికి లీవ్‌లో ఉన్న కలెక్టర్ హరిత ఈ నెల 24న రీజాయిన్ అవ్వాల్సి ఉంది. కానీ మరోసారి సెలవు పొడిగింపు కోసం దరఖాస్తు చేసుకోవడంతో మరో 20 రోజులు ఎక్స్‌టెండ్ అయింది. డిసెంబర్ 12 వరకు ఇంచార్జ్ కలెక్టర్‌గా విధుల్లో ఉంటారు గరిమా అగర్వాల్. పంచాయతీ ఎన్నికలు జరుగుతున్న క్రమంలో ఐఏఎస్‌ల బదిలీలు జరిగే అవకాశాలు లేకపోవడంతో సిరిసిల్ల కలెక్టర్ సెలవుల తర్వాత విధుల్లోకి వస్తారా.? లేక మరోసారి లీవ్ పొడిగింపు కోరతారా అనేది ఉత్కంఠ రేపుతోంది. ఒకవేళ హరిత సిరిసిల్ల కలెక్టర్‌గా కొనసాగడానికి ఆసక్తి చూపకపోతే..ప్రస్తుతం సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ కలెక్టర్‌గా ఉన్న గరిమా అగర్వాల్‌కే పూర్తిస్థాయి బాధ్యతలు ఇస్తారనే ప్రచారం జరుగుతోంది.

# లోకాయుక్త కోసం అన్నాహజారే దీక్ష



న్యూఢిల్లీ, డిసెంబర్ 13, (న్యూస్ పల్స్) సామాజిక కార్యకర్త అన్నాహజారే మరోసారి నిరాహార దీక్ష చేపట్టనున్నట్టు ప్రకటించారు. తన స్వగ్రామం మహారాష్ట్రలోని రాలేగావ్ సిద్ధిలో జనవరి 30న దీక్ష చేస్తున్నట్టు తాజాగా వెల్లడించారు. లోకాయుక్త చట్టం అమలు విషయంలో మహారాష్ట్ర సర్కారు విఫలమయ్యిందని ఆయన ఆరోపించారు. ప్రజా సంక్షేమానికి ఎంతో కీలకమైన ఈ చట్టంపై పలుసార్లు హామీలు ఇచ్చినప్పటికీ దానిని విస్మరిస్తున్నారని హజారే విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ తాను నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు అన్నాహజారే తెలిపారు. తాను చేపట్టేబోయే ఈ నిరాహార దీక్షయే చివరిది అవుతుందేమోనని ఆయన వ్యాఖ్యానించడం గమనార్హం.లోకాయుక్త చట్టం అమలు కోసం 2022లోనే అన్నా హజారే రాలేగావ్ సిద్ధిలో నిరాహార దీక్షకు దిగారు. అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న ఉద్ధవ్ ఠాక్రే ఇచ్చిన హామీతో దీక్షను విరమించారు. అనంతరం ప్రభుత్వం ఓ కమిటీ ఏర్పాటుచేసి.. బిల్లును తయారుచేసింది. ఈ బిల్లును శాసనసభ ఆమోదించి, రాష్ట్రపతి ఆమోదం కోసం పంపింది. చట్టం విషయంలో ఎటువంటి పురోగతి లేకపోవడంతో క్షేత్రస్థాయిలో అమలు కాలేదని అన్నాహజారే మండిపడ్డారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌కు తాను ఏడుసార్లు లేఖలు రాసినప్పటికీ ఎలాంటి స్పందనా రాలేదన్నారు. అందుకే నిరాహార దీక్ష చేయాలని నిర్ణయించుకున్నట్టు స్పష్టం చేశారు. ఏళ్లు గడుస్తున్నా లోకాయుక్త చట్టాన్ని క్షేత్రస్థాయిలో ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదో తెలియట్లేదని ఆయన విమర్శించారు.కాగా, 2011లో జన లోక్‌పాల్‌పై అన్నాహజారే చేపట్టిన ఉద్యమం దేశవ్యాప్తంగా విస్తరించి.. కేంద్రంలోని నాటి యూపీయే ప్రభుత్వం లోక్‌పాల్ చట్టాన్ని తీసుకొచ్చింది. అవినీతి వ్యతిరేక ఉద్యమాన్నిఢిల్లీ రామ్‌లీలా మైదానంలో మొదలుపెట్టిన సంగతి తెలిసిందే. కాలాంతరంలో జన్ లోక్ పాల్ కోసం పట్టుబట్టిన హజారే.. తన ఉద్యమాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు. ఇక, 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకత్వంలోని యూపీయే దారుణ ఓటమికి ఈ ఉద్యమం కూడా ఓ కారణం. బేజేపీ మ్యానిఫెస్టోలో సమర్థ లోక్ పాల్ కోసం హామీ ఇచ్చింది. కానీ, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆచరణలో ఒరగబెట్టింది ఏమీ లేదని హజారా విమర్శించారు.

## శ్రీవారిని దర్శించుకున్న తలైవా

తిరుమల సూపర్ స్టార్ రజనీకాంత్ కుటుంబ సమేతంగా శనివారం శ్రీవారిని దర్శించుకున్నారు ముందుగా ఆయనకు రిసెప్షన్ అధికారి భాస్కర్ స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు . దర్శనం అనంతరం ఆలయ రంగనాయక మండపంలో వేద పండితులు ఆశీర్వచనం ఇవ్వగా అదనపు ఈవో వెంకయ్య చౌదరి శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. తలైవా రజనీకాంత్ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు . ఏడు పదుల వయసులోనూ ఆయన చరిష్మాకు అభిమానులు ఫీదా అవుతున్నారు . తిరుమల శ్రీవారి దర్శనం కోసం వచ్చిన ఆయనను చూసేందుకు అభిమానులు పెద్ద ఎత్తున ఆలయ మాడవీధుల్లో చేరారు తలైవా అంటూ కేకలు వేశారు

# తగ్గేది లేదంటున్న కేటీఆర్



హైదరాబాద్, డిసెంబర్ 13, రాజకీయ నాయకులు ముఖ్యంగా పదవుల్లో ఉన్నవారు జాగ్రత్తగా మాట్లాడాలి. ప్రతి విషయంలోనూ అత్యంత సెక్యూర్డ్ విధానాన్ని పాటించాలి. అలా కాకుండా ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే దానికి సంబంధించిన పరిణామాలు కూడా అదే విధంగా ఉంటాయి. పైగా ప్రజా జీవితంలో ఉన్నవారు ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొనేటప్పుడు తీవ్రమైన ఒత్తిడికి గురికావాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఇదే పరిస్థితిని తెలంగాణ మంత్రి కొండా సురేఖ ఎదుర్కొంటున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన తొలి రోజుల్లో కొండా సురేఖ సినీ నటుడు నాగార్జున కుటుంబం మీద అనుచితంగా వ్యాఖ్యలు చేశారు.. దీంతో ఆయన కోర్ట్ దాకా వెళ్లారు.. అంతేకాదు కోర్టులో నాగార్జున, ఆయన కుమారుడు నాగచైతన్య వాంగ్మూలాలు కూడా ఇచ్చారు.. తదుపరి రోజున కొండా సురేఖ మీద న్యాయస్థానం చర్యలు తీసుకునే సమయం నాటికి ఆకస్మాత్తుగా రేవంత్ రెడ్డి ఎంట్రీ ఇచ్చారు.. దీంతో నాగర్జున తన పిటిషన్ ను వెనక్కి తీసుకున్నారు. ఒక రకంగా అది కొండా సురేఖకు ఉపశమనం కలిగించింది.. దీన్ని మర్చిపోకముందే మరో కేసులో కొండా సురేఖ ఇరుక్కున్నారు.అప్పట్లో మాజీ మంత్రి కేటీఆర్ పై కొండా సురేఖ విమర్శలు చేశారు. దీంతో ఆయన కోర్టు దాకా వెళ్లారు. పరువు నష్టం కేసు దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో కోర్టు కొండా సురేఖకు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసినట్టు వార్తలు వినిపిస్తున్నాయి. దీనిపై కొండా సురేఖ మాత్రం ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదు.. తనకు కోర్టు నోటీసులు మాత్రమే దాఖలు చేసిందని.. వచ్చేనెల ఐదున తాను విచారణకు హాజరవుతానని ఆమె పేర్కొన్నారు. తనపై విమర్శలు చేసిన నేపథ్యంలో కొండా సురేఖ పై కోర్టుకు వెళ్లిన కేటీఆర్.. లీగల్ గానే చర్యలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది. నాగార్జున ఎపిసోడ్లో రంగంలోకి దిగి సెటిల్ చేసిన రేవంత్ రెడ్డి.. కేటీఆర్ వ్యవహారంలో ఏమీ చేసే పరిస్థితి లేదు. రాజకీయంగా కేటీఆర్, రేవంత్ రెడ్డి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గు మనే పరిస్థితి ఉంది. అలాంటప్పుడు కేటీఆర్ దూకుడును రేవంత్ ఎలా కట్టడి చేయగలుగుతారు? సురేఖను ఏ విధంగా కాపాడగలుగుతారు? ఇప్పుడు ఈ ప్రశ్నలకే సమాధానాలు లభించాల్సి ఉంది.

# ఇండిగో వ్యవహారం వెనుక కుట్ర...

న్యూఢిల్లీ, డిసెంబర్ 13, (న్యూస్ పల్స్) ఇండిగో సంస్థకు సంబంధించిన విమానాలు అర్ధంతరంగా ఆగిపోవడం మనదేశంలో తీవ్ర కలవరాన్ని కలిగించాయి.. వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు విమానాశ్రయాలకు పరిమిత మయ్యారు.

ఉన్నట్టుండి విమానాలు ఆగిపో వడంతో ప్రయాణికులు నరకం చేశారు.. వాస్తవానికి విమానాలు ఆగిపోవడం మన దేశ చరిత్రలో ఇదే తొలిసారి.. ప్రకృతి విపత్తులు చోటు చేసుకున్నప్పుడు.. ఇతర సంఘటనలు చోటు చేసుకున్నప్పుడు విమానాలను నిలిపివేస్తారు. కానీ ఎటువంటి కారణాలు లేకుండానే ఇండిగో సంస్థ విమానాలు ఆపివేయడం దేశవ్యాప్తంగా ఇబ్బందికరమైన వాతావరణాన్ని కలిగించింది. విమానాలు ఆగిపోవడం వెనక టర్కీ దేశం పాత్ర అనుమానాస్పదంగా కనిపిస్తోందని జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఇండిగో సంస్థకు టర్కీస్ ఎయిర్ లైన్స్ తో విస్తృతమైన కోడ్ షేర్ బాండింగ్ ఉంది. టర్కీస్ ఎయిర్లైన్స్ ను నేరుగా టర్కీ ప్రభుత్వమే నియంత్రిస్తోంది.కొన్ని సంవత్సరాలుగా భారత్, టర్కీ మధ్య అంత గొప్పగా సంబంధాలు లేవు. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్తాన్ కు టర్కీ బహిరంగ మద్దతు పలికింది. దీంతో భారతీయ కంపెనీలు టర్కీని బహిష్కరించాయి.. అంతేకాదు టర్కీ అధ్యక్షుడి కుమార్తెకు ప్రయోజనం కలిగించే సెలెబి ఏర్పోర్ట్ సర్వీసెస్ కాంట్రాక్టు ను భారత రద్దు చేసింది. అహ్మదాబాదులో ఎయిర్ ఇండియా విమానం ప్రమాదానికి గురికావడానికి ముందు మన దేశంలో టర్కీ దేశానికి చెందిన విమానాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.అహ్మదాబాద్ ప్రమాదం తర్వాత ప్రజలు సహజంగానే ఎయిర్ ఇండియా వైపు దృష్టిస్తారించారు. ఈ కుట్ర అనేక రకాలుగా మలుపులు తిరిగింది.. పుతిన్ మనదేశంలో పర్యటిస్తున్నప్పుడే పశ్చిమ దేశాలు సరికొత్త వ్యూహాలు అవలంబించాయి.. అయితే ఈ వ్యవహారం వెనుక టర్కీ మాత్రమే కాకుండా, ఇంకా చాలా దేశాలు ఉన్నాయని తెలుస్తోంది. 2020లో ట్రంప్ భారత్లో పర్యటిస్తున్నప్పుడు సిఏఏ వ్యతిరేక నిరసనలు ఎలా అయితే వ్యక్తమ య్యాయో.. పుతిన్ భారతలో పర్యటిస్తున్నప్పుడు కూడా పశ్చిమ దేశాలు అదే విధంగా అసౌకర్యానికి గురయ్యాయి.ప్రస్తుతం మన దేశంలో పెళ్లిళ్లు, ఇతర వేడుకలు విస్తృతంగా జరుగుతూ ఉంటాయి. ఈ మార్కెట్ మొత్తాన్ని స్తంభింప చేయడానికి ఈ విధమైన కుట్రలకు పాల్పడ్డారని ఆరోపణలు ఉన్నాయి. ఈ సంక్షోభానికి ఇండిగో సంస్థలో ఉన్న అంతర్గత బలహీనతలు కూడా ఒక కారణమని తెలుస్తోంది. పౌర విమానయాన శాఖ పైలెట్ ల విశ్రాంతి సమయాన్ని పెంచింది.. ఈ నిబంధనలను 2024 జనవరిలో విడుదల చేసింది. అయితే వీటిని ఇండిగో సంస్థ మాత్రం పాటించలేదు.. సొంత పైలెట్ అకాడమీ ఉన్నప్పటికీ సకాలంలో పైలెట్లను ఇండిగో సంస్థ నియమించుకోలేదు. ఇండిగో సంస్థలో గంగువాల్ కుటుంబం తమ వాటాలను నిరంతరం విక్రయించుకునే పనిలో పడింది.

అందులో వాటాలను పశ్చిమ దేశాలకు చెందిన బ్యాంకులు కొనుగోలు చేశాయి. అందువల్లే ఇటీవల విమానాలను తెలివిగా నిలిపివేశాయి.ప్రభుత్వం పైలెట్ల విశ్రాంతి సమయాన్ని.. రాత్రి కాలంలో ఆపరేషన్ల నియమాలను అత్యంత కఠిన తరం చేసింది. దీంతో రోజుకు 2300 విమానాలను నడిపే ఇండిగో సంస్థ మీద విపరీతమైన ఒత్తిడి పడింది. పైలెట్లు విమానాలు నడపడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ.. కంపెనీ కావాలనే విమానాలను నిలిపివేసిందని తెలుస్తోంది. పలువురు పైలెట్లు విజిల్ బ్లోయర్లుగా ముందుకు వచ్చి ఈ నిజాలను వెల్లడించారు.

## అనకాపల్లి సుంకరమెట్ట జంక్షన్ వద్ద రోడ్డు ప్రమాదం
## తండ్రి నడుపుతున్న ఆటో కింద పడి మృతి చెందిన కూతురు




విశాఖపట్నం అనకాపల్లి సుంకరమెట్ట జంక్షన్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. విశాఖ ఎన్ఏడీ నుండి మాకవరపాలెం అవంతి ఇంజనీరింగ్ కాలేజ్ టెట్ పరీక్ష రాసేందుకు తండ్రి ఆటోలో కూతరు వెళు తుండగా ఘటన జరిగింది. నేషనల్ హైవే లో నుంచి వెళ్లవలసిన ఆటో గూగుల్ మ్యాప్ ఆధారంగా తండ్రికి దారి తప్పేము అని చెబుతుండగా ముందు ని ఉన్న స్పీడ్ బ్రేకర్ గమనించక ఆటో ఒక్కసారిగా ఎగిరి పడడంతో సునీత (25) అక్కడికక్కడే మృతి చెందింది. తండ్రి లక్ష్మణరావుకు స్వల్ప గాయాలయ్యాయి. అనకాపల్లి పోలీసులు మృతదేహాన్ని జిల్లా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసారు.

# డీయేలు, బెనిఫిట్స్ ఇవ్వడంలేదు
# హరీష్ రావు కు గోడు వెళ్లబోసుకున్న పోలీసులు

హైదరాబాద్ మాజీ మంత్రి హరీష్ రావు శనివారం కింగ్ కోఠి ఆసుపత్రిలో ఫుడ్ పాయిజన్ అయిన విద్యార్థులను పరామర్శించడానికి వెళ్లారు. అక్కడ బందోబస్తులో ఉన్న పోలీసులు మంత్రితో తమ గోడు వెళ్లబోసుకున్నారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తమకు సరెండర్ లీవ్ డబ్బులు రావడం లేదని, పెండింగ్ డీఏ లు కూడా విడుదల చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం స్టేషన్ మెయింటెనెన్స్ కోసం ఇచ్చే అలవెన్సులు కూడా బంద్ పెట్టారని, ఏళ్ల తరబడి సేవ చేసి, రిటైర్ అయిన వారికి రావాల్సిన బెనిఫిట్స్ కూడా ఆపేశారని వాపోయారు.

# మక్తతాండలో అనుమానాస్పద మృతి
## శరీరంపై గాయాల గుర్తులు కుటుంబ సభ్యులపై అనుమానం

వికారాబాద్ జిల్లా మోమిన్ పెట్ మండలం మక్తతాండ గ్రామానికి చెందిన మెగావత్ రవి ఏ సన్నాఫ్ బిమ్లా నాయక్ అనే వ్యక్తి అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందాడు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు నేరస్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు.పోలీసుల ప్రాథమిక విచారణలో మృతుడి ముక్కు, తలతో పాటు పురుషాంగాలపై గాయాల గుర్తులు ఉన్నట్లు గుర్తించారు. ఈ ఘటన వారి ఇంట్లోనే జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. ఈ నేపథ్యంలో మృతుడి కుటుంబ సభ్యులపై అనుమానం వ్యక్తమవుతున్నట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టామని, పోస్టుమార్టం నివేదిక వచ్చిన అనంతరం మరింత స్పష్టత వస్తుందని పేర్కొన్నారు.

# రేవంత్ హయాంలో ఇంటర్ విద్యకు మహర్ధశ

హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి హయాంలోనే ఇంటర్విద్యకు మహర్దశ వచ్చిందని ఇంటర్ విద్యా జేఏసీ చైర్మన్, ప్రభుత్వ జూనియర్లెక్చరర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్పీ.మధుసూదన్రెడ్డి అన్నారు. హైదరాబాద్ఇంటర్మీడియట్విద్య విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రేండేండ్ల ప్రజా పరిపాలన పూర్తైన సందర్భంగా సీఎం రేవంత్రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత పరిపాలనలో ఇంటర్విద్యా పడకేసిందని ఎద్దేవ చేశారు. ఎప్పుడైతే రేవంత్ రెడ్డి ప్రజా పరిపాలన ప్రారంభమైందో విద్యార్థుల సంఖ్య కూడా పెరిగిందని అన్నారు. ముఖ్యంగా టీజీపీఎస్ద్వారా 13వందల మంది అధ్యాపకులను 17 ఏండ్ల తరువాత జూనియర్కళాశాలలో నూతనంగా నియమించారని తెలిపారు. ఉచిత విద్య పేరుతోటి అటు ఫీజులు వసూలు చేయలేక పది సంవత్సరాలు సతమతమైన జూనియర్కళాశాలలకు కాలేజీ రెగ్యూలర్ ఫండ్మేనేజ్మెంట్కింద విద్యార్థులకు 8వేల నుండి 20వేల వరకు నెలకు ఇచ్చేటటువంటి ఏర్పాటును సీఎం చేశారని కొనియాడారు. బ్రిటిష్కాలం నుండి అనేక సమస్యలతో సతమతమవుతున్న ప్రభుత్వ జూనియర్కళాశాలలను గుర్తించి 430 నుండి 326ను ఎన్నుకొని కళాశాల మౌళిక వసతులు, మరమ్మత్తులు నిమిత్తం 56.16 కోట్ల రూపాయలను ప్రభుత్వం విడుదల చేసిందని వెల్లడించారు. మారుతున్న కాలానికి ధీటుగా సాంకేతక పరిజ్ఞానాన్ని ఉపయోగుంచుకోవడానికి వీలుగా ప్రతీ కళాశాలలో "డిజిటలన్ఫ్రాస్ట్రక్చర్ ప్రొద్యూర్మెంట్' నిమిత్తం 34 కోట్లు కేటాయించారు. ముఖ్యమంత్రి ఇంటర్మీడియట్విద్యపై కనబరుస్తున్న చొరవను ప్రశంసిస్తూ రాబోయే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్కళాశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులందరికీ ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం, ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో బాటు విద్యాభివృద్ధికి ఎంతో తోడ్పాటు అవుతుందని పేర్కొన్నారు. విద్యమాత్రమే సమాజాభివృద్ధికి దోహదం చేస్తుందని సీఎం చిత్తశుద్ధి ఇలాగే కొనసాగితే ప్రభుత్వ ఇంటర్విద్యకు పూర్వవైభవం సంతరించుకుంటుందని తెలంగాణ ఇంటర్విద్యా జేఏసీ ఆశాభావం వ్యక్తం చేసింది.

# శృతి మించుతున్న లోకేష్ భజన

విజయవాడ, డిసెంబర్ 13, రాజకీయాల్లో భజన అనేది ఎప్పుడూ ఉంటుంది. కిందిస్థాయి నేతల నుంచి అదే పరిస్థితి. పదవులతో పాటు పనులు చేయించుకునేందుకు కొందరు అలా భజన చేస్తారు. అయితే అది స్థాయికి మించితే మాత్రం చేటు తెస్తుంది. తెలుగుదేశం పార్టీలో కూడా ఇప్పుడు అదే పరిస్థితి కనిపిస్తోంది. అన్ని రకాల కష్టాలను అధిగమించి ఈ స్థాయికి చేరుకున్నారు నారా లోకేష్. పార్టీతో పాటు ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఎంతో పరిణితి సాధిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ భావి నాయకుడిగా.. రాష్ట్ర పాలకుడిగా తన మార్కు చూపిస్తున్నారు. ఈ క్రమంలో కొందరు ఆయన దృష్టిలో పడేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. ప్రాపకం కోసం అతిగా వ్యవహరించి ఆయననే చిక్కుల్లో పెడుతున్నారు. తాజాగా దీపక్ రెడ్డి అనే టిడిపి నేత లోకేష్ ను ఇరకాటంలో పెట్టారు. ఇండిగో సంక్షోభంలో లోకేష్ పేరును బయటకు తెచ్చారు. నేషనల్ మీడియా డిబేట్లో పాల్గొని విమాన సంక్షోభాన్ని నియంత్రించేందుకు లోకేష్ కృషి చేస్తున్నారని చెప్పారు. వెంటనే దానిపై స్పందన వచ్చింది. లోకేష్ పౌర విమానయాన శాఖ మంత్రి కాదు కదా అని ప్రత్యర్థులు కౌంటర్ ఎటాక్ ప్రారంభించారు.జగన్మోహన్ రెడ్డి హయాంలో ఇలానే నేతల భజన అధికంగా ఉండేది. ఒకానొక దశలో వైవి సుబ్బారెడ్డి భార్య కూడా సాక్షాత్తు తిరుమలలో జగన్మోహన్ రెడ్డి భజన చేశారు. జగన్ చుట్టూ భజన పరులు ఉండేవారు. వారు ఆయనకు వాస్తవాలు చెప్పకుండా భజనతో గడిపేసేవారు. మొన్నటికి మొన్న మేకపాటి రాజమోహన్ రెడ్డి బాధ అదే. జగన్మోహన్ రెడ్డికి వాస్తవాలు తెలియజేయకుండా మేనేజ్ చేశారని కోటరీ పై ఆయన ఆరోపణలు చేశారు. ఒక విధంగా ఆరోపణలు కంటే వాస్తవం అదే. ఎవరైనా నిర్మాణాత్మక సలహాలు ఇస్తే సహించలేకపోయేవారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు. అయితే ఆ సంస్కృతి కింది స్థాయి వరకు చేరింది. అంతా జగన్ మానియా నడిచింది. దీంతో ఆయనకు వాస్తవాలు తెలియలేదు. అతి విశ్వాసంతో జగన్మోహన్ రెడ్డి వైఫల్యాలను గుర్తించలేకపోయారు. దాని పర్యవసానాలు 2024 ఎన్నికల్లో చవిచూశారు.లోకేష్ విషయంలో రాజకీయ ప్రత్యర్థులు ప్రతి నిమిషం నిఘాతో ఉన్నారు. ఇటువంటి సమయంలో లోకేష్ ఆడే ప్రతి మాట.. చేసే ప్రతి పని కూడా గమనిస్తుంటారు. ఆపై ఎన్ని రకాలు ముద్రవేయాలో అన్ని రకాలుగా వేస్తారు. ఆయన ను షాడో ముఖ్యమంత్రిగా చిత్రీకరిస్తున్నారు. మరో ప్రత్యామ్నాయ అధికార కేంద్రంగా చూపిస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో జరిగిన అవినీతి పై స్థాయిలో కొనసాగుతోందని ఆరోపిస్తూ కథనాలు ప్రచురిస్తున్నారు. సోషల్ మీడియాలో సైతం ప్రచారం చేస్తున్నారు. ఇటువంటి సమయంలో అతి భజన అనేది లోకేష్ భవిష్యత్తుకు ఇబ్బందికరమే. ఇది తెలుసుకోవాల్సిన అవసరం కూడా ఉంది. ఈ భజనను నియంత్రించాల్సిన పరిస్థితి కూడా కనిపిస్తోంది.



# నవ వధువు ఆత్మహత్య

హైదరాబాద్ కూకట్ పల్లి పీఎస్ పరిధిలోని మూసాపేట్ లో నవ వధువు ఆత్మహత్య చేసుకుంది. పెళ్లి అయ్యిన 5 నెలలు గడవక ముందే తనువు చాలించింది. మూసాపేట్ లోని ఆంజనేయ నగర్ లో నివాసం ఉంటున్న చందన జ్యోతి(26) ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. భార్యాభర్తల మధ్య రాత్రి జరిగిన గొడవ నేపథ్యంలో ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఘటన పైన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

## క్యూ ఆర్ కోడ్ శాలువలో తెలంగాణ వారసత్వ కట్టడాలు
## నల్ల విజయ్ క్యూఆర్ కోడ్ శాలువ సృష్టికర్త

హైదరాబాద్ గతంలో మా నాన్న అగ్గి పెట్టెలో పెట్టే చీర తయ్యార్ చేశాడు. అదే స్పూర్తితో నేను గతంలో కూడా అనేక రంగులు మారే చీర,అగ్గిపెట్టెలో పట్టే చీరను తయారు చేశానని క్యూఆర్ కోడ్ శాలువ సృష్టికర్త నల్ల విజయ్ అన్నారు. నాకు బిఆర్ఎస్ ప్రభుత్వం లో కేసీఆర్ చేతుల మీదుగా ఉగాది పురస్కారం కూడా వచ్చింది. కేసీఆర్ అభివృద్ధి చేసిన వాటిని,తెలంగాణ వారసత్వ సంపదను,దేవాలయాలను శాలువ పై క్యూఆర్ కోడ్ తో రూపొందించాలని ఆలోచన వచ్చింది. కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు,యాదాద్రి ఆలయం కూడా ఈ క్యూఆర్ లో రూపొంచడం జరిగింది. ఈ కొత్త ఆవిష్కరణలు కేసీఆర్ కు అందించాలని ఇవాళ కేటీఆర్ తో ఆవిష్కరించడం జరిగిందని అన్నారు.

కేటీఆర్ ఆవిష్కరించి మమ్ములను అభినందించడం జరిగింది క్యూఆర్ కోడ్ శాలువ ను కేసీఆర్ అందిస్తాను అని కేటీఆర్ చెప్పారిన అన్నారు.

కేటీఆర్ మాట్లాడుతూ ఎన్నో కొత్త కొత్తా ఆవిష్కరణలకు అడ్డా సిరిసిల్ల . అలాంటి సిరిసిల్లాలో నల్ల విజయ్ తెలంగాణ చరిత్ర తెలిసేలా క్యూఆర్ శాలువ ను 15రోజుల పాటు కష్టపడి రూపొందించాడు. గతంలో కూడా ఎన్నో అద్భుతాలు ఆవిష్కరించాడని అన్నారు.

## కొమురవెల్లి స్వామి కళ్యాణానికి మంత్రి పొన్నం కు ఆహ్వానం

హైదరాబాద్ కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి కళ్యాణానికి రావాల్సిందిగా మంత్రి పొన్నం ప్రభాకర్ ను కొమురవెల్లి దేవస్థాన చైర్మన్ గంగం నరసింహారెడ్డి , డైరెక్టర్లు అహ్వానించారు. ఇటీవల ఆలయ నూతన కమిటీ గా నియామకమైన చైర్మన్ గంగం నరసింహారెడ్డి రెడ్డి , డైరెక్టర్లను మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించి సత్కరించారు.

# నేడు జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం




జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఈ దినోత్సవాన్ని డిసెంబరు 14వ తేదీన నిర్వహించబడుతుంది. ఇంధనాన్ని పొదుపు చేయాల్సిన ఆవశ్యకతపై ప్రజల్లో అవగాహన కలిగించడానికి ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. 1991లో ఈ జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం ప్రారంభించబడింది. 2001వ సంవత్సరంలో భారత ప్రభుత్వ బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ ఇంధన పొదుపు చట్టాన్ని తీసుకురావడమేకాకుండా, ప్రతి సంవత్సరం జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం నిర్వహిస్తుంది. జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం సందర్భంగా సభలు, సమావేశాలు నిర్వహిస్తారు.ఇంధన పరిరక్షణ అంశంపై వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తారు.1991వ సంవత్సరం నుండి కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఈ దినోత్సవం రోజున ఇంధన పరిరక్షణకు కృషి చేసిన వివిధ పరిశ్రమలు కంపెనీలకు అనగా ఇండస్ట్రియల్ యూనిట్లకు, హోటళ్ళకు, ఆసుపత్రి భవనాలకు, కార్యాలయాలకు, షాపింగ్ మాల్ బిల్డింగులకు, జోనల్ రైల్వే, రాష్ట్ర సంబంధ ఏజెన్సీలు, మున్సిపాలిటీలు, థర్మల్ పవర్ స్టేషన్లు కు జాతీయ ఇంధన పరిరక్షణ అవార్డు అందజేస్తున్నారు.

# నేడు అంతర్జాతీయ కోతుల దినోత్సవం




అంతర్జాతీయ కోతుల దినోత్సవాన్ని ప్రతీ సంవత్సరం డిసెంబరు 14న జరుగుతుంది. మిచిగాన్ విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసించిన కేసీ సారో, ఎరిక్ మిల్లికిన్ కళాకారులు 2000 సంవత్సరంలో ఈ దినోత్సవాన్ని మొదటి సారి ప్రకటించి,దానిని ప్రపంచానికి తెలిసేలా ప్రచార వ్యాప్తికి కృషి చేసారు.ఈ కోతుల దినోత్సవాన్ని అంతర్జాతీయ కోతుల దినోత్సవం” గా కూడా పిలుస్తారు.సాధారణంగా పగటిపూట చెట్లపై నివసించే కోతులను ప్రైమేట్స్ అని పిలుస్తారు. ప్రపంచవ్యాప్తంగా, దాదాపు 260 వివిధ కోతుల జాతులు ఉన్నాయి. శాస్త్రవేత్తలు కోతులను రెండు వేర్వేరు వర్గాలుగా వర్గీకరిస్తారు: ఆసియా మరియు ఆఫ్రికాలో కనిపించే పాత ప్రపంచంలోని కోతులు మరియు అమెరికాలో కనిపించే కొత్త ప్రపంచంలోని కోతులు. కోతి పరిమాణంలో మారవచ్చు ఎందుకంటే అవి చాలా తెలివైన జంతువులుగా పరిగణించబడతాయి. అతి చిన్న సింగిల్, పిగ్మీ మార్మోసెట్, దాదాపు 5 అంగుళాల (13 సెం.మీ.) పొడవు ఉంటుంది, అయితే ఎత్తైన కోతి 3 అడుగుల (1 మీ) ఎత్తు వరకు ఉంటాయి. కోతులు అరటిపండ్లను మాత్రమే తింటాయని చాలా మంది నమ్ముతారు, కానీ అది నిజం కాదు, కోతులు సర్వభక్షకులు అంటే అవి విత్తనాల నుండి మాంసం మరియు కూరగాయలను తింటాయి. కొన్ని కోతులు బెర్రీలు, విత్తనాలు మరియు గడ్డలు తింటాయి. కొన్ని కోతులు కూడా మాంసాన్ని పక్షి గుడ్లు, చిన్న బల్లులు, సీతాకోకచిలుకలు మరియు సాలెపురుగులను తింటాయి.

## బార్ కౌన్సిల్ జమాఖర్చులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

హైదరాబాద్ రాష్ట్ర బార్ కౌన్సిల్ గత 20 ఏళ్లుగా ఆదాయ.వ్యయాలపై శ్వేతా పత్రం విడుదల చేయాలని హైకోర్టు న్యాయవాది రాపోలు భాస్కర్ డిమాండ్ చేశారు. మలక్ పేట లో ఏర్పాటు చేసిన సమావేశం లో మాట్లాడుతూ న్యాయవాదుల ఏనరోల్ మెంట్. సంక్షేమ నిధి బహిర్గతం చేయమన్నందుకు బార్ కౌన్సిల్ నోటీసులు జారీ చేయడం దారుణమని విమర్శించారు.. నోటిసులకు భయపడేది లేదని చెప్పారు. బేషరతుగా నోటీసులు వెనుకకు తీసుకోవాలని. లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు

గత ఎనిమిదేళ్లు గా బార్ కౌన్సిల్ చైర్మన్ కొనసాగడం అప్రజాస్వామికమని అన్నారు. బార్ కౌన్సిల్ ఎన్నికలు జరుపమనడం నేరమా అని ప్రశ్నించారు .నిధుల అక్రమాలు జరగక పోతేజనరల్ బాడీ సమావేశం నిర్వహించి 2014 నుంచి ఆదాయ వ్యయాలను బహిరంగ పర్చాలని డిమాండ్ చేశారు . వెబ్సైట్ పెట్టామని తప్పుడుగా ప్రకటిస్తున్నారని తెలిపారు.

## మొక్కజొన్న డబ్బుల ఎగవేతకు యత్నం ఆదుకోవాలని ప్రభుత్వానికి బాధితుడి వినతి

హైదరాబాద్ తన వద్ద మొక్కజొన్నను తీసుకుని వాటికి పూర్తి స్థాయి చెల్లింపులు చేయకపోగా. అడిగితే మాట్లాడుకుందామని పిలిచి బెదిరింపులకు పాల్పడుతున్నారని కర్ణాటక రాష్ట్రానికి చెందిన బాధితుడు రామకృష్ణ ఆరోపించారు. హైదరాబాద్ సోమాజిగూడలోని ప్రెస్ క్లబ్లో ఆయన మాట్లాడుతూ తాను కర్ణాటక రాష్ట్రంలోని పేరేసంద్రంలో రైతుల నుంచి మొక్క జొన్న కొనుగోలు చేసే వ్యాపారం చేస్తున్నట్లు తెలిపారు. ఆరాంఘర్ ప్రాంతానికి చెందిన ముగ్గురు సోదరులు తనను కలిసి పాప్కార్న్ కంపెనీ ఉందని నమ్మబలికి తన నుంచి పెద్దమొత్తంలో మొక్కజొన్నను కొనుగోలు చేశా రని తెలిపారు. కొంత డబ్బు చెల్లించి మిగతా రూ.189 కోట్లు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని చెప్పారు. ఇక్కడ పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగినా పట్టించుకోవడం లేదని.. రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు.

## రెండవ విడత సర్పంచ్ ఎన్నికలకు భద్రత ఏర్పాట్లు పూర్తి :: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

### ఎన్నికలు నిర్వహణకు 853 మంది పోలీస్ లతో పటిష్ట బందోబస్తు.

జగిత్యాల, జిల్లాలో జరుగుతున్న రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి ఆయా ప్రాంతాలకు ఎన్నికల సామగ్రి ని పటిష్ట పోలీస్ బందోబస్త్ మధ్య తరలించడం జరిగిందని ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూటు మొబైల్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.రెండవ విడతకి సంబంధించి 1276 పోలింగ్ కేంద్రాలలో 134 సర్పంచ్ ,946 వార్డ్ లకు పోలింగ్ జరుగుతుంది అని దీనికి సంబంధించి (853 ) మంది పోలీసు సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు అని అన్నారు. పటిష్ట ఎస్కార్ట్ తో పోలింగ్ సామాగ్రిని పోలింగ్ కేంద్రాలకు తరలించడం జరుగుతుంది (57) రూట్స్ లలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ , స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్ మరియు ఎస్.ఐ లతో పెట్రోలింగ్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఓటరు స్వేచ్ఛకు భంగం కలగకుండా ప్రలోభాలకు తావు లేకుండా ప్రతి ఓటరు తమ ఓటు ను స్వేచ్ఛగా వినియోగించుకునే ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు . ఓటర్లు ఎవ్వరూ కూడా సెల్ ఫోన్ లు, మందుగుండు సామాగ్రి, ఇంక్ బాటిల్స్, వాటర్ బాటిల్స్,పోలింగ్ బూతు లోనికి తీసుకువెళ్లారాదని, సెల్ఫీలు దిగడం నిషేదం అన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఎన్నికల సంఘంచే జారీ చేయబడిన నియమాలను పక్కగా అమలు చేస్తామన్నారు. ఎన్నికలు ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) అమలులో ఉందని కావున విజయోత్సవ ర్యాలీలు, సభలు, బైక్ ర్యాలీలు, డీజే లు వంటి కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అన్నారు.ఎంసీసీ అమల్లో ఉన్నందున ఆంక్షలను తప్పనిసరిగా పాటించాలని నియమాలను అతిక్రమించే ఏ చర్యనైనా సహించేది లేదని. ఉల్లంఘనలు జరిగితే వెంటనే చట్టపరమైన కేసులు నమోదు అన్నారు.

# ఇది విజన్ 2047 కాదు.. విద్యార్థుల పాలిట పాయిజన్ 2047

**యాడ్లలో తెలంగాణ రైసింగ్ .. హాస్పిటల్స్ లో విద్యార్థులు ఫాలింగ్**
**మెస్సితో ఫుట్ బాల్ ఆడేందుకు మేస్త్రి కోట్లు ఖర్చు చేస్తున్నాడు..**
**పిల్లలకు మాత్రం తిండి పెట్టడం లేదు.**
**రాహుల్ గాంధీకి ఫుట్ బాల్ మ్యాచ్ మీద ఉన్న శ్రద్ధ..**
**చనిపోతున్న రైతులు, విద్యార్థుల మీద లేదు.**
**అన్నంలో పురుగులు వస్తున్నాయని విద్యార్థులే స్వయంగా పోలీస్ స్టేషన్ కు వెళ్లి రేవంత్ సర్కార్ పై ఫిర్యాదు చేసే దుస్థితి నెలకొంది.**
**కింగ్ కోఠి ఆసుపత్రిలో విద్యార్థులను పరామర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు.**





హైదరాబాద్బాగ్ లింగంపల్లి మైనార్టీ గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురై కింగ్ కోఠి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను మాజీ మంత్రి హరీష్ రావు పరామర్శించారు. వారి వెంట బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్ ఉన్నారు. విద్యార్థులకు అందుతున్న వైద్యం గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హరీష్ రావు గారు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై, రాహుల్ గాంధీ పర్యటనపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిరోజూ ఏదో ఒక గురుకుల పాఠశాలలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు కలుషిత ఆహారం తిని ఆసుపత్రి పాలవుతున్నారు. మొన్న షామీర్ పేట్ లో బీసీ గురుకుల పాఠశాలలో అన్నంలో పురుగులు వస్తున్నాయని విద్యార్థులు ఏకంగా పోలీస్ స్టేషన్ కి వెళ్లే పరిస్థితి వచ్చింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విద్యార్థులే ఫిర్యాదు చేశారు. నిన్న మాదాపూర్ లోని చందు నాయక్ తండాలో మధ్యాహ్న భోజనం వికటించి 43 మంది పిల్లలు ఆసుపత్రిలో చేరారు. ఇప్పుడు ముషీరాబాద్ నియోజకవర్గంలో బాగ్ లింగంపల్లి మైనార్టీ గురుకులంలో కలుషిత ఆహారం తిని 90 మంది ఆసుపత్రి పాలయ్యారు.

రేవంత్ రెడ్డి విజన్ 2047 అని డబ్బా కొట్టుకుంటున్నాడు. ఇది విజన్ 2047 కాదు.. విద్యార్థుల పాలిట పాయిజన్ 2047 గా మారింది. పిల్లల పాలిట పాయిజన్ గా మారిన రేవంత్ రెడ్డి. నీకు నిజాయితీ ఉంటే గురుకులాల్లోని పిల్లలకు కడుపునిండా అన్నం పెట్టు. సుపత్రిలో చేరిన విద్యార్థులు తిరిగి మళ్లీ హాస్టల్ కి వెళ్ళము అని భయపడి చెబుతున్నారు. ప్రభుత్వ హాస్టళ్లలో పిల్లలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారు. కేసీఆర్ హయాంలో సన్నబియ్యంతో మంచి నాణ్యమైన ఆహారం విద్యార్థులకు అందేదని అన్నారు.

ఇప్పుడు దొడ్డు బియ్యం పెడుతున్నారు, అన్నం ఉడకడం లేదు, సరైన భోజనం పెట్టట్లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టీవీ యాడ్లు, పేపర్ యాడ్ల కోసం మాత్రమే తెలంగాణ రైసింగ్. వాస్తవంలో గురుకుల, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు హాస్పిటల్స్ లో ఫాలింగ్. దేంట్లో రైసింగ్? అవినీతిలో రైసింగ్. అరాచకంలో రైసింగ్. అహంకారంలో లేక కబ్జాలో రైసింగ్. 20 వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పెడుతున్నా అంటున్నావు. అప్పటివరకు పిల్లలు బతికుండేది ఎట్లా. ముఖ్యమంత్రికి కనీసం చీమ కుట్టినట్లైనా లేదు. ఏనాడు కూడా ఆసుపత్రి పాలైన విద్యార్థులను పరామర్శించలేదు. ఫుట్బాల్ ఆడడంలో ముఖ్యమంత్రి బిజీగా ఉంటాడు. మెస్సితో ఫుట్బాల్ ఆడటానికి మేస్త్రి కోట్లు ఖర్చు చేస్తున్నాడు.

5 కోట్లతో స్టేడియం కట్టించుకున్నాడు. 100 కోట్లు ఖర్చుపెట్టి ఫుట్బాల్ ఆడడం ఎందుకు రేవంత్ రెడ్డి? ఆ డబ్బుతో ఒక పూట కడుపునిండా అన్నం విద్యార్థులకు పెట్టలేవా? నీ కబ్జాలకు, నీ సోకులకు, నీ కమిషన్లకు టైం సరిపోవడం లేదు.. ఇంక నువ్వు విద్యార్థులను ఎలా పట్టించుకుంటావు. 61 సార్లు ఢిల్లీకి పోవడానికి టైం ఉంది కానీ ఆసుపత్రి పాలయిన విద్యార్థులను పరామర్శించడానికి టైం లేదా. ఆరు గ్యారెంటీలకు నాది జిమ్మేదారి అన్న రాహుల్ గాంధీ ఎటు పోయిండు? ఈరోజు రాష్ట్రంలో దాదాపు 300 మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటే రాహుల్ గాంధీ రాడు. 160 మంది ఆటో డ్రైవర్లు చనిపోతే రాడు. 116 మంది విద్యార్థులు చనిపోతే రాడు. 42% రిజర్వేషన్ కోసం బీసీలు పోరాటం చేస్తున్నా రాడు. రాష్ట్రంలో ఎన్ని సమస్యలు ఉన్నా ముఖం చాటేసి, ఈరోజు ఫుట్ బాల్ చూడడానికి వస్తున్నాడు. రాహుల్ గాంధీ ప్రత్యేక విమానంలో హైదరాబాద్కు వచ్చి రేవంత్ రెడ్డి ఆడే ఫుట్బాల్ చూసి పరవశిస్తాడంట.

కలుషిత ఆహారంతో కడుపునొప్పి భరించలేక ఏడుస్తున్న విద్యార్థుల కన్నీళ్లు చూడు రాహుల్ గాంధీ. గురుకుల పాఠశాలలో పురుగుల అన్నం తిని ఆగమైతుంటే, నీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అడిగే తెలివి, బాధ్యత లేదా. విద్యాశాఖ మంత్రిగా, ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అట్టర్ ఫ్లాఫ్ అయ్యాడు. త్రీ ట్రిలియన్ ఎకానమీ, ఫ్యూచర్ సిటీ అని గొప్పలు చెప్పడం కాదు.. ముందు హాస్టల్ పిల్లలకు పురుగులు లేని అన్నం పెట్టండని అన్నారు.

# హైదరాబాద్లో నగ్జియాన్ ఎనర్జీ యూనిట్

సోడియం-అయాన్ బ్యాటరీ కంపెనీ నగ్జియాన్ ఎనర్జీ, తన ఉత్పత్తి సదుపాయాలను విస్తరించడానికి రూ.200 కోట్లు పెట్టు బడి పెట్టనుంది. హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న ఈ సంస్థ, కోయంబత్తూరులోని తన యూనిట్లో మొబిలిటీ, ఎనర్జీ స్టోరేజ్ అప్లి కేషన్ల కోసం అధిక సామర్థ్యం గల సోడియం అయాన్ బ్యాటరీ ప్యాక్లను అభివృద్ధి చేస్తోంది. ఇప్పుడు హైదరాబాద్లో కొత్త యూనిట్ ఏర్పాటు చేస్తోంది. ఇది 2026 చివరికి సిద్ధం అవుతుందని అంచనా. తమ వినియో గదార్ల నుంచి పెరుగుతున్న డిమాండ్ను దృష్టిలో పెట్టుకుని, కొత్త యూనిట్ ఏర్పాటు చేస్తున్నట్లు సంస్థ సీఈఓ అభిషేక్ రెడ్డి తెలిపారు. అసెంబ్లీ ప్లాంట్, సెల్ తయారీ సదుపాయం ఇందులో ఉంటాయన్నారు. మనదేశంలో తొలి సారిగా సోడియం అయాన్ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ను తమ సంస్థ కోయం బత్తూరు యూనిట్లో తయారు చేసినట్లు ఆయన తెలిపారు. ఇందులో బ్యాటరీ, ఇన్వర్టర్, సోలార్ మాగ్జిమమ్ పవర్ పాయింట్ ట్రాకింగ్ (ఎంపీ పీటీ) ఉంటాయి. అన్ని రంగాల్లో విద్యుత్తు నిల్వ అవసరాలకు అనుగుణంగా ఉంటాయన్నారు. డీజిల్ జనరేటర్లకు ప్రత్యామ్నాయంగా సోడియం అయాన్ ఎనర్జీ స్టోరేజ్ ప్లాట్ఫామ్ పనిచేస్తుందన్నారు. బిల్డ్-ఇన్-బ్యాటరీలతో 3.5 కేవీ, 5 కేవీ, 10 కేవీ సామర్థ్యంతో వీటిని ఆవిష్కరించారు.

# కొడంగల్ సర్పంచులను అభినందించిన కేటీఆర్



హైదరాబాద్ సీఎం స్వంత నియోజకవర్గం కొడంగల్ లో బిఆర్ఎస్ పార్టీ బలపర్చి గెలిసిన సర్పంచ్ లను బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. గెలిచిన సర్పంచులు ఈరోజు నంది నగర్ లోని కేటీఆర్ నివాసంలో ఆయన్ని కలిశారు ఈ సందర్భంగా కొత్తగా గెలుపొందిన సర్పంచ్ లను కేటీఆర్ అభినందించారు. భవిష్యత్తు లోనూ ఇదే తరహా ఫలితాలు వస్తాయి అంటూ ఆశాభావం వ్యక్తం చేసారు.

# మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి సవాల్

**బిఆర్ఎస్ 70 గ్రామ సర్పంచులు చుయిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా**

**వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధారసింగ్ బిఆర్ఎస్ సర్పంచ్ ఎన్నికల గెలుపు పై తప్పు మాటలు అబద్ధాలు..**

**దౌర్జన్యాలు చేసింది మీరే**

**మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తాండూర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ 70 సీట్లు గెలిచాయి అని రుజువు చేస్తే తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధారసింగ్ తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి కి సవాల్ విసిరారు. గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ తాండూర్ నియోజకవర్గం లో అత్యధిక స్థానాలు వచ్చాయని తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నిర్వహించిన ప్రెస్ మీట్ కు కౌంటర్ గా శనివారం తాండూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధారాసింగ్ , తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. నరసింహ మాట్లాడుతూ తాండూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన చూసి గ్రామపంచాయతీ ఎన్నికలలో అత్యధికంగా 91 తానాలను కాంగ్రెస్ పార్టీ కైవాసం చేసిందని గుర్తు చేశారు.

కొన్ని గ్రామపంచాయతీలలో రెబల్ అభ్యర్థులు ఉండడం వల్ల తాము ప్రచారానికి వెళ్లలేమని అక్కడ కూడా మా అభ్యర్థుల గెలిచారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి 70 స్థానాలలో గ్రామపంచాయతీలు బిఆర్ఎస్ పార్టీ గెలిచాయని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. 70 స్థానాలు గెలిచి ఉంటే ఆ గ్రామ సర్పంచులతో తాండూర్లో ఏ ప్రాంతానికి వచ్చి నిరూపిస్తే తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని పైలెట్ రోహిత్ రెడ్డికి సవాల్ విసిరారు. అలాగే ఒక్క జడ్పిటిసి స్థానాలు కూడా గెలవలేరని హెచ్చరించారు.

తాండూర్ లో జరుగుతున్న ప్రస్తుత అభివృద్ధి చూసి ఓర్వలేకనే రానున్న ఎన్నికలలో తమ ఉనికి పోతుందని ఇలాంటి అబద్ధపు వాక్యాలు చేస్తున్నారని అన్నారు. తాండూర్ హైదరాబాదు రోడ్ల గ్రామాలలో జరుగుతున్న రోడ్లు గత పది సంవత్సరాలలో ఉన్న ప్రభుత్వం చేయలేదని ఇప్పుడు ఆ పనులు ప్రారంభం జరుగుతున్నాయని అన్నారు ఇకనైనా సంస్కారంతో మాట్లాడాలని హెచ్చరించారు. 100% అబద్ధాలాడే మాజీ ఎమ్మెల్యేనూటికి నూరు శాతం తాండూర్ మాజీ ఎమ్మెల్యే అబద్ధాలు ఆడుతారని తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి అన్నారు. సర్పంచ్ అభ్యర్థులు గెలిచారని అబద్ధపు వాక్యాలు చేస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థులు దొరక కాంగ్రెస్ రెబెల్ అభ్యర్థులకు మద్దతు ఇచ్చారని అన్నారు.

మనోహర్ రెడ్డి పై లేనిపోని ఆరోపణలు చేస్తే తగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోమాజీ డీపీసీ సభ్యులు పట్లోళ్ల నర్సింలు, మండల పార్టీ అధ్యక్షులు జన్నె నాగప్ప, నాయకులు అప్పూ(నయూం), లొంక నర్సింలు మార్కెట్ కమిటి డైరెక్టర్ జర్నప్ప. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుపాకుల ఆనిల్ తదితరులు ఉన్నారు.

# ఐదుగురు డ్రగ్స్ పెడ్లర్స్ అరెస్టు

## టాస్క్ ఫోర్స్ డీసీపీ వైభవ్

హైదరాబాద్ హెచ్ న్యూ టీమ్, టాస్క్ ఫోర్స్, లంగర్ హౌస్ పోలీసుల జాయింట్ ఆపరేషన్లో డ్రగ్స్ పట్టుకున్నాము. ఆపరేషన్లో అంతర్రాష్ట్ర హాష్ ఆయిల్ నిందితుడు సహా మొత్తం 5 మంది అరెస్ట్ చేసామని హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ డీసీపీ వైభవ్ అన్నారు. నిందితుల వద్ద నుంచి హాష్ ఆయిల్ 5 కిలోలు, గంజాయి 5 కిలోలు స్వాధీనం చేసుకున్నాం. డ్రగ్స్ తరలించేందుకు ఉపయోగించిన బైక్ సీజ్ చేసాం. స్వాధీనం చేసుకున్న మత్తు పదార్థాల మొత్తం విలువ 70 లక్షలు ఉంటుందని అన్నారు.

బాలాజీని అదుపులోకి తీసుకొని విచారించగా మాదాపూర్ లో వైకుంఠ రావుకు పంపించారని చెప్పారు. వైకుంఠరావు 2019 నుంచి హైదరాబాద్ లో కార్ డ్రైవర్ గా పని చేస్తున్నాడు. కుంఠ రావు ఒడిశా నుండి తక్కువ ధరకు గంజాయి, డ్రగ్స్ కొనుగోలు చేసి హైదరాబాద్ లో విక్రయిస్తున్నాడు.

మొత్తం ఈ కేసులో ఐదుగురిని అరెస్ట్ చేశాం. ఈ కేసులో డ్రగ్స్ తీసుకుంటున్న వంద మంది కన్స్యూమర్లని గుర్తించాం. వైకుంఠ రావు పై గతంలో రెండు కేసులు ఉన్నాయి.. వైకుంఠ రావు కన్స్యూమర్స్ అందరూ ఐటీ ఉద్యోగులు, విద్యార్థులే ఎక్కువగా ఉన్నారు. గుర్తించిన కన్స్యూమర్స్ అందరిని రియాబిటేషన్ సెంటర్ కు పంపించి డ్రగ్స్ భారీ నుంచి బయటికి తీసుకొస్తాం. ప్రజలకు విజ్ఞప్తి డ్రగ్స్ కు సంబంధించి సమాచారం వస్తే పోలీసులకు అందించండి. వారిపై కేసు నమోదు చేసి చదపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఐదుగురు డ్రగ్స్ పెడ్లర్స్ అరెస్టు

టాస్క్ ఫోర్స్ డీసీపీ వైభవ్

హైదరాబాద్ హెచ్ న్యూ టీమ్, టాస్క్ ఫోర్స్, లంగర్ హౌస్ పోలీసుల జాయింట్ ఆపరేషన్లో డ్రగ్స్ పట్టుకున్నాము. ఆపరేషన్లో అంతర్రాష్ట్ర హాష్ ఆయిల్ నిందితుడు సహా మొత్తం 5 మంది అరెస్ట్ చేసామని హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ డీసీపీ వైభవ్ అన్నారు. నిందితుల వద్ద నుంచి హాష్ ఆయిల్ 5 కిలోలు, గంజాయి 5 కిలోలు స్వాధీనం చేసుకున్నాం. డ్రగ్స్ తరలించేందుకు ఉపయోగించిన బైక్ సీజ్ చేసాం. స్వాధీనం చేసుకున్న మత్తు పదార్థాల మొత్తం విలువ 70 లక్షలు ఉంటుందని అన్నారు.

బాలాజీని అదుపులోకి తీసుకొని విచారించగా మాదాపూర్ లో వైకుంఠ రావుకు పంపించారని చెప్పారు. వైకుంఠరావు 2019 నుంచి హైదరాబాద్ లో కార్ డ్రైవర్ గా పని చేస్తున్నాడు. కుంఠ రావు ఒడిశా నుండి తక్కువ ధరకు గంజాయి, డ్రగ్స్ కొనుగోలు చేసి హైదరాబాద్ లో విక్రయిస్తున్నాడు.

మొత్తం ఈ కేసులో ఐదుగురిని అరెస్ట్ చేశాం. ఈ కేసులో డ్రగ్స్ తీసుకుంటున్న వంద మంది కన్స్యూమర్లని గుర్తించాం. వైకుంఠ రావు పై గతంలో రెండు కేసులు ఉన్నాయి.. వైకుంఠ రావు కన్స్యూమర్స్ అందరూ ఐటీ ఉద్యోగులు, విద్యార్థులే ఎక్కువగా ఉన్నారు. గుర్తించిన కన్స్యూమర్స్ అందరిని రియాబిటేషన్ సెంటర్ కు పంపించి డ్రగ్స్ భారీ నుంచి బయటికి తీసుకొస్తాం. ప్రజలకు విజ్ఞప్తి డ్రగ్స్ కు సంబంధించి సమాచారం వస్తే పోలీసులకు అందించండి. వారిపై కేసు నమోదు చేసి చదపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

# మోడ్రన్ స్లాటర్ హౌస్ లు రావాలి

## జీయాగూడ లో కవిత పర్యటన



హైదరాబాద్ నగరంలోని జియాగూడలో ఎమ్మెల్సీ కవిత పర్యటించారు. కవిత మాట్లాడుతూ జియాగూడ స్లాటర్ హౌస్ కు వస్తుంటే కరన్ సింగ్ రోడ్డు నుంచి ఇక్కడి వరకు రోడ్డు మీదనే మేకలు అమ్ముతున్నారు. ఇక్కడి 100 ఫీట్ల రోడ్డును దేని కోసమే తవ్వి వదిలేశారు. ఇప్పుడు ఆ వైపే రోడ్డు లేకుండా పోయింది. ఇదే రోడ్డు లో జడ్జిలు, లాయర్లు పోతుంటారు. అట్లాంటి రోడ్డు లో కూడా కనీస సౌకర్యాలు లేవు. ఓ వైపుమూసీ బఫర్ జోన్ పేద ప్రజల, ఇటు వైపేమో సరైన సౌకర్యాలు లేవని అన్నారు.

దీని మీద ప్రభుత్వం కచ్చితంగా దృష్టి పెట్టాలి. అదే విధంగా మనం హైయ్యెస్ట్ మీట్ ఈటర్స్. మన సంస్కృతి లో అది భాగం. అరె కటిక వాళ్లతో పాటు చాలా మంది అనేక కులాల వాళ్లు ఈ వ్యాపారం చేసుకుంటున్నారు. వారికి సంబంధించి మోడ్రన్ స్లాటర్ హౌస్ లు రావాల్సిన అవసరముంది. తెలంగాణ వచ్చిన తర్వాత కొన్ని మోడ్రన్ స్లాటర్ హౌస్ లు కట్టుకోవటం జరిగింది. కానీ ఏషియా బిగ్గెస్ట్ మండిలో మాత్రం స్లాటర్ హౌస్ లు కట్టుకోలేకపోయాం. దాని కోసం రూ. 56 కోట్లు సాంక్షన్ అయ్యాయంట. ఎంత ఖర్చు అయిన సరే స్లాటర్ హౌస్ లు కట్టాల్సిందే. ఇక్కడ వానాకాలం వస్తే పరిస్థితి భయంకరంగా ఉంటోంది. నేను కొన్ని వీడియోలు కూడా చూశాను. మంచి స్లాటర్ హౌస్ లు నిర్మిస్తే వ్యాపారం చేసే వాళ్లంతా కూడా మార్కెట్ లోకి వస్తారు. రోడ్ క్లియర్ అవుతోంది. మూసీ రివర్ ఫ్రంట్ అంటూ ప్రభుత్వం వరల్డ్ బ్యాంక్ నుంచి వేల కోట్ల రూపాయలు తెచ్చే ప్రయత్నం తెస్తోంది. అలా బ్యూటీఫికేషన్ ఇక్కడ జరగాలంటే మోడ్రన్ స్లాటర్ హౌస్ లు రావాలని అన్నారు.

# వికారాబాద్ మండలంలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల ఏర్పాట్లు పూర్తి

వికారాబాద్ రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా వికారాబాద్ మండలంలో ఎన్నికల సామాగ్రి పంపిణీ కార్యక్రమం సజావుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు పోలింగ్ కేంద్రాలకు అవసరమైన బ్యాలట్ పేపర్లు, బ్యాలట్ బాక్సులు, సీల్స్, ఓటర్ల జాబితాలు తదితర కీలక సామాగ్రిని సంబంధిత పోలింగ్ సిబ్బందికి అందజేశారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. పోలింగ్ సిబ్బంది తమ తమ పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామాగ్రితో బయలుదేరారు. శాంతియుతంగా, పారదర్శకంగా ఎన్నికలు జరగాలన్నదే లక్ష్యమని ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో భద్రతా చర్యలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని, ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహ ఆవిష్కరణ పనులను పరిశీలించిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

అటల్?మోదీ సుపరిపాలన బస్ యాత్రలో భాగంగా ఈ నెల 14 వ తేదీన ఉత్తరాఖండ్ సీఎం,ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ చేతులమీదుగా ఆవిష్కరణ జరగనుంది.× ఈ సందర్భంగా రేణిగుంట సమీపంలో మర్రిగుంట నేషనల్ హైవే సర్కిల్ వద్ద నూతనంగా ఏర్పాటు చేస్తున్న మాజీ ప్రధాని,భారత రత్న అటల్ బిహారీ వాజ్ పేయి కాంస్య విగ్రహావిష్కరణ పనులను తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా బీజేపీ అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, బీజేపీ నేతలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికార పార్టీ అరాచకాలను ఎదిరించి గెలిచిన విజేతలు మీరు..

**నూతన సర్పంచులకు కేటీఆర్ అభినందన**

**పోలీసుల బలప్రయోగం, కాంగ్రెస్ కుట్రలను ఛేదించి నిలిచిన బీఆర్ఎస్ సర్పంచులు**

**సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్లో బీఆర్ఎస్ ప్రభంజనం ప్రజాక్షేత్రంలో ప్రజలు గులాబీ పార్టీ వెంటే ఉన్నారనడానికి ఇదే నిదర్శనం కేటీఆర్**

**వచ్చే 10 రోజుల పాటు జిల్లాల వారీగా సర్పంచులతో భేటీ కానున్న కేటీఆర్**

రాష్ట్రంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి, అరాచకాలకు ఎదురొడ్డి నిలిచి అద్భుత విజయం సాధించిన నూతన సర్పంచులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. శనివారం హైదరాబాద్లోని నంది నగర్ నివాసంలో పలు జిల్లాల నుంచి తరలివచ్చిన నూతన సర్పంచులు కేటీఆర్ను మర్యాదపూర్వకంగా కలిశారు. వందలాదిగా తరలివచ్చిన సర్పంచులు, పార్టీ నేతలతో కేటీఆర్ నివాసం కోలాహలంగా మారింది.కాంగ్రెస్ అక్రమాలపై ప్రజా తీర్పుఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. అధికార కాంగ్రెస్ పార్టీ పోలీసులను అడ్డుపెట్టుకుని బలప్రయోగం చేసినా, ఎన్ని అక్రమాలకు పాల్పడినా ప్రజలు మాత్రం భారత రాష్ట్ర సమితి వెంటే నిలిచారని అన్నారు. మొదటి దశ సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతుదారులు భారీగా గెలవడమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజాక్షేత్రంలో గెలిచి వచ్చిన ప్రతి ఒక్కరి పోరాట పటిమను ఆయన అభినందించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గమైన కొడంగల్లో బీఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచులు పదుల సంఖ్యలో విజయం సాధించడం గమనార్హం. కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గెలిచిన సర్పంచులు కేటీఆర్ను కలిశారు. "స్వయంగా ముఖ్యమంత్రి నియోజకవర్గంలోనే ఇంత పెద్ద ఎత్తున మన సర్పంచులు గెలవడం.. కాంగ్రెస్ పాలన పట్ల ఉన్న తీవ్ర ప్రజా వ్యతిరేకతకు, బీఆర్ఎస్ పట్ల ఉన్న ప్రజా సానుకూలతకు నిదర్శనం," అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# ఈనెల 23న దీపాలంకరణ పోటీలు.



కమాన్ పూర్ ఈ నెల 23న, సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో సింగరేణి ఉద్యోగుల కుటుంబ మహిళలకు దీపాలంకరణ పోటీలు, ఆటల పోటీలు, ఉత్తమ పర్యావరణహిత గృహాలంకరణ పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఏరియా అధికార ప్రతినిధి బి.సుదర్శనం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 18 న సాయంత్రం 4:00 గంటలకు స్థానిక రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణంలోని సి.ఇ.ఆర్. క్లబ్ నందు సింగరేణి ఉద్యోగుల కుటుంబ మహిళలకు ఆటల పోటీలు, 16 న మధ్యాహ్నం 3:30 గంటలకు మహిళా ఉద్యోగులకు జి.యం. కార్యాలయ ఆవరణలో ఆటల పోటీలు, ఈ నెల 15 న మధ్యాహ్నం 3 గంటలకు సెంటినరీ కాలనీ డిస్పెన్సరీ ప్రాంగణంలో సింగరేణి ఉద్యోగుల కుటుంబాల చిన్నారులకు వెల్ బేబీ షో పోటీలు, 17 న మధ్యాహ్నం 3:00 గంటలకు స్థానిక కమ్యూనిటీహాలు నందు దీపాలంకరణ పోటీలు, 20 న ఉత్తమ పర్యావరణహిత గృహాలంకరణ (కంపెనీ క్వార్టర్లు) పోటీలను నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. వెల్ బేబీ షో పోటీలలో పాల్గొనేవారు డిస్పెన్సరీ కార్యాలయం నందు సంప్రదించి చిన్నారుల టీకాల కార్డు తో పాటు, ఉద్యోగి గుర్తింపు కార్డు అందజేసి నమోదు చేయించుకోవాలని కోరారు. ఉత్తమ పర్యావరణహిత గృహాలంకరణ పోటీలలో పాల్గొను ఉద్యోగులు ఈ నెల 19 సాయంత్రం 5 గంటలలోపు జి.యం. కార్యాలయంలోని పర్సనల్ విభాగం నందు సంప్రదించి వారి పేరు, క్వార్టర్ వివరాలతో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కోరారు. ఈ నెల 23 న ఉదయం 9 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు స్థానిక రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణం నందు నిర్వహించనున్న సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

# కృష్ణవేణి పాఠశాల విద్యార్థులకు కూరగాయల మార్కెట్ పై అవగాహన.



: గోదావరిఖనిలోని కృష్ణవేణి పాఠశాల విద్యార్థులకు కూరగాయల మార్కెట్ పై అవగాహన సదస్సు ను నిర్వహించారు. శుక్రవారం రోజున ముఖ్య అతిథులుగా మంజుల శ్రీనివాస్ రెడ్డి రిబ్బన్ కటింగ్ తో పాఠశాల ఆవరణలో విద్యార్థులకు కూరగాయల మార్కెట్ పై అవగాహన కల్పించుటకై అంగరంగ వైభవ రంగులతో కూరగాయల మార్కెట్ ను ప్రారంభించడం జరిగినది . ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని విద్యార్థులు వారి వారి ముచ్చటైన వేషాధారణలో సరసమైన ధరలకు కూరగాయలూ అమ్మడం జరిగినది. చివరిసారిగా కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు చిన్నారులతో నిర్వహించడం మా కృష్ణవేణి విద్యాసంస్థలకే సాధ్యం అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పోషకులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఇంతగా విజయవంతం చేసినటువంటి కృష్ణవేణి విద్యాసంస్థల పాఠశాల ప్రధానోపాధ్యాయులను మరియు ఉపాధ్యాయ బృందం ను అభినందించారు.

# డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం



**సనత్ నగర్ (ప్రజాబలం ప్రతినిధి నరేష్ )డిసెంబర్ 13** డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చేసి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగిస్తామని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హామీ ఇచ్చారు. శనివారం బేగంపేట డివిజన్ లోని బ్రాహ్మణ వాడిలో పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా నిత్యం రోడ్డుపై డ్రైనేజీ నీరు ప్రవహించి అటు వాహనదారులు, ఇటు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఖైరతాబాద్ పరిధిలోని ఉమా నగర్ ప్రాంతం నుండి డ్రైనేజీ నీరు బ్రాహ్మణ వాడిలోకి చేరుతుందని స్థానికులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే అక్కడి నుండే ఖైరతాబాద్ %జుజు% తో ఫోన్ లో మాట్లాడి వాటర్ వర్క్స్, ఖైరతాబాద్ జోన్ %+ఎవీజ% అధికారులు కో ఆర్డినేషన్ తో వ్యవహరించి బ్రాహ్మణ వాడిలోకి నీరు రాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైతే నూతన పైప్ లైన్ ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వెంటనే చర్యలు చేపట్టి సమస్య పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ టి. మహేశ్వరి, వాటర్ వర్క్స్ %+వీ% వినోద్, %ణ+వీ% ఆశిష్, డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, నాయకులు శ్రీహరి, నరేందర్, ఆరీఫ్, శేఖర్, అఖిల్ తదితరులు ఉన్నారు.



# తప్పిపోయిన రెండేళ్ల 'హేమంత్' ను గంటలో క్షేమంగా తల్లిదండ్రుల చెంతకు చేర్చిన బాలానగర్ పోలీసులు




**కూకట్పల్లి (ప్రజాబలం) డిసెంబర్ 13:**తప్పిపోయిన రెండేళ్ల బాలుడిని గంట వ్యవధిలోనే గుర్తించి, వాట్సాప్ గ్రూప్‌ల సహాయంతో తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించిన సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. బాలానగర్ పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించి, సాంకేతికతను ఉపయోగించుకోవడంతో బాలుడు క్షేమంగా కుటుంబం చెంతకు చేరాడు.

తప్పిపోయిన బాలుడు:

బాలానగర్ గురుమూర్తి నగర్‌కు చెందిన మహేందర్ కుమారుడు రెండేళ్ల హేమంత్ స్థానిక పిల్లలతో కలిసి ఆడుకుంటూ అడ్రస్ తెలియక తప్పిపోయాడు. బాలుడు గిరీనగర్ ప్రధాన రహదారిపై దిక్కుతోచక తిరుగుతుండగా, స్థానికులు గమనించి అనుమానంతో వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించారు. పోలీసుల తక్షణ స్పందన సమాచారం అందుకున్న వెంటనే, పెట్రోలింగ్ కార్ పోలీసులు ఖదీర్, రత్నం ఘటనా స్థలానికి చేరుకుని బాలుడిని స్టేషన్‌కు తరలించారు. అనంతరం సీఐ నర్సింహ రాజుకు సమాచారం అందించారు. పోలీసులు బాలుడి తల్లిదండ్రులను గుర్తించేందుకు వెంటనే చర్యలు చేపట్టారు. మొదట గిరీనగర్ పరిసర ప్రాంతాల్లో బాలుడి ఫోటోను పంపి ఆరా తీసినప్పటికీ ఫలితం లేకపోయింది. దీంతో, పోలీసులు వ్యూహం మార్చి, బాలుడి ఫోటోను గిరీనగర్ పరిసర ప్రాంతాల వాట్సాప్ గ్రూప్‌లలో పోస్ట్ చేసి, వివరాలు తెలిస్తే తెలియజేయమని కోరారు.

వాట్సాప్ గ్రూప్‌ల ద్వారా గుర్తింపు

తమ కుమారుడు కనిపించడం లేదని ఆందోళన చెందుతున్న తల్లిదండ్రులు, వాట్సాప్ ద్వారా ఈ సమాచారం తెలుసుకున్నారు. వారు హుటాహుటిన బాలానగర్ పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకున్నారు. పోలీసులు బాలుడిని పూర్తిగా ధ్రువీకరించుకున్న తర్వాత సంతోషంగా తల్లిదండ్రులకు అప్పగించారు. బాలుడిని కేవలం గంట వ్యవధిలో సురక్షితంగా తమకు అప్పగించిన ఇన్స్పెక్టర్ నర్సింహ రాజు నేత ృత్వంలోని పోలీసులకు హేమంత్ కుటుంబ సభ్యులు క ృతజ్ఞతలు తెలిపారు.

# హత్యాయత్నం కేసులో నలుగురి పై కేసు నమోదు, ఒకరి అరెస్ట్, రిమాండ్ కు తరలింపు.

వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే.

నిందితుల వివరాలు,

1). గోపు మధు, గ్రామం, నాగయ్య పల్లి, వేములవాడ రూరల్ మండలం.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** డిసెంబర్ 11వ తేదీన వేములవాడ రూరల్ మండలం నాగయ్య పల్లి గ్రామ సర్పంచ్ పదవికి జరిగిన ఎన్నికలలో చింతపంటి మల్లేశం సర్పంచ్ గా గెలవగా సమీప ప్రత్యర్థి గోపు మధు మరియు అతని భార్య గోపు మాలతి కూడా వార్డ్ మెంబర్ గా ఓడిపోగా ఇట్టి ఓటమికి నాగయ్య పల్లి గ్రామానికి చెందిన రోడ్డి రాజు వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనే వ్యక్తి కారణమని కక్ష పెంచుకొని అతనిని ఎలాగైనా అంతమొందించాలని, తన గ్రామ అనుచరులైన గుంటి శివ, గుంటి నగేష్ అనే వారి సహాయంతో 11వ తేదీ అర్ధరాత్రి రెండు గంటల సమయంలో రొడ్డిరాజు మరో ఇద్దరు వ్యక్తులతో కలిసి తన కారులో వేములవాడకు తన గ్రామం నుండి వెళుండగా మార్గమధ్యంలో గుంటి శివ, గుంటి నగేష్, అనేవారు కారును అడ్డగించి రోడ్డీ రాజును చంపడానికి ప్రయత్నించినారు.

ఇట్టి ఘటనలో రోడ్డి రాజు తలకు తీవ్ర గాయాలు కాగా, రాజ ఫిర్యాదు మేరకు వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ నందు గోపు మధు, గోపు మాలతి, గుంటి శివ, గుంటి నగేష్ లపై హత్యాయత్నం, ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసులు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా శుక్రవారం రోజు గోపు మధును అరెస్టు చేసి రిమాండ్ కు తరలించనైనదని ఎస్పీ తెలిపారు. డీఎస్పీ ఆధ్వర్యంలో రెండు స్పెషల్ టీంలు ఏర్పాటు చేసి పరారీలో ఉన్న నిందితులను త్వరలో పట్టుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

# వేములవాడ అయ్యప్ప స్వామి ఆలయంలో ఘనంగా ఆరట్టు మహోత్సవం.

## ఆరట్టు మహోత్సవం సందర్భంగా అయ్యప్ప స్వామి నామస్మరణతో మార్మోగిన ఆలయ ప్రాంగణం.

## ఆలయ చైర్మన్ కొండ దేవయ్య గురుస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజల నిర్వహణ.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** శనివారం రోజు ఉదయం వేములవాడ అయ్యప్ప స్వామి ఆలయంలో స్వామివారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, గణపతి హోమం, వేదమంత్రాలతో నిర్వహించడం జరిగింది.

దేవాలయంలో ఉదయ గజ గౌరీ వ్రతం మరియు ఆలయం ముందు అమ్మవార్ల ఆలయ ప్రాంగణంలో చక్రస్నానం, అభిషేకములు ఘనంగా నిర్వహించడం జరిగింది.

స్వామియే శరణమయ్యప్ప అని అయ్యప్ప భక్తుల శరణు ఘోషతో ఆలయం మారుమ్రోగింది.

మధ్యాహ్నం అయ్యప్ప స్వాములకు బిక్ష మరియు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ పూజా కార్యక్రమంలో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ. లక్ష్మీనరసింహారావు, రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామక ృష? , రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ నేలకొండ అరుణ బిరాఘవరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి, పొలాస నరేందర్, రామతీర్థపు రాజు, బింగి మహేష్, కనికరపు రాకేష్, కుమ్మరి శంకర్, చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, కట్కూరి శ్రీనివాస్, నామాల పోశెట్టి, కోయినేని బాలయ్య, చిలుక రమేష్, పుల్కం రాజు, నిన్న శెట్టి విజయ్, మారం కుమార్, నీలం శేఖర్, సిరిగిరి చందు, నరాల శేఖర్, గోలి మహేష్, బత్తుల మహేందర్ యాదవ్, అయ్యప్ప స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు యశ్వంత్, ఆలయ గురుస్వామి బొంగోని అంజయ్య, ఆర్గనైజేషన్ కమిటీ సభ్యులు కొండ కనకయ్య, నరసయ్య, కొండ లక్ష్మణ్, కొండ క ృష?, అయ్యప్ప స్వామి భక్తులు మహంకాళి శ్రీనివాస్ గౌడ్, గురు స్వామి యమహా శ్రీను, ఆర్టీసీ శ్రీను, మారం ప్రశాంత్, సత్తిపండు స్వామి, గజవాడ నాగరాజు, నాగుల నాగరాజు, కపిల శ్రీనివాస్, నూగురు మహేష్, మ్యాన సంతోష్, పిల్లి శ్రీను, ఆలయ ఆస్థాన గాయకులు మిద్దె పరుశురాం, గోపు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



# రాబోయే సమ్మక్క, సారాలమ్మ జాతరకు వేములవాడలో విస్తృత ఏర్పాట్లు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** రాబోయే సమ్మక్క-సారలమ్మ జాతరకు వేములవాడకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రాజన్న ఆలయ అధికారులు విస్త ృత ఏర్పాటు చేస్తున్నారు. రాజన్న భక్తుల సౌకర్యాన్ని ద ృష్టిలో ఉంచుకొని ఆలయ పరిసర ప్రాంతాల్లో పలు మౌలిక సదుపాయాలను సిద్ధం చేస్తున్నారు.

ఆలయ పార్కింగ్ ప్రాంతాల్లో తగిన విధంగా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసి, భక్తులు సేద తీరేందుకు




చెరువు ప్రాంతాన్ని నీటితో నింపుతున్నారు. అదేవిధంగా క్యూ లైన్ లను రంగులు సక్రమంగా ఏర్పాటు చేయడంతో పాటు, శుభ్రమైన మరుగుదొడ్ల సదుపాయాలు కల్పిస్తున్నారు.

భక్తులకు త్రాగునీరు, విశ్రాంతి మరియు భద్రతకు సంబంధించిన అన్ని ఏర్పాటు పూర్తి చేసి, జాతరను సజావుగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు చర్యలు చేపట్టారు.

వేములవాడ ఆలయ ప్రాంగణంలో ఉన్న విఐపి రోడ్డు, చెరువు ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం తొలగించే పనులను ఆలయ సిబ్బంది మరియు వేములవాడ మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో చేపట్టారు. రాబోయే రోజుల్లో సమ్మక్కబిసారలమ్మ అమ్మవార్ల జాతరకు ఆలయానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధంపై ప్రత్యేక ద ృష్టి సారించారు. చెరువు పరిసరాలు, రోడ్లు, రాజన్న ఆలయ ప్రాంగణం శుభ్రంగా ఉంచుతూ శానిటేషన్ మెరుగుపరిచే చర్యలు చేపడుతున్నారు. భక్తులు సౌకర్యంగా, శుభ్రమైన వాతావరణంలో దర్శనం చేసుకునేలా అన్ని ఏర్పాట్లు ఆలయ అధికారులు చేస్తున్నారు.

# పార్లమెంట్ పై దాడి ఘటనకు 24 ఏళ్ల

## అమర జవాన్లకు నివాళులు

హైదరాబాద్ 2001 డిసెంబర్ 13న భారత పార్లమెంట్పై జరిగిన ఉగ్రవాద దాడి 24వ వార్షికోత్సవం సందర్భంగా, విధి నిర్వహణలో తమ ప్రాణాలను అర్పించిన సిఆర్పిఎఫ్ వీర వనిత శ్రీమతి కమలేష్ కుమారి, అశోక చక్ర (మరణానంతరం) మరియు ఇతర పోలీసు అమరవీరుల అత్యున్నత త్యాగాలను ఘనంగా స్మరించుకున్నారు. తెలంగాణ మాజీ కేంద్ర సాయుధ పోలీసు బలగాల సంక్షేమ సంఘం యొక్క 2వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని, దాని ఆధ్వర్యంలో హైదరాబాద్లోని చంద్రాయణగుట్టలో ఉన్న సిఆర్పిఎఫ్ బహుళ ప్రయోజన ఫంక్షన్ హాల్లో ఒక ఘనమైన నివాళి కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి సిఆర్పిఎఫ్ (దక్షిణ మండలం) ఏడీజీ రణదీప్ సింగ్ సల్, ఐజీ (దక్షిణ మండలం) ఎ. శ్రీనివాస్ సిఆర్పిఎఫ్ (దక్షిణ సెక్టార్) ఐజీ టి. విక్రమ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ఏడీజీ రణదీప్ సింగ్ సల్ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు మరియు "దేశ భద్రత కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన వీర ఆత్మలకు మనం పడిన రుణం ఎప్పటికీ తీర్చలేనిది. వారి నిస్వార్థ సేవ యువ తరానికి స్ఫూర్తినిస్తూనే ఉంటుంది" అని పేర్కొన్నారు. దేశ సార్వభౌమత్వాన్ని మరియు సమగ్రతను కాపాడటానికి భద్రతా బలగాలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా మరియు కట్టుబడి ఉంటాయని ఆయన పునరుద్ఘాటించారు.

# వేములవాడలో దొంగనోట్ల కలకలం.




**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ పట్టణంలో దొంగ నోట్ల కలకలం రేపింది. మహిళా స్వశక్తి సంఘం గ్రూప్ లీడర్ బ్యాంకు రుణాన్ని తిరిగి చెల్లిస్తుండ గా బ్యాంకు సిబ్బంది 500 రూపాయల దొంగ నోటును గుర్తించారు. మహిళా స్వశక్తి సంఘం సభ్యుల వద్ద సేకరించిన మొత్తంలో ఈ దొంగ నోటు రావడం కలకలం రేపింది. వేములవాడ మహిళా స్వశక్తి సంఘ సభ్యులలో దొంగ నోటు రావడం ఇది మొదటిసారి కాదు అని, ఇది మూడవ సారీ. దొంగ నోటు ఎవరి వద్ద నుంచి వచ్చిందని దానిపై అధికారులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు.




దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ పరిసర ప్రాంతాలలో చిరు వ్యాపారం చేసుకునే మహిళా స్వశక్తి సంఘాల వద్ద నుండి ఈ దొంగ నోటు వచ్చినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. చిరు వ్యాపారులు భక్తులు రద్దీగా ఉండే సమయంలో ఈ దొంగ నోటు మార్పిడి జరిగినట్టు అనుమానిస్తున్నారు. చిరు వ్యాపారుల వద్ద కొనుగోలుదారులు రద్దీగా ఉన్న సమయంలో అధి దొంగ నోట, అసలు నోట అని గుర్తు పట్టడం తమకు సాధ్యం కాదని చిరు వ్యాపారులు తమ ఆవేదనను వెలుబుచ్చుచున్నారు. ఏది ఏమైనా ఆలయ పరిసరాల్లో ఉండే చిరు వ్యాపారులు, మరియు వేములవాడ పట్టణ ప్రజలు దొంగ నోట్ల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# పంట పొలాలను పరిశీలించిన శాస్త్రవేత్త డా,ఏ,నిర్మల



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 13 (ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** అందోల్ మండల పరిధిలోని కాన్సన్ పల్లి, గ్రామంలో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ విశ్వవిద్యాలయ – తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం( ఏరువాక కేంద్రం ) ఆధ్వర్యంలో, వ్యవసాయ పంట పొలాలను పరిశీలించారు, ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాస్త్రవేత్త, డాక్టర్,పి,నిర్మల, కోఆర్డినేటర్, డాక్టర్ రాహుల్ విశ్వకర్మ, రైతులకు పలు సూచనలు చేశారు, ప్రదర్శన క్షేత్రంలో భాగంగా, పుచ్చకాయ పంటలో, ఈ కార్యక్రమంలో ఉద్యానవన మేలైన యాజమాన్య పద్ధతులు, మరియు చీడపీడల యాజమాన్యం గురించి తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉద్యానవన %శ్రీ%శాస్త్రవేత్త డాక్టర్,ఎ,నిర్మల, మాట్లాడుతూ, పుచ్చులో, మొక్కలు నాటగానే, చీడపీడలు ఆశిస్తాయి కనుక, విత్తనంతో పాటు, గుళికల మందు వేయాలి, ఎకరాకు 8 కిలోల, కార్బో ఫ్యూర న్, 3% పర్సెంట్ సీజీ గుళికలను, దుక్కిలోని విత్తనంతో పాటు వేయాలని సూచించారు, ఈ కార్యక్రమంలో రైతులకు, ఇన్పుట్ డిస్ట్రిబ్యూషన్, చేయడం జరిగింది, కార్యక్రమంలో తెలంగాణ, రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్, శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ, మాట్లాడుతూ, తామర పురుగుల నివారణకు, లీటర్ నీటికి,2, మిల్లీమీటర్లు, పిచికారి చేయాలని సూచించారు, దీనివలన ఈ పురుగులు వ్యాప్తి చేసి వైరస్ తెగులు కూడా తగ్గిపోతాయని, సూచించారు, వీరితో పాటు ఈ కార్యక్రమంలో బాలకృష? వెంకటేష్, మరియు టి ఆర్ వి కే యంగ్, ప్రొఫెసర్ వైపి-1 ఆకాష్, మరియు తదితరులు పాల్గొన్నారు....

# వాహనాల తనిఖీల్లో 5.97, లక్షల నగదు స్వాధీనం



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 13 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో, కఠినంగా కొనసాగుతున్న, తనిఖీల్లో ఎఫ్ ఎస్ టి, అధికారులు, అల్లాదుర్గం మండలంలోని గడి పెద్దాపూర్ వద్ద గ్రామం బ్యాంకు ఏరియా వద్ద నిర్వహించిన, వాహనాల తనిఖీల్లో రూ, 5, లక్షల 97, వేల నగదు పట్టుబడింది, ఎఫ్ ఎస్ టి సిబ్బంది, మహేష్ కుమార్,ఏఎస్ఐ, గాలయ్య, పర్యవేక్షణలో జరిగిన తనిఖీల్లో, బీహార్ కు చెందిన, నితిన్ రోహన్ రాజ్, నగదును తీసుకెళ్తుండగా, ఆపి వివరాలు సేకరించారు సరైన పత్రాలు లేకపోవడంతో, నగదును స్వాధీనం చేసి, అల్లాదుర్గం పోలీసులకు అప్పగించారని స్థానిక ఎస్ఐ శంకర్ తెలిపారు, స్వాధీనం చేసిన ఈ నగదు, రైస్ మిల్లు యజమాని, బచ్చు రమేష్ కి చెందినదిగా, తెలిసిందని, అనంతరం మొత్తం నగదును, ఆర్డీవో కార్యాలయంలో డిపాజిట్ చేసినట్లు తెలిపారు, ఎన్నికల నేపథ్యంలో విక్రమ రవాణా నగదును, అరికట్టేందుకు, తనిఖీలు బలపరచనున్నట్లు, అధికారులు పేర్కొన్నారు....

# రెండవ విడత స్థానిక సంస్థల ఎన్నికలలో మెరుగైన ఫలితాలు సాధించాలి మల్లు రవి



మొదటి విడత కంటే రెండో విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు పనిచేయాలని ..నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవి. అన్నారు నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం లో ఏడు నియోజకవర్గాలలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు మరియు వార్డు సభ్యులందరినీ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రతి ఒక్కరు కూడా వారి గెలుపుకై నిరంతరం పనిచేసే వారి మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా పిలుపునివ్వడం జరుగుతుంది...కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేస్తూ ఇంటింటికి వెళ్లి వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేయాలని మరియు సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాలని ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు పిలుపునివ్వడం జరిగింది .

# సబ్సిడీ రుణాలపై వివరాలు సేకరించిన డీసీసీబీచైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి



బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఉ పోరుమామిళ్ల డిసిసి బ్యాంక్ ను సందర్శించిన కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి అనంతరం బ్యాంకు లో రైతులకు ఇస్తున్న సబ్సిడీ లోన్లు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి రైతులకు సకాలంలో పంట రుణాలు ఇవ్వాలని బ్యాంకు సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ కృష్ణారెడ్డి బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ జస్సు రెడ్డి రవీంద్రారెడ్డి ,ఆరవ శ్రీనివాసులు రెడ్డి గారు,నాగేశ్వర్ రెడ్డి ,కల్లూరి జగ్గిరెడ్డి ,పోలిరెడ్డి అక్కి దాసరి రమణ , బొప్పాపురం రఘునాథ రెడ్డి కట్టమూరి శిరీష్ కుమార్,బోవిల్ల నరసింహారెడ్డి ఉప్పతి సుబ్బారెడ్డి ,గాజుల వెంకటరత్నం మల్ రెడ్డి నవీన్ రెడ్డి బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు

# కాంగ్రెస్ తెలంగాణ ప్రజల నమ్మకాన్ని కోల్పోయింది మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.



.వనపర్తి జిల్లా వనపర్తి పట్టణంలోని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్వగృహంలో పత్రిక విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కామెంట్స్.గ్రామ పంచాయతీ ఎన్నికల ఎన్నికల నిర్వహణకు రెండు సంవత్సరాల సమయం తీసుకుంది..హామీ లు అమలు చేస్తే ఎప్పుడో ఎన్నికలు పెట్టేవారు..ప్రజల అమాయకత్వాన్ని సొమ్ము చేసుకోవడంలో కాంగ్రెస్ ముందు వుంటుంది.హామీలు అమలు చేయడం సాధ్యం కాదన్న విషయం వాళ్లకు తెలుసు.కానీ ఎన్నికల్లో లబ్ధి కోసం సీఎం, డిప్యూటీ ఇఎ సీఎం పెద్ద పెద్ద మాటలు మాట్లాడారు..ఇవాళ హామీల అమలు సమయం వచ్చేసరికి ఎవరూ మాట్లాడట్లేదు.700 మంది రైతులు.ఆత్మహత్యలుచేసుకున్నారు..అరవై మంది గురుకులాల్లో చదివే విద్యార్థులు మృతి చెందారు.చేనేత కార్మికులు ఆత్మహత్య లకు పాల్పడుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వ.ఉద్యోగులకు కేంద్ర ఉద్యోగుల కంటే ఎక్కువ జీతం కేసీఆర్ ఇచ్చారు..రెండేళ్ల నుండి రిటైర్మెంట్ బెనిఫిట్ లు ప్రభుత్వం అందజేయట్లేదు..ప్రభుత్వానికి లేఖ రాసి ఆత్మహత్య చేసుకుంటున్నారు..రాష్ట్ర రైతాంగం రోడ్డెక్కింది.బోనస్, కరెంట్, నీళ్ళు,వడ్ల కొనుగోలు, రైతు బంధు, యూరియా కోసం రైతులను ఇబ్బంది పెట్టింది.యాసంగి స్టార్ట్ అయింది. రైతు బంధు ఇస్తారో ఇవ్వరో చెప్పడం లేదు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఒకటే సీజన్ లో రైతు బంధు వేసింది.సీఎం పర్యటనలు చేసి గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం ప్రచారం చేశారు.స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చినపుడు అధికార పార్టీ అభ్యర్థులు గెలవడం సహజంగా జరుగుతుంది.ప్రజల మన్ననలు పొందితే అధికార పార్టీకి అనుకూలంగా తీర్పు వస్తుంది.ఎంత అధికార దుర్వినియోగం చేసిన బీ ఆర్ ఎస్ వైపు ప్రజలు మొగ్గు చూపారు.సోలీపూర్ తీర్పు ఇందుకు ఉదాహరణగా ఉంటుంది.కొంతమంది అధికారులు ఉద్దేశ్యపూర్వకంగా తప్పు చేశారు.ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది నిష్పక్షపాతంగా వ్యవహరించాలి.బీ ఆర్ ఎస్ బలపరిచిన అభ్యర్థులు చాలా చోట్ల ఏకగ్రీవం అయ్యారు.బీ ఆర్ ఎస్ ప్రభుత్వం ఉన్నపుడు ప్రతి నియోజకవర్గంలో సర్పంచ్ స్థానాలు ఐదు నుండి పది శాతానికి మించి ప్రతిపక్షానికి రాలేదు.మీ పరిపాలన మీద నమ్మకం ఉంటే కాంగ్రెస్ తక్షణం ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికలు పెట్టాలి.తెలంగాణ రాష్ట్రం విధ్వంసం అయిపోయిందని సీఎం,మంత్రులు మాట్లాడుతున్నారు.60 వేల కోట్ల అప్పుతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో పరిపాలన మొదలైంది.కేసీఆర్ దిగిపోయేనాటికి మూడు లక్షల ఇరవై ఐదు వేల కోట్లు అని పార్లమెంటు లో కేంద్రం ప్రకటించింది.రాష్ట్రం సాధించిన ప్రగతి పై కేంద్రం నివేదిక ఇస్తుంది.తెలంగాణ కు కేంద్రం ఇచ్చిన అవార్డ్ లే కేసీఆర్ పాలనకు నిదర్శనం..తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సమ్మిట్ లో చాలా మంది తెలంగాణ అభివృద్ధిని కొనియాడారు.కాంగ్రెస్ తెలంగాణ ప్రజల నమ్మకాన్ని కోల్పోయింది.మొదటి విడతలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఇచ్చిన తీర్పుకు ధన్యవాదాలు..ఇదే విధంగా రెండు మూడు విడతల్లో ఆశీర్వదించాలని ప్రజలను కోరుతున్నాను.పార్టీ కోసం కష్ట పడుతున్న నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు.. ఈ సమావేశములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,జిల్లా రైతు సమితి మాజీఅధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి,మాజీ ఎం.పి.పి.కృష్ణా నాయక్,చంద్రశేఖర్ నాయక్,వేణుగోపాల్,మాజీ కౌన్సిలర్స్ నాగన్న యాదవ్,ప్రేమ్ నాథ్ రెడ్డి,గులాం ఖాదర్ ఖా న్ , ఇ మ్రా న్ , బొ బ్బి లి . ప్రే మ్ కుమార్,సయ్యద్.జమీల్,నందిమల్ల.సుబ్బు,మంద .రాము,సూర్యవంశం.మునికుమార్,నీలస్వామి,పెద్ద ముక్కల.రవి,జె.శ్రీని వాసులు, అలీమ్,నవాజ్,విశాల్ తదితరులు పాల్గొన్నారు.

# దేవర రాయి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా..!



రాయచోటి, అన్నమయ్య జిల్లాలోని రాయచోటి నియోజకవర్గం లోని సంబేపల్లి లో వెలసిన పురాతనమైన దేవర రాయి ఆలయ అభివృద్ధికి అందరి సహకారంతో కృషి చేస్తానని నూతనంగా ఎంపికైన దేవర రాయి ఆలయ చైర్మన్ కూనాసి సుబ్బరాజు యాదవ్ చెప్పారు శనివారం తన చైర్మన్ ఎంపికకు సహకరించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి టిడిపి నేతలు మౌర్యారెడ్డిలతోపాటు ఇతర నేతలను కలిసి వారిని శాలువులతో సత్కరించారు వారి నుండి ఆలయ చైర్మన్ సత్కారాలు సన్మానాలు అందుకున్నారు. సంబేపల్లి దేవర రాయి నల్ల గంగమ్మ తల్లి చైర్మన్ కునాసి సుబ్బరాజు యాదవ్ ఎంపిక కు సహకరించిన మన మంత్రి వర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి తమ్ముడు మండిపల్లి లక్ష్మి ప్రసాద్ రెడ్డి అన్న గారు మరియు కుమారుడు మండిపల్లి నిచ్చల్ నాగిరెడ్డి గారిని కలిసి విడి విడి గా సన్మానం చేస్తున్న సుబ్బరాజు యాదవ్ దేవపట్ల గ్రామ నాయకులు రెడ్డిమల్లు భాస్కర్ రెడ్డి సంబెపల్లి మండలం ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి రెడ్డిమల్ల అమర్ నాద రెడ్డి వెస్ట్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ బాలకొండ రెడ్డి మోటాకట్ల నాయకులు నంద యాదవ్ 100 ఎకరాల గోవర్ధన్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.అన్నమ్మయ్య జిల్లారాయచోటి నియోజకవర్గంగాలివీడు మండలం. లు ముఖ్యమంత్రి సహ నిధ అనారోగ్యం తో బాధపడుతున్న వారికి వరం లాంటిదని డాక్టర్: మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి చెప్పారు శనివారం పలువురు బాధితులకు చెక్కులను అందజేశారు.అన్నమయ్య జిల్లా, రాయచోటి నియోజకవర్గం, గాలివీడు మండలం తలముడిపి గ్రామానికి చెందిన లింగసాని చెన్నారెడ్డి అనారోగ్య సమయ్య తో బాధపడుతూ మెరుగుయన వైద్యం తమ సంత ఖర్చులతో చేయంచుకొని హాస్పిటల్ వారు ఇచ్చిన మెడికల్ బిల్స్ ను మంత్రి కార్యాలయం నందు సహాయ నిధి కోసం ఇచ్చినారు. మంత్రి సిఫారస్సు లేఖ ద్వారా వచ్చిన 1,44,000/- రూపాయల చెక్కు ను ఈరోజు తలముడిపి గ్రామ నాయకులు రెడ్డప్ప రెడ్డి గారి సమక్షంలో బాధితుడికి అందించడం జరిగింది.చెక్కు అందుకున్న చెన్నారెడ్డి గారు గౌరవ లక్ష్మి ప్రసాద్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియ చేశారు.

# సాంస్కృతిక వైభవంతో ముగిసిన శ్రీ రాధా గోవింద రథయాత్ర






## హరే కృష్ణ మూమెంట్, హైదరాబాద్ రథయాత్రలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్న వేలాది మంది భక్తులు

నార్సింగి కోకాపేట, హైదరాబాద్ – డిసెంబర్ 13, 2025 (శనివారం) :హరేకృష్ణ మూమెంట్, హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన భవ్యమైన 4వ వార్షిక శ్రీ రాధా గోవింద రథయాత్ర శనివారం కోకాపేటలో అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక ఉత్సాహంతో జరిగింది. ఈ మేరకు వేలాది మంది భక్తులు పాల్గొని భక్తి శ్రద్ధలతో, సంస్క ృతి, సాంప్రదాయాలతో రథయాత్రను మహోత్సవంలా జరుపుకున్నారు.

ఈ మేరకు రథంపై సుందరంగా అలంకరించబడిన శ్రీ శ్రీ రాధా గోవిందుల సుందరమైన విగ్రహాలు దివ్య రూపంలో విరాజిల్లగా, భక్తులు అపారమైన ఉత్సాహంతో రథాన్ని ముందుకు లాగారు. రథయాత్ర మార్గంలో భక్తులు సంకీర్తనలు, భజనలతో మార్మోగించారు. ఈ క్రమంలోనే భక్తులకు ప్రసాదం పంపిణీ, ఆధ్యాత్మిక సేవలతో కోకాపేట ప్రాంతం అంతా శోభాయామానంగా మారిపోయింది.

శ్రీ కృష్ణ గోసేవ మండల గోశాలలో ప్రారంభమైన రథయాత్ర, గండిపేట మెయిన్ రోడ్ 'వై' జంక్షన్ నుంచి కోకాపేట 'ఎక్స్' రోడ్, అల్లు స్టూడియోస్, 7 హిల్స్ గేటెడ్ కమ్యూనిటీ, రాజపుష్ప అత్రియా, గోల్డెన్ మైల్ రోడ్ మీదుగా హరేక ృష? హెరిటేజ్ టవర్ ప్రాజెక్టు స్థలానికి చేరుకుంది. మార్గమధ్యంలోని నివాసులు రథంపై పూలు చల్లుతూ, ప్రార్థనలు చేస్తూ దర్శనం చేసుకున్నారు.

ప్రత్యేక పూజా అర్చనల కోసం ఏర్పాటైన ఆధ్యాత్మిక స్టాళ్ల వద్ద భక్తులు కొబ్బరికాయలు, పూలు, పండ్లు మొదలైన నైవేద్యాలు సమర్పించారు. ప్రకాశవంతమైన దీపాలతో, పూలతో రమణీయంగా అలంకరించబడిన రథం, ఆధునిక భద్రతా సౌకర్యాలైన ు ఎయిర్ బ్రేక్స్, స్టీరింగ్ వ్యవస్థ, కానోపీ అడ్జస్ట్మెంట్ సిస్టమ్ తదితరాలతో సిద్ధం చేయబడింది. సుమారు 500 మందికిపైగా భక్తులు రథాన్ని సమిష్టిగా లాగుతూ భక్తిని, ఐక్యతను ప్రదర్శించారు. వాలంటీర్లు, అనౌన్స్మెంట్ టీమ్‌లు, భద్రతా బ ృందాలు సమన్వయంగా సేవలు అందించి దైవ సేవలో తరించారు.

కార్యక్రమాల్లో తొలుత ప్రథమ పూజ, ప్రథమ ఆరతిని నిర్వహించి అనంతరం అతిథుల చేతుల మీదుగా ఏర్పాటు చేసిన రథయాత్ర మార్గం పరిశుద్ధ కార్యక్రమం నిర్వహణతో ప్రారంభమయ్యాయి.

ఈ వేడుకకు ముఖ్య అతిథిగా గౌరవనీయులైన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీ నగేశ్ భీమపాక గారు హాజరయ్యారు. శ్రీమాన్ సత్యగౌర చంద్రదాస ప్రభూజీ (ఎంటెక్, ఐఐటీ మద్రాస్), అధ్యక్షులు ు హరేకృష్ణ మూమెంట్, హైదరాబాద్ %ఆ% ప్రాంతీయ అధ్యక్షులు ు అక్షయపాత్ర ఫౌండేషన్ (తెలంగాణ & ఆంధ్రప్రదేశ్) ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

రథయాత్రలో భాగంగా భక్తులు హరిదాసుల భజన కీర్తనలు ఆలపిస్తూ, వేదసాహిత్య పుస్తకాలను పంపిణీ చేశారు. పిల్లల వేషధారణ నాటికలు, బేసిల్ ఉడ్స్ స్కూల్ విద్యార్థుల సాంస్క ృతిక ప్రదర్శనలు, రంగు రంగుల రంగోలీలు, కోలాటం న ృత్యాలతో రథయాత్ర మరింత ఆకర్షణీయంగా మారింది. దాదాపుగా 20,000 మందికిపైగా భక్తులకు దొన్న ప్రసాదం పంపిణీ చేయబడింది. సాయంత్రం నిర్వహించిన వైవిధ్యభరితమైన పటాకుల ప్రదర్శన ఆ ప్రాంతాన్ని ఆధ్యాత్మిక వెలుగులతో నింపింది.

హరేకృష్ణ హెరిటేజ్ టవర్ స్థలంలో కార్యక్రమం ముగింపు సందర్భంగా శ్రీమాన్ సత్య గౌర చంద్ర దాస ప్రభూజీ ప్రవచనం మరియు మహా మంగళహారతి నిర్వహించారు. అనంతరం భక్తులకు విందు ప్రసాదం అందించారు.

తన ప్రవచనంలో ప్రభూజీ, రథయాత్ర యొక్క చారిత్రక గురించి, ఆధ్యాత్మిక ప్రాముఖ్యత, శ్రీ చైతన్య మహాప్రభువు సంకీర్తన ఉద్యమం మరియు విశ్వగురు శ్రీల ప్రభుపాదుల ప్రపంచ వ్యాప్త క ృష?భక్తి ప్రచార యజ్ఞంతో అనుసంధానిస్తూ వివరించారు.

విశ్వగురు శ్రీల ప్రభుపాదుల బోధనల ప్రకారం "రథయాత్రలో పాల్గొనడం అంటే భగవంతుడైన శ్రీక ృష?నితో నేరుగా సత్సంగం కావడమే. రథంపై విరాజిల్లుతున్న శ్రీక ృష?డిని దర్శించేవారెవ్వరైనా, రథానికి అంగుళం సేవ చేసినా లేదా కీర్తనలో పాల్గొన్నా, అపారమైన ఆధ్యాత్మిక లాభాన్ని పొందుతారు. దైవంతో భాగస్వామ్యం ప్రతి జీవుడికి విమోచనాన్ని ప్రసాదిస్తుంది. రథయాత్ర అనేది దైవికోత్సవం. ఇందులో భగవంతుడే స్వయంగా బయటకు వచ్చి అందరిని ఆశీర్వదిస్తాడు. మన ఇంట్లోకీ, హ ృదయంలోకీ ప్రవేశించి మన కష్టాలను తొలగించి, మన చైతన్యాన్ని ఉన్నత స్థితికి చేర్చే ఉత్సవమే ఈ రథయాత్ర అని ప్రభూజీ గుర్తు చేశారు".

ఈ కార్యక్రమం విజయవంతానికి సహకరించిన విశిష్ట అతిథులు, భక్తులు, వాలంటీర్లు, పోలీస్ సిబ్బంది, మీడియా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులకు ప్రభూజీ హ ృదయపూర్వక క ృతజ్ఞతలు తెలిపారు.

రథయాత్ర వంటి ఆధ్యాత్మిక ఉత్సవాలు సమాజంలో శాంతి, ఐక్యత, ఆధ్యాత్మిక అవగాహన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని హరేక ృష? మూమెంట్ సంస్థ పునరుద్ఘాటించింది.

భక్తుల సౌకర్యార్థం ఉత్తమమైన ఏర్పాట్లు చేయడం ద్వారా రథయాత్రను మరపురాని ఆధ్యాత్మిక అనుభూతిగా తీర్చిదిద్దడం జరిగింది.






## పురుషులతోపాటు మహిళలు కూడా ఆటోడ్రైవర్లుగా సమాజంలో రాణించాలి...

### తాడిపత్రి నియోజకవర్గ వైసిపి మాజీ సమన్వయకర్త విఆర్ రామిరెడ్డి...

### వాహనాల చట్టంలో డ్రైవింగ్ లైసెన్స్ ముఖ్యమైన అంశం...



తాడిపత్రి పట్టణంలో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఆటోలు నడపడం చట్టరీత్యా నేరం అందువలన పేద ఆటో డ్రైవర్లు డ్రైవర్ లైసెన్స్ లేని కారణంగా పెనాల్టీల భారంతో ఆర్థికంగా నష్టపోతున్నారు. జీవనం గడపడమే కష్టం, వారు సమాజంలో చట్టాలను గౌరవించే విధంగా, ప్రయాణికులకు జవాబుదారీగా, క్రమశిక్షణతో నడుచుకొని ఉండాలన్న ఆశయంతో నేను నా కుమారుడు వి ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి ఈరోజు పదిమంది ఆటో డ్రైవర్లకు ఉచితముగా డ్రైవర్ లైసెన్సులు మరియు యూనిఫామ్ డ్రస్సును కూడా పంపిణీ చేస్తున్నాము. అలాగే పురుషులతోపాటు మహిళలు కూడా ఆటోడ్రైవర్లుగా ఎదిగి సమాజంలో రాణించాలన్నదే మా ఆశయం. ఆసక్తిగల మహిళలు ముందుకు వస్తే వారికి ఉచితంగా డ్రైవింగ్ శిక్షణ ఏర్పాటుచేసి మరియు డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు డ్రైవర్ యూనిఫామ్ కూడా ఉచితంగా ఏర్పాటు చేయగలం. నేను నా కుమారుడు విఆర్ వెంకటేశ్వర రెడ్డి పేదలకు పక్షపాతిగా సేవాభావంతో సేవలు చేయడం జరుగుతుంది. ఎవరి వలన ఏదో లబ్ధి చేకూరుతుందని ఆశించి ఈ సేవా కార్యక్రమాలు చేయడం లేదు. ముఖ్యంగా యువత సేవాభావాన్ని అలవర్చుకొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని మేము కోరుతున్నాము .వాహనాల ఇన్స్పెక్టర్ల పేద ఆటో డ్రైవర్లకు లైసెన్సులు మంజూరు చేసే విషయంలో త్వరగా మంజూరు చేయగలరని ఆశిస్తున్నాము...

## భావితరాలకు మహిళలు బాసటగా నిలవాలి....

### మహిళలు విద్యావంతులైతే ఆర్థికంగా కుటుంబం బాగుంటుంది... శ్రీనివాస కళ్యాణములో పాల్గొన్న రేణిగుంట కెనరా బ్యాంక్ మేనేజర్ శివకుమార్...



రేణిగుంట: రాష్ట్రీయ సేవా సమితి మహిళా పొదుపు సంఘాల ఆధ్వర్యంలో స్థానిక ఎల్లమంద్యం లోని చిన్మయి గీత ఆశ్రమము నందు శ్రీనివాసా కళ్యాణం అత్యంత భక్తిశ్రద్ధలతో ,అంగరంగ వైభవంగా, గోవింద నామ స్మరణం తో వేద పండితుల మంత్రాలతో 300 మంది మహిళలతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన రేణిగుంట కెనరా బ్యాంక్ మేనేజర్ శివకుమార్ మాట్లాడుతూ మహిళలను కుటుంబాలలోని మహిళలను బాగా చదివించి భావి తరానికి వెలుగులు ఇవ్వాలని తెలిపారు.రాస్ సంస్థ చిన్నపిల్లలు మొదలు వృద్ధుల వరకు చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. బాలికలకు, సుకన్య సమృద్ధి యోజన ,జీవనజ్యోతి, సురక్ష యోజన, విద్యా రుణాలు గురించి తెలిపారు. తీసుకున్న రుణాల ద్వారా చిన్నచిన్న యూనిట్లు పెట్టి వాటి ద్వారా వచ్చే ఆదాయాన్ని బ్యాంకుకు చెల్లించాలని తెలిపారు. ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు పెరుగుతున్నందున వాటిపట్ల జాగ్రత్తగా ఉండాలని పిలుపునిచ్చారు.అనంతరం రాస్ పొదుపు సంఘాల సంచాలకులు వి. నాగరాజు మాట్లాడుతూ ఆర్థిక కార్యక్రమాలు నిర్వహణ కాకుండా ఆధ్యాత్మికం వైపు సంఘాల సభ్యులను నడిపిస్తున్నట్లు తెలిపారు. దీనివల్ల క్రమశిక్షణ బలపడుతుందని ఆయన పేర్కొన్నారు నేటితరం మహిళలు భయం వీడి చైతన్యం కలిగి ఉండాలని తెలిపారు. ఆడపిల్లలను చదివించడం ద్వారా కుటుంబానికి భవిష్యత్తు మంచి ఆస్తిని ఇచ్చిన వాళ్ళమవుతామని చెప్పారు. నిరుపేదలకు బియ్యం, దుప్పట్లు, చేతి కర్రలు, చీరలు, పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశ్రమ ప్రతినిధి పవిత్రానంద, రాస్ సిబ్బంది నాగేశ్వర్ రావు, ఫీల్డ్ అధికారి తేజ, ఎస్ఆర్ఎస్ రాణి, తోపాటు క్లస్టర్ లీడర్లు వనజ, జయలక్ష్మి, ఆర్ జయలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com